శుక్రవారం
12-12-2025
హైదరాబాద్ ప్రచురణ
సంపుటి : 10, సంచిక : 81
పేజీలు : 8, వెల: రూ.5.00
Simultaneously published from Hyderabad, Vijayawada, Visakapatnam, Kurnool, Tirupathi, Karimnagar, Khammam

www.visalaandhra.com
స్థాపితం : 1952
విశాలాంధ్ర
VISALAANDHRA Regd No.VJ/042/2021-23
అక్షరాక్షరం అభ్యుదయం

మతరాజ్యానికి బీజేపీ కుట్ర

శతాబ్ది ఉత్సవాల స్ఫూర్తితో ఫాసిస్టు శక్తులను ప్రతిఘటిద్దాం

- కమ్యూనిస్టు ఉద్యమవీరుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్య ఫలాలు
- కమ్యూనిస్టుల పునరేకీకరణతోనే దేశ సమైక్యత
- సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం: శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు ఇదే స్ఫూర్తితో ఫాసిస్టు శక్తులను ప్రతిఘటించడానికి సమాయత్తం కావాలని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా పిలుపునిచ్చారు. అనంతపురంలోని లలిత కళా పరిషత్ వేదికగా సీపీఐ జిల్లా కమిటీ నేతృత్వంలో గురువారం జరిగిన అమరవీరుల సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశానికి జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి అధ్యక్షత వహించగా అతిథులుగా సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీ జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, జె.రాజారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా మాట్లాడుతూ అనంతపురం ప్రాంతంతో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. నీలం రాజశేఖర్ రెడ్డి జాతీయ కార్యదర్శిగా ఉండగా... పార్టీ సిద్ధాంతకర్తగా తాను ఎన్నోసార్లు అనంతపురం సందర్శించానని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో అనేకమంది కమ్యూనిస్టు నాయకులు ప్రజాసంక్షేమం కోసం తమ వ్యక్తిగత జీవితాలను, ఆస్తులను త్యాగం చేశారన్నారు. భారతదేశం వలసరాజ్యంగా ఉన్నప్పుడు కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెస్ పార్టీ రెండూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాయన్నారు. కమ్యూనిస్టు కార్యకర్తలపై బ్రిటీష్ పాలకులు అణచివేతలు, కుట్ర కేసులు నమోదుచేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ... ఎంగెజ్ వంటి కార్యకర్తలకు ఉరిశిక్ష విధించారని పేర్కొన్నారు. పూర్ణ స్వరాజ్ నినాదాన్ని భారత కమ్యూనిస్టు పార్టీనే మొదటగా ఇచ్చిందని, స్వతంత్ర భారత్‌కు రాజ్యాంగం అవసరం అనే విషయాన్ని కూడా కమ్యూనిస్టులే స్పష్టంగా ప్రతిపాదించారని రాజా తెలిపారు. మోదీ సర్కారు పార్లమెంటును నడుపుతున్న తీరును ఆయన విమర్శించారు. దేశ చరిత్రలోనే అత్యంత తక్కువ పనిదినాలుగా ప్రస్తుత సమావేశాలు జరుగుతున్నప్పటికీ పాలకులు వందేమాతరం వంటి విషయాలపై చర్చలు ముందుకు తెస్తున్నారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 1925లోనే ఆవిర్భవించిందని గుర్తుచేసిన రాజా... స్వాతంత్ర్యోద్యమంలో ఆర్‌ఎస్‌ఎస్ పాత్ర ఏమీ లేదని స్పష్టం చేశారు. ఆర్‌ఎస్‌ఎస్...బ్రిటీష్ పాలకులకు అనేకసార్లు సహకరించిందన్నారు. ప్రస్తుత పరిస్థితులు దేశానికి ప్రమాదకరమని... స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న కమ్యూనిస్టులు, కాంగ్రెస్ నాయకులు బయట ఉండగా... అదే సమయంలో వలసవాదులకు సహకరించినవారే ఇప్పుడు రాజ్యాధికారాన్ని కొనసాగిస్తున్నారని విమర్శించారు. మోదీ బయటకు గాంధీ పేరును జపిస్తున్నప్పటికీ ఆయన మనసులో గాంధీ హత్యకు బాధ్యుడైన నాథూరామ్ గాడ్సేనే ఉన్నాడని

మిగతా 2 లో

ఉమర్ ఖాలిద్‌కు మధ్యంతర బెయిల్

న్యూఢిల్లీ: హక్కుల కార్యకర్త ఉమర్ ఖాలిద్‌కు స్వల్ప ఉపశమనం లభించింది. సోదరి పెళ్లికి హాజరయ్యేందుకు ఢిల్లీ కోర్టు గురువారం ఆయనకు ఏడు రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. రూ.20వేల పూచీకత్తు, అంతే మొత్తంతో మరో రెండు షూరిటీలతో ఈనెల 16 నుంచి 29వ తేదీ వరకు మధ్యంతర బెయిల్ ఇస్తూ కర్కాదుమా కోర్టుల అదనపు సెషన్స్ జడ్జి సమీర్ బాజ్‌పేయి ఉత్తర్వులు జారీచేశారు. సాక్షులు ఎవరినీ కలవద్దని, కేసుతో సంబంధమున్న ఎవరితోనూ సంప్రదించవద్దని ఉమర్‌ను కోర్టు ఆదేశించింది. దర్యాప్తు అధికారికి తన ఫోన్ నంబరు ఇవ్వాలని, మధ్యంతర బెయిల్ ముగిసేంత వరకు ఫోన్ అందుబాటులో ఉంచాలని సూచించింది. సామాజిక మాధ్యమాలు వినియోగించరాదని స్పష్టం చేసింది. కుటుంబ సభ్యులు, బంధు-మిత్రులు మినహా బయట వ్యక్తులు ఎవరినీ కలిసేందుకు అనుమతి లేదని వెల్లడించింది. ఇల్లు, పెళ్లి జరిగే ప్రాంగణాలకు మినహా ఎక్కడికి వెళ్లేందుకు వీల్లేదని పేర్కొంది. ఈనెల 29వ తేదీ సాయంత్రానికి సంబంధిత జైలు సూపరింటెండెంట్ ఎదుట ఉమర్ ఖాలిద్ లొంగిపోవాలని న్యాయమూర్తి ఆదేశించారు.

కాగా, 2020 ఢిల్లీ అల్లర్ల 'ఉపా' కేసులో ఉమర్ ఖాలిద్, షర్జీల్ ఇమామ్‌తో పాటు నిందితులకు బెయిల్ ఇవ్వడంపై తీర్పును సర్వోన్నత న్యాయస్థానం బుధవారం రిజర్వులో పెట్టిన విషయం తెలిసిందే. జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ వ్యవహారాన్ని విచారించగా... సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజుతో పాటు సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వీ, సిద్ధార్థ దవే, సల్మాన్ ఖుర్షీద్, సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు.

ఎస్ఐఆర్‌పై జోక్యం చేసుకోలేం

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా సాగుతున్న ఓటర్ల జాబితాల ప్రక్షాళన (ఎస్ఐఆర్) వ్యవహారంలో ఎక్కువగా జోక్యం చేసుకొని, సలహాలు-సూచనలు ఇవ్వలేమని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇదేమీ వార్షిక ప్రక్రియ కాదని, ఎన్నికల సంఘం 20 ఏళ్ల తర్వాత దీనిని చేపట్టిందని వ్యాఖ్యానించింది. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా వచ్చిన పిటిషన్లను సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీతో కూడిన ద్విసభ్య ధర్మాసనం గురువారం విచారించింది. తమిళనాడు, పుదుచ్చేరి తరపున సీనియర్ న్యాయవాది రాజు

- మిగతా 2 లో

ట్రంప్‌కు మోదీ ఫోన్

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ గురువారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతిని సమీక్షించారు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై చర్చించారు. వాణిజ్యం, రక్షణ రంగా లపై ప్రధానంగా మాట్లాడారు. తమ సంభాషణ స్నేహపూర్వకంగా సాగిందంటూ మోదీ అనంతరం ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం కలిసి పనిచేస్తూనే ఉంటామన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన అనంతరం ట్రంప్-మోదీ మొదటిసారి మాట్లాడుకోవడంతో ఈ ఫోన్ సంభాషణకు ప్రాధాన్యత ఏర్పడింది.

గోవా నైట్‌క్లబ్ యజమానుల అరెస్టు

న్యూఢిల్లీ: గోవా నైట్‌క్లబ్ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న క్లబ్ సహ-యజమానులు సౌరభ్ లూథ్రా, గౌరవ్ లూథ్రా థాయిలాండ్‌లోని ఫుకెట్‌లో గురువారం అరెస్టయ్యారు. వారిని భారత్‌కు తీసుకురానున్నారు. ఉత్తర గోవాలోని బిర్చ్ బై రోమియో లేన్ నైట్ క్లబ్‌లో అగ్ని ప్రమాదం జరిగి 25 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన జరిగిన ఐదు రోజులకు లూథ్రా సోదరులను అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరు విచారణకు పూర్తిగా సహకరిస్తామని లూథ్రా సోదరుల తరపు న్యాయ బృందం వెల్లడించింది. ప్రమాదం జరిగిన కొద్ది సేపటకి ఈ ఇద్దరు థాయిలాండ్‌కు పరారయ్యారు. వారి

- మిగతా 2 లో

పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

అత్యధిక సర్పంచ్ స్థానాల్లో అధికార పార్టీ మద్దతుదారుల విజయం

ప్రశాంతంగా తొలివిడత పోలింగ్

విశాలాంధ్ర-హైదరాబాద్: తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయబావుటా ఎగుర వేస్తున్నారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా మొదటి పంచాయతీ ఎన్నికల పోలింగ్ చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా జరిగింది. మొదటి విడతలో 3,834 సర్పంచి పదవులకు 12,960 మంది అభ్యర్థులు, 27,628 వార్డు సభ్యుల స్థానాలకు 65,455 మంది పోటీ పడగా.... వెలువడుతున్న ఫలితాల్లో ఆదినుంచి కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శించింది. కడపటి వార్తలందేసరికి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు దాదాపు 850 సర్పంచ్ పదవులను కైవసం చేసుకుని... 80% స్థానాల్లో విజయం సాధించారు. ఇక బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు 350 స్థానాలు, బీజేపీ 60 స్థానాలు, ఇతరులు 150 స్థానాల్లో గెలుపొందారు. కాంగ్రెస్ నాయకులు దీనిని ప్రజాపాలనకు ప్రజలు ఇచ్చిన ఆమోదంగా అభివర్ణించారు. పోలింగ్ జరిగిన స్థానాలతో పాటు, ఎన్నికలు ఏకగ్రీవమైన ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులదే పైచేయిగా ఉంది. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏకగ్రీవమైన 45

మిగతా 2 లో

నాణేలు రాజ్యపాలనకు ప్రతీకలు

- నాణేల అధ్యయనాలలో తెలంగాణ రాణించాలి
- వారసత్వ పరిశోధనలను-కొత్త ఆలోచనలను ప్రోత్సహించాలి
- న్యూ మిస్ మ్యాటిక్స్ సెమినార్‌లో భట్టి

విశాలాంధ్ర-హైదరాబాద్: న్యూ మిస్ మ్యాటిక్స్ (నాణేల అధ్యయనం), వారసత్వ అధ్యయనాల్లో తెలంగాణ అగ్రస్థానంలో నిలవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. 'కాయినేజ్ అండ్ ఎకానమీ ఆఫ్ సదరన్ ఇండియా' (దక్షిణ భారత నాణేలు, ఆర్థిక వ్యవస్థ) అంశంపై న్యూ మిస్ మ్యాటిక్స్ సొసైటీ ఏర్పాటు చేసిన జాతీయ సెమినార్‌లో ఆయన ప్రసంగించారు. ఈ సదస్సు కొత్త ఆలోచనల వేదిక కావాలని ఆకాంక్షించారు. సంస్థల మధ్య సహకారం పెరగాలి, యువ పరిశోధకులు అంతరశాస్త్రీయ అధ్యయనాలపై దృష్టి పెట్టాలి, న్యూ మిస్ మ్యాటిక్స్, వారసత్వ అధ్యయనాల్లో తెలంగాణ ముందంజలో నిలవాలన్నారు. వారసత్వ ఆధారిత పరిశోధనకు కట్టుబడి ఉన్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నాయకత్వంలో రాష్ట్రాన్ని శాస్త్రీయ అధ్యయనం, సంస్కృతి సంరక్షణ, జ్ఞాన ఉత్పత్తిలో

మిగతా 2 లో

సీపీఐ బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి

- ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- సంక్షేమ పథకాలు పల్లెకు చేరాలంటే సీపీఐ బలపడాలి
- రాష్ట్ర కార్యదర్శి కూనంనేని
- పాల్వంచ మండలంలో విస్తృత పర్యటన

విశాలాంధ్రబ్యూరో-కొత్తగూడెం: అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసం పోరాడేది సీపీఐయేనని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పారదర్శకంగా గ్రామాల సమగ్రాభివృద్ధి జరగాలంటే పంచాయతీ ఎన్నికల్లో సీపీఐ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెం నుంచి తాను ఎమ్మెల్యేగా గెలిచాక భారీ మెజారిటీ ఇచ్చిన నియోజకవర్గ ప్రజలకోసం గత రెండేళ్లుగా నిరంతరం శ్రమించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. నియోజకవర్గం పరిధిలో జరిగిన అభివృద్ధి... సీపీఐ బలపర్చిన అభ్యర్థులకు ఎంతో బలాన్నిస్తుందని తెలిపారు. గురువారం పాల్వంచ మండల పరిధిలోని చంద్రలగూడెం, రేగులగుడెం, బంజారా, లక్ష్మీదేవిపల్లీ(యు), ఉల్వనూర్, మందర్కలపాడు, సత్యనారాయణపురం, కారెగట్టు, ప్రభాతీ నగర్, యానంబెలు, కిన్నెరసాని, కోడిపుంజులవాగు, పునుగుల గ్రామపంచాయతీల్లో అలుపెరగకుండా కూనంనేని విస్తృతంగా పర్యటించారు. పోటీలో

మిగతా 2 లో

స్థానిక ఎన్నికల్లో సీపీఐ సత్తా

50 శాతానికిపైగా సీట్లు కైవసం - దుమ్ముగూడెం ఐదు స్థానాల్లో గెలుపు

విశాలాంధ్ర-కొత్తగూడెం: స్థానిక ఎన్నికల్లో సీపీఐ సత్తా చాటుకుంది. కొత్తగూడెం జిల్లాలో మొదటి విడతలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాణించింది. పోలింగ్‌కు ముందే కొత్తగూడెం నియోజకవర్గంలో ఏడు-ఎనిమిది సర్పంచ్ పదవులను ఏకగ్రీవంగా దక్కించుకుంది. దుమ్ముగూడెం, చర్ల, భద్రాచలం, బూర్గంపాడు, అశ్వాపురం, పినపాక, మణుగూరు, కారకగూడెం మండలాల్లోనూ సీపీఐ గాలి వీచింది. 50 శాతం వరకు స్థానాలు కైవసం చేసుకుంది. దుమ్ముగూడెం మండలంలో పోటీ చేసి ఐదు స్థానాల్లో విజయం సాధించింది. తూరుబాక, నర్సాపురం, పెద్ద ఆర్లగూడెం, పాత బండారుగూడెంతో పాటు చర్ల మండలంలో కార్నెపల్లి, తిప్పాపురం, మణుగురు మండలంలోని సంబాయిగూడెం గ్రామపంచాయతీలలో సర్పంచ్ పదవుల్లో సీపీఐ గెలిచింది. 56 వార్డు స్థానాల్లోనూ సీపీఐ బలపర్చిన అభ్యర్థులు విజేతలుగా నిలిచారు. నూతన సర్పంచులకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అభినందనలు తెలిపారు.

ఇదీ లోకం!

రైతులకు మేలు చేసేలా విత్తన బిల్లు

ప్రతిపాదిత ముసాయిదాతో నష్టమే

రాష్ట్రాలపై కేంద్రానికి ఆధిపత్యం వద్దు: కేటీఆర్

విశాలాంధ్ర-హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న విత్తన బిల్లును బీఆర్ఎస్ తిరస్కరిస్తున్నదని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. రైతులకు మేలు చేసేలా విత్తన బిల్లు తేవాలని డిమాండ్ చేశారు. ప్రతిపాదిత బిల్లు రైతులకు నష్టం

మిగతా 2 లో

'గగన్‌యాన్'కు సన్నాహాలు

వచ్చే ఏడాదే ప్రయోగం: ఏర్పాట్లలో ఇస్రో నిమగ్నం

విశాలాంధ్ర-గాంధీనగర్: భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం (ఇస్రో) మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధమవుతోంది. తొలి మానవసహిత అంతరిక్ష మిషన్ 'గగన్‌యాన్' ద్వారా ముగ్గురు వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపేందుకు ఏర్పాట్లు దాదాపు చివరి దశకు చేరుకున్నాయి. దీంతో వచ్చే ఏడాది ఆరంభంలో దీనిని ప్రయోగించాలని ఇస్రో భావిస్తోంది. వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపి, వారిని సురక్షితంగా భూమ్మీదకు చేర్చడమే ఈ మిషన్ లక్ష్యం. ఈ మిషన్ విజయవంతం అయితే అమెరికా, రష్యా, చైనా తర్వాత మానవసహిత అంతరిక్ష యాత్ర చేపట్టిన ఘనత భారత్‌కు దక్కుతుంది. ఈ సామర్థ్యం కలిగిన ప్రపంచంలోని నాలుగో దేశంగా నిలుస్తుంది. 2026 ఫిబ్రవరిలో గగన్‌యాన్ ప్రయోగానికి ఇస్రో సిద్ధమవుతోంది. ప్రధాని మోదీ 2018లో గగన్‌యాన్ ప్రాజెక్టును ప్రకటించారు. 2022 నాటికి తొలి మానవ సహిత అంతరిక్ష యాత్ర లక్ష్యాన్ని నిర్దేశించారు. కోవిడ్ కారణంగా వ్యోమగాముల శిక్షణ ఆలస్యమైంది. గగన్‌యాన్ కోసం ఇస్రో శాస్త్రవేత్తలు హ్యూమన్-రేటెడ్ లాంచ్ వెహికల్‌ను అభివృద్ధి చేశారు. అలాగే ఎన్విరాన్‌మెంట్ కంట్రోల్, లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లు నిర్మించారు. తద్వారా 400 కి.మీ దూరంలోని భూ కక్షలోకి వ్యోమగాములను

మిగతా 2 లో

ఎస్ఐఆర్‌పై జోక్యం చేసుకోలేం

(మొదటిపేజీ తరువాయి)

రామచంద్రన్ వాదనలు వినిపించారు. పెరుగుతున్న పట్టణీకరణ, వలసలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిస్థితులకు, ఎన్నికల సంఘం చెబుతున్న దానికి పొంతన కుదరడం లేదని రామచంద్రన్ వాదించారు. బూత్‌స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల పేర్లు జాబితాల్లో నుంచి తొలగించడం... వ్యక్తుల పౌరసత్వాన్ని రద్దు చేసినంత ప్రభావం చూపుతోందని అన్నారు. పెరుగుతున్న పట్టణీకరణ, వలసలు, కొత్త ఓటర్లు, మరణాలు నమోదు కాకపోవడం, విదేశీ అక్రమ వలసదారుల చేర్పింపు వంటివి ప్రధాన కారణాలుగా బీహార్‌లో ఎస్ఐఆర్ చేపట్టేందుకు ఎన్నికల సంఘం చెప్పిందని న్యాయవాది గుర్తుచేశారు. ఓటర్ల అర్హతను సందేహించడం, పత్రాలను ధ్రువీకరించేందుకు బీఎల్ఓలకు అనుమతి ఇవ్వడం, అనుమానాలాధారంగా కేసులు పెట్టే అవకాశం కల్పించడం తగదని, ఇందుకు అధికారికంగా ఎలాంటి కారణం లేదని వాదించారు. వయస్సు, నివాసం, పౌరసత్వం అనే మూడు అంశాల ఆధారంగానే ఓటు హక్కును కల్పించడం ఎన్నికల సంఘం ధర్మమన్నారు. వలసల గురించి వాదన క్రమంలో జస్టిస్ బాగ్చీ జోక్యం చేసుకొని జీవనోపాధి కోసం ప్రజలు వలస వెళుతున్నారే తప్ప మరేమీ కాదని అన్నారు. ఇందుకోసం ఐటీ ప్రొఫెషనల్స్‌ను ఉదాహరణగా చూపారు. తన స్వస్థలం కోల్‌కతా నుంచి దక్షిణ రాష్ట్రాలకు అనేక మంది టెక్కీలు ఉద్యోగాల కోసం వస్తున్నారన్నారు. సీజేఐ స్పందిస్తూ కార్మికుల వలసలను ప్రస్తావించారు. ఉత్తర భారతంలో రైళ్లు బీహార్ కార్మికులతో కిటకిటలాడుతుంటాయని చెప్పారు. అలా చాలా మంది పంజాబ్‌లో స్థిరపడ్డారని, బీహార్, బెంగాల్ మూలాలు ఉన్న కుటుంబాల పిల్లలు పంజాబ్ సంస్కృతి, సంప్రదాయాలకు అలవాటు పడిపోయారన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ఏకపక్ష ధోరణి గురించి పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదించగా 'ఎస్ఐఆర్‌ను విధానపరమైన అంశాల ఆధారంగానే చూడలేం. 20 సంవత్సరాల తర్వాత ఈసీ ఈ పని చేస్తున్నది.

రైతులకు మేలు చేసేలా విత్తన బిల్లు

(మొదటిపేజీ తరువాయి)

చేకూర్చేలా ఉన్నదన్నారు. రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, నిపుణులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలని, ప్రతిపాదిత బిల్లును సవరించి, రైతులకు ప్రయోజనం కల్పించేదిగా మార్చాలని కోరారు. ప్రతిపాదిత బిల్లులో నకిలీ విత్తనాలను కట్టడి చేసే అంశంపై స్పష్టత లేదన్నారు. నష్టపోయిన రైతులకు నిర్దిష్ట సమయంలోనే పరిహారం ఇచ్చే హామీ కూడా లేదని కేటీఆర్ తెలిపారు. కార్పొరేట్‌లకు అనుకూలంగా విత్తనాల ధరలను నిర్ణయించే విధంగా ఈ బిల్లులో నిబంధనలున్నాయని అన్నారు. గతంలా విత్తనాల ధరలను నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని కేటీఆర్ తెలిపారు. నకిలీ విత్తనాల తయారీలో కంపెనీలను బాధ్యులను చేయకుండా, కేవలం అమ్మకదారులను బాధ్యత వహించేలా, సరఫరా గొలుసులపై బాధ్యతను ఉంచేలా ఈ చట్టం రూపొందినట్లు వెల్లడించారు. నకిలీ విత్తనాలకు సంబంధించిన అంశాలలో ఆయా కంపెనీలను జాతీయ స్థాయిలో నిషేధించడం, భారీగా జరిమానాలు విధించడం, కఠిన శిక్షలు అమలు చేయడం వంటివి ముసాయిదా బిల్లులో ఉన్నట్లు తెలిపారు. విదేశాల నుంచి ఆయా కంపెనీలు ఎలాంటి విత్తన ట్రయల్స్ లేకుండానే విత్తనాలను అమ్ముకునేందుకు సులభమైన నిబంధనలు ప్రతిపాదిత బిల్లులో ఉన్నాయని కేటీఆర్ అన్నారు. తద్వారా దేశీయ విత్తన భద్రత, విత్తన సార్వభౌమత్వం దెబ్బతింటాయన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్రాలు సొంత చట్టాలు చేసుకుని ముందుకు వెళ్లే అంశాన్ని ఈ బిల్లు బలహీనం చేస్తుందని తెలిపారు. రైతుల ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తూ కొత్త విత్తన బిల్లును రూపొందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని కేటీఆర్ నొక్కిచెప్పారు. విత్తన సార్వభౌమత్వం, దేశీయ బయోసేఫ్టీ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్రాల అంశంపై కేంద్రానికి ఆధిపత్యం ఇవ్వరాదని, ఆ మేరకు బిల్లును సవరించాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి గరిష్ఠ ఉత్పత్తి మేరకు నష్టపరిహారాన్ని గడువులోగా చెల్లించాలని సూచించారు. వ్యవసాయ అభివృద్ధికి ఉపయోగపడేలా అత్యంత పారదర్శకంగా, కఠినమైన నిబంధనలతో కూడిన విత్తన బిల్లును తీసుకురావాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ అంశంపై వ్యవసాయశాఖ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, ఎంపీ వినోద్ కుమార్ అధ్వర్యంలో రౌండ్ టేబుల్ ఏర్పాటు చేసి కేంద్రానికి మరిన్ని సూచనలు చేస్తామని కేటీఆర్ తెలిపారు.

ఉదయ్ నాగరాజుకు అభినందన

బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు ఎన్నికైన ప్రవాస భారతీయుడు ఉదయ్ నాగరాజును కేటీఆర్ అభినందించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా ఇంగ్లాడ్ రాజు నామినేట్ చేసినందుకు ఉదయ్‌ను అభినందన తెలిపారు. యూకేలో పబ్లిక్ ఆఫీస్ స్థాయి నుంచి హౌస్ ఆఫ్ లార్డ్స్ స్థాయికి ఎదగడాన్ని మెచ్చుకున్నారు. 'ఈ గౌరవంతో మీ ప్రయాణం స్ఫూర్తిదాయకం. కొత్త బాధ్యతలతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను' అని కేటీఆర్ పేర్కొన్నారు.

ఆరు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల

ఎస్ఐఆర్ గడువు పొడిగింపు

న్యూఢిల్లీ: ఓటర్ల జాబితాల ప్రక్షాళన కోసం ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ 2.0 కొనసాగుతున్న రాష్ట్రాల్లో గురువారంతో ఎన్యుమరేషన్ కాలం ముగిసింది. దీంతో సవరించిన షెడ్యూల్‌ను ఈసీ విడుదల చేసింది. ఆరు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్యుమరేషన్ కాలాన్ని పొడిగించింది. తుది ఓటర్ల జాబితా ప్రచురించే తేదీని మార్చింది. తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, అండమాన్ నికోబర్ దీవుల్లో ఎస్ఐఆర్ షెడ్యూల్ మారగా పశ్చిమ బెంగాల్‌లో మాత్రం సమయాన్ని పొడిగించలేదు. ఆయా రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల విజ్ఞప్తి మేరకు ఈ మేరకు షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు ఈసీ వెల్లడించింది.

తాజా షెడ్యూల్ ప్రకారం తమిళనాడు, గుజరాత్‌లో ఎన్యుమరేషన్ కాలం ఈనెల 14 వరకు పొడిగించగా, ఓటర్ల జాబితా 19న ప్రచురిస్తారు. అలాగే, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ దీవుల్లో ఎన్యుమరేషన్ కాలం ఈనెల 18 వరకు ఉంటుంది. ఓటర్ల జాబితా 23న ప్రచురిస్తారు. ఉత్తరప్రదేశ్‌లో ఈనెల 26 వరకు ఎన్యుమరేషన్ జరుగుతుంది. జాబితా 31న ప్రచురిస్తారు. పాత షెడ్యూల్ ప్రకారం గోవా, పుదుచ్చేరి, లక్షద్వీప్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్‌లో ఎన్యుమరేషన్ సమయం గురువారానికి ముగిసింది. ముసాయిదా జాబితాలు యథావిధిగా 16వ తేదీన ఈసీ విడుదల చేయబోతోంది. అటు కేరళ షెడ్యూల్ కూడా మారింది. ఎన్యుమరేషన్‌కు ఈనెల 18 వరకు సమయం ఉంది. ఓటర్ల ముసాయిదా జాబితా 23న ప్రచురిస్తారు.

కాగా, అర్హులైన పౌరులంతా ప్రత్యేకించి కొత్త ఓటర్లు తమ డిక్లరేషన్లతో ఫారం 6ను సంబంధిత బూత్ స్థాయి అధికారులకు సమర్పించాలి లేదా ఈసీఐ నెట్ పోర్టల్ లేక యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల సంఘం సూచించింది. 2026, ఫిబ్రవరిలో ప్రచురించే తుది ఓటర్ల జాబితాల్లో తమ పేర్లు ఉండేలా పౌరులు చూసుకోవాలని పేర్కొంది.

'గగన్‌యాన్'కు సన్నాహాలు

(మొదటిపేజీ తరువాయి)

తీసుకెళ్లి, సురక్షితంగా వెనక్కి తీసుకువస్తారు. ఈ మిషన్ జరిగేటప్పుడు అంతరిక్ష నౌకలోని క్యాబిన్ పీడనం, తేమ, ఉష్ణోగ్రత, గాలి నాణ్యత, వ్యక్తిగత పరిశుభ్రత నిర్వహణ వ్యవస్థలను నిర్వహించడానికి ఈసీఎల్ఎస్ఎస్ సహాయపడుతుంది. యాత్ర సామర్థ్యాన్ని ప్రదర్శించడం, సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి, పరిశ్రమల వృద్ధి, భవిష్యత్ అంతరిక్ష అన్వేషణకు 2035 నాటికి స్వదేశీ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించే లక్ష్యానికి పునాది వేస్తుంది. ఈ మిషన్ కోసం కీలకమైన సాంకేతికతలు, లైఫ్ సపోర్ట్ సిస్టమ్స్ అత్యవసర సిబ్బంది తప్పించుకునే వ్యవస్థలు అభివృద్ధి అయ్యాయి. ఇస్రో ఇప్పటికే పారాచూట్ వ్యవస్థ వంటి కీలక భాగాలపై పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. మానవ అంతరిక్ష విమాన కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా హెచ్ఎస్ఎఫ్‌సీ, లైఫ్ సపోర్ట్ సిస్టమ్స్, హ్యూమన్ ఫ్యాక్టర్స్ ఇంజనీరింగ్, బయో ఆస్ట్రోనాటిక్స్, క్రూ శిక్షణ, హ్యూమన్ రేటింగ్ సర్టిఫికేషన్ వంటి కొత్త సాంకేతిక రంగాలలో ఆర్ అండ్ డీ కార్యకలాపాలను చేపట్టడంలో విశ్వసనీయత మానవ భద్రతకు అధిక ప్రమాణాలకు అనుగుణంగా నిలువనుంది గగన్‌యాన్ మిషన్‌లో మానవ భద్రత అత్యంత ముఖ్యమైనది. దీనిని నిర్ధారించడానికి, ఇంజనీరింగ్ వ్యవస్థలు, మానవ కేంద్రీకృత వ్యవస్థలతో కూడిన వివిధ కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేసి, సాకారం చేస్తున్నారు. బెంగళూరులో ఆస్ట్రోనాట్ ట్రైనింగ్ ఫెసిలిటీలో శారీరక దృఢత్వ శిక్షణ, సిమ్యులేటర్ శిక్షణ, ఫ్లైట్ సూట్ శిక్షణను అందిస్తుంది. శిక్షణా మాడ్యూల్స్ విద్యా కోర్సులు, గగన్‌యాన్ ఫ్లైట్ సిస్టమ్స్, పారాబొలిక్ ఫ్లైట్స్ ద్వారా మైక్రో-గ్రావిటీ, ఏరో-మెడికల్ శిక్షణ, రికవరీ, సర్వైవల్ శిక్షణ, ఫ్లైట్ ప్రొసీజర్లలో మాస్టరింగ్ క్రూ ట్రెనింగ్ సిమ్యులేటర్లపై శిక్షణను కవర్ చేస్తాయి. ఏరో మెడికల్ శిక్షణ, పీరియాడికల్ ఫ్లయింగ్ ప్రాక్టీస్ యోగా కూడా శిక్షణలో భాగంగా చేరచ్చారు. గగన్‌యాన్ మిషన్ దేశీయంగా అభివృద్ధి చేసి అంతరిక్ష నౌకను ఉపయోగించి భారత వ్యోమగాములను తక్కువ భూమి కక్ష్యలోకి పంపనున్నది. 2027లో మానవరహిత మిషన్ చేపట్టబోతోంది. 'వ్యోమమిత్ర' అనే మహిళా హ్యూమనాయిడ్ రోబోను అంతరిక్షంలోకి పంపనున్నది. 2028-35లోగా అంతరిక్షంలో శాటిలైట్ స్టేషన్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

నాణేలు రాజ్యపాలనకు ప్రతీకలు

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రీకృత హబ్‌గా తీర్చిదిద్దే సంకల్పంతో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. శాతవాహనులు, ఇక్ష్వాకులు తమ వాణిజ్య నెట్‌వర్క్‌లను నాణేల ద్వారా విస్తరించగా, కాకతీయుల నుండి విజయనగర సామ్రాజ్యం వరకు మన ప్రాంతపు నాణేలు రాజ్యపాలనకు ప్రతీకగా నిలిచాయన్నారు. ఈ నాణేలు ఆయా కాలాల పన్ను వ్యవస్థలు, ముద్రణ, సాంకేతికత, వాణిజ్య ప్రాధాన్యతలు, రాజకీయ దృక్పథం గురించి ఎన్నో విషయాలు వివరిస్తాయని భట్టి విక్రమార్క అన్నారు. వారసత్వ శాఖ తొలిసారిగా నాణేలపై జాతీయ సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. 'సామ్రాజ్యాలు ఉదయించడం-అస్తమించడం చూసిన ఈ శాఖకు ఇది నిజంగా ఒక అద్భుత మైలురాయి, ఈ సదస్సు తెలంగాణకే కాదు రెండు తెలుగు రాష్ట్రాలకు గర్వకారణం' అని ఆయనన్నారు. న్యూ మిస్ మ్యాటిక్స్ అంటే చేతిలో పట్టుకునే చిన్న చిన్న లోహపు ముద్రల అధ్యయనమే అని అనిపించవచ్చు. కానీ ఒక నాణెం చూస్తే చిన్న ప్రపంచమే కనిపిస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. నాణేలు 'కంప్రెస్డ్ డేటా' లాంటివి, ఆ కాలపు ఆర్థిక వ్యవస్థ, రాజుల ఆశయాలు, సాంకేతిక పరిజ్ఞానం, వాణిజ్య మార్గాలు, ధార్మిక చిహ్నాలు, దౌత్య సంబంధాలు అందులో నిక్షిప్తమై ఉంటాయని తెలిపారు. డిజిటల్ చెల్లింపుల్లో, ఫింటెక్ ఆవిష్కరణల్లో ప్రపంచాన్ని నడిపిస్తున్న సమయంలో మన ఆర్థిక ప్రయాణం ఎంత దూరం వచ్చిందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. కోటి లింగాలలో పురావస్తు శాస్త్రవేత్తలు అద్భుతమైన శాతవాహన సీసపు నాణాన్ని కనుగొన్నారని భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ పరధ్యాన ప్రాంతం కాదు, డెక్కన్ వాణిజ్య వ్యవస్థలో కీలక కేంద్రం అనే విషయాన్ని ఇలాంటి నాణెలు స్పష్టం చేస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు హాజరైన పరిశోధకులు, విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.

సదస్సులో భాగంగా ఫలప్రదమైన చర్చలు, కొత్త స్నేహాలు, కొత్త అన్వేషణలు జరగాలని భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. సమావేశంలో తెలంగాణ హెరిటేజ్ డైరెక్టర్ అర్జునరావు, న్యూ మిస్ మ్యాటిక్ ఇండియా సొసైటీ చైర్మన్ డాక్టర్ డి. రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ పీఎన్ సింగ్, ప్రొఫెసర్ బింద దత్తాత్రేయ, డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చందా ఎన్ ఎర్లీ హిస్టారిక్ సైట్ ఇన్ తెలంగాణ, ఆర్ట్, ఆర్కిటెక్చర్ అండ్ ఐకోనోగ్రఫీ స్లైవేజడ్ ఫ్రమ్ కృష్ణా, తుంగభద్ర వ్యాలీ ఇన్ స్టేట్ ఆఫ్ తెలంగాణ, సౌత్ ఇండియన్ ఫణంస్, 106 అన్యువాల్ కన్ఫరెన్స్ ఆఫ్ ఎన్ఎస్ఐ జర్నల్ ఇతర పుస్తకాలను ప్రముఖులతో కలిసి డిప్యూటీ సీఎం ఆవిష్కరించారు.

గోవా నైట్‌క్లబ్ యజమానుల అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

కోసం ఇంటర్‌పోల్ బ్లూ కార్నర్ నోటీసు జారీ అయింది. ఇద్దరి పాస్‌పోర్టులను విదేశాంగ శాఖ బుధవారం రద్దు చేసింది. అరెస్టు నుంచి ముందస్తు రక్షణ కల్పించేందుకు ఢిల్లీ కోర్టు కూడా నిరాకరించింది. దీంతో ఫుకెట్ నుంచి వీరిద్దరిని 24 గంటల్లో భారత్‌కు తరలించే అవకాశమున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

(మొదటిపేజీ తరువాయి)

సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ ఏకంగా 32 స్థానాలను దక్కించుకుంది. నల్గొండ జిల్లాలో 17, సూర్యాపేట జిల్లాలో 5, యాదాద్రి జిల్లాలో 10 ఏకగ్రీవ స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయ ఢంకా మోగించారు. మొదటి విడతలో 3,834 గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరగ్గా, కౌంటింగ్ ప్రక్రియ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైంది. బ్యాలెట్ పత్రాల లెక్కింపు మ్యాన్యువల్‌గా జరుగుతున్నందున, మేజర్ గ్రామ పంచాయతీల్లో ఫలితాలు వెల్లడికావడానికి కొంత ఆలస్యం అవుతోంది. ఏదేమైనా, ఎంత ఆలస్యమైనా గురువారమే ఉప సర్పంచ్ ఎన్నికను కూడా పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవాలు నిర్వహించకుండా పోలీసులు ఆదేశాలు జారీ చేశారు.

తల్లిపై కుమార్తె విజయం

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం తిమ్మయ్యపల్లె గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తల్లి, కుమార్తె పోటీపడ్డారు. రిజర్వేషన్‌లో ఈ స్థానాన్ని బీసీ మహిళకు కేటాయించడంతో శివరాత్రి గంగవ్వను బీఆర్ఎస్ బలపరచగా, ఆమె కుమార్తె సుమలతను కాంగ్రెస్ బలపరిచింది. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపులో తల్లి గంగవ్వపై కుమార్తె సుమలత 91 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

యాదాద్రి జిల్లా లక్ష్మక్కపల్లిలో సర్పంచ్ అభ్యర్థులకు ఇద్దరికీ సమానంగా ఓట్లు వచ్చాయి. లాటరీ తీయడంతో డ్రాలో బీఆర్ఎస్ మద్దతుదారు ఇండ్ల రాజయ్య విజయం సాధించారు.

84.28శాతం పోలింగ్

తెలంగాణ వ్యాప్తంగా జరిగిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 84.28 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 92.88 శాతం, అత్యల్పంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 71.79 శాతంగా పోలింగ్ నమోదైంది. తొలి విడతలో మొత్తం 45,15,141 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మొత్తం 3,834 గ్రామాల్లో సర్పంచి, 27,678 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరిగింది. ఒంటిగంట లోపు క్యూలైన్‌లో ఉన్నవారికి అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. పోటీచేసిన 12,960 మంది సర్పంచి అభ్యర్థులు, 65,455 మంది వార్డు మెంబర్ అభ్యర్థుల ఫలితాలు వెల్లడవుతున్నాయి. ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఓటర్లు ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసేందుకు అన్ని చోట్ల బారులు తీరారు. చలిలో చంటి పిల్లలతో కలిసి పోలింగ్ కేంద్రానికి వచ్చారు. వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు అంబులెన్స్‌లో వచ్చారు. ఉపాధి కోసం నగరాలు, పట్టణాల్లో ఉన్న ఓటర్లు స్వస్థలాలకు చేరుకొని తమ ఓటు వేశారు. పోలింగ్ జరుగుతున్న గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

భారీ బందోబస్తు

పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు బందోబస్తు నిర్వహించారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని అధికారులు పర్యవేక్షించారు. పోలింగ్ ముగియడంతో మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్లు లెక్కింపు ప్రారంభమైంది. లెక్కింపు ముగుస్తున్న కొద్ది అధికారులు విజేతలను ప్రకటిస్తున్నారు. ఉపసర్పంచ్‌ల ఎన్నిక ప్రక్రియను కూడా వెంటనే నిర్వహిస్తున్నారు. సుమారు లక్ష మందికిపైగా సిబ్బంది ఎన్నికల విధుల్లో సేవలు అందించారు. 3,591 మంది రిటర్నింగ్ అధికారులు, 93,905 మంది పోలింగ్ సిబ్బంది, 2,489 మంది మైక్రో అబ్జర్వర్లు క్షేత్రస్థాయిలో పనిచేశారు.

చెదురుమదురు ఘర్షణలు

పోలింగ్ సందర్భంగా కొన్నిచోట్ల స్వల్ప ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, విజయ డెయిరీ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి మధ్య మాటల యుద్ధం తలెత్తింది. దీంతో ఇరువర్గాలను పోలీసుల చెదరగొట్టారు. కేతేపల్లి మండలం కొర్లపహాడ్‌లో రాళ్లు, కత్తులతో ఇరువర్గాల నేతలు పరస్పరం దాడులకు దిగారు. ఈ ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. వారిని ఆస్పత్రికి తరలించారు. దీంతో గ్రామంలో భారీగా పోలీసులు మోహరించారు.

నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం కుప్పగండ్ల పదోవార్డులో పోలింగ్ కొంతసేపు నిలిచిపోయింది. బ్యాలెట్ పేపర్‌పై వార్డు అభ్యర్థి దేరాంగుల యాదమ్మకు గుర్తు కేటాయించకపోవడంతో అధికారులు పోలింగ్‌ను నిలిపివేశారు. అరగంట తరువాత వేరే బ్యాలెట్ పేపర్లు తీసుకొచ్చి పోలింగ్‌ను ప్రారంభించారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల పోలింగ్ కేంద్రం వద్ద వృద్ధులు, దివ్యాంగులు తీవ్ర అవస్థలు పడ్డారు. వీల్‌ఛైర్‌లు లేకపోవడంతో ఇబ్బందులకు గురయ్యారు. కుటుంబసభ్యులు వారిని చేతులపై మోసుకుంటూ వెళ్లి ఓటు వేయించారు. తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ నేపథ్యంలో పోలీసు శాఖ పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు నిర్వహించారు. ముందస్తుగా 31,428 మందిని బైండోవర్ చేసినట్లు పోలీసుశాఖ వెల్లడించింది.

సీపీఐ బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న అభ్యర్థులకు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సంద ర్భంగా జరిగిన సమావేశాల్లో కూనంనేని మాట్లాడారు. గ్రామాల్లో పారదర్శక పాలన సీపీఐ ప్రజాప్రతినిధులతోనే సాధ్యమన్నారు. ప్రజలకు వెన్నంటి ఉండేది తమ పార్టీ ప్రజా ప్రతినిధులేనన్నారు. ప్రజల్లో మమేకమై గ్రామ స్వపరిపాలన కోసం సిపిఐ బలపర్చిన అభ్య ర్థులను గెలిపించుకోవాలని కోరారు. గడిచిన రెండేళ్లలో ప్రభుత్వంతో కొట్లాడి వివిధ పథకాల్లో నిధులు రాబట్టి ఎన్నో అభివృద్ధి కార్యక్ర మాలు పూర్తి చేశామన్నారు. సంక్షేమ పథకాలను సైతం అర్హులైన లబ్ధిదారులకు అందించినట్లు చెప్పారు. ప్రతి పథకాన్ని గ్రామీణ పేదల గడప చేర్చే బాధ్యతాయుత పాలనకు కమ్యూనిస్టు పార్టీ బలప ర్చిన అభ్యర్థులే న్యాయం చేయగలరని ఓటర్లకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సర్పంచ్ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మతరాజ్యానికి బీజేపీ కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపించారు. మహాత్మా గాంధీ ఇచ్చిన సర్వమత సౌహార్దత, సమానత్వం సందేశాలను కమ్యూనిస్టులే ఆచరణలో పాటిస్తున్నారని రాజా పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ స్వేచ్ఛ, సమానత్వం విలువలను రాజ్యాంగ పీఠికలో పొందుపరచినా మతవాదులతో ఎప్పుడూ రాజీపడలేదన్నారు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగంలోని లౌకిక, సోషలిస్టు పదాలను తొలగించి దేశాన్ని మత రాజ్యంగా మార్చే ప్రయత్నం చేస్తోందని రాజా తీవ్రంగా విమర్శించారు. ఇటువంటి పరిస్థితుల్లో బీజేపీకి చంద్రబాబు నాయుడు, నితీశ్‌కుమార్ వంటి నేతలు మద్దతు ఎందుకిస్తున్నారని ప్రజలు ప్రశ్నించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వ విధానాలు దేశ కార్మికుల, కష్టజీవుల ప్రయోజనాలకు పనికిరావని, అవి అంబానీ-ఆదానీల ప్రయోజనాల కోసం మాత్రమే అమలు అవుతున్నాయని రాజా విమర్శించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు ఆంధ్ర ప్రజలు వ్యతిరేకంగా నిలబడుతున్న విషయాన్ని గుర్తుచేశారు. భారత కమ్యూనిస్టుల చరిత్ర త్యాగాలతో కూడుకున్నదన్నారు. ఇటువంటి చరిత్ర కల కమ్యూనిస్టులు మతాధారిత ప్రభుత్వాలపై తప్పకుండా పోరాటం కొనసాగిస్తారని రాజా ప్రకటించారు. కష్టజీవులు ఉన్నంతవరకు కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఎవ్వరూ నాశనం చేయలేరని...అదే కమ్యూనిస్టుల అంతిమ విజయం అవుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఎర్ర జెండా పోరాటాలతోనే పేదోడికి భూమి: రామకృష్ణ

సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో అలుపెరగని పోరాటాలు సలిపిన ఎర్రజెండా... పేదవాడికి భూమి దక్కేవరకు ఉద్యమాన్ని కొనసాగించిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది అసువులు బాసి 10 లక్షల ఎకరాలు భూమిని పేదలకు పంచడం జరిగిందన్నారు. రాయలసీమలో



ముఖ్యంగా అనంతపురం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు నిర్బంధాలకు ఎదురొడ్డి భూస్వాముల చెరలో ఉన్న వేల ఎకరాల భూమిని పేదలకు పంచి దున్నేవాడికి భూమి నినాదాన్ని బలంగా ముందుకు తీసుకెళ్లారని చెప్పారు. ఐదుకల్లు సదాశివన్,నీలం రాజశేఖరరెడ్డి,తరిమెల నాగిరెడ్డి, వీకే ఆదినారాయణ రెడ్డి, గుత్తి రామకృష్ణ, బంగి రామప్ప, బంగి ఎర్రి స్వామి, పీఎస్ శర్మ వంటి స్వాతంత్ర్య ఉద్యమ నాయకులు పేదల పక్షాన నిలబడి పోరాటాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ స్వాతంత్ర్య ఉద్యమ పోరాట ఫలితంగా 12 సంవత్సరాలు జైల్లో ఉంటే ఇటీవల ప్రధానమంత్రి మోదీ పార్లమెంటులో ఆయనను అవమానిస్తూ మాట్లాడటం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీతో పాటు బీజేపీ మాతృసంస్థగా ఉన్న ఆర్ఎస్ఎస్‌కి వంద సంవత్సరాల చరిత్ర ఉన్నప్పటికీ స్వాతంత్ర్య ఉద్యమంలో కమ్యూనిస్టులే పాల్గొన్నారన్నారు. 12 ఏళ్ల కిందట దేశంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ పాలనలో రైతులు, నిరుద్యోగంతో యువత, ఉపాధి లేక ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు విసిగి పోయారన్నారు. రూపాయితో డాలర్ మారకం విలువ 90 రూపాయలకు చేరిందని త్వరలోనే అది వంద రూపాయలకు చేరిపోతుందని మోదీ సాధించిన ఘనత ఇదొక్కటేనన్నారు. నరేంద్ర మోదీ, చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ఆస్తులను అదానీ, అంబానీలకు ధారాదత్తం చేయడానికి పూనుకున్నారన్నారు. విద్య , వైద్యం సైతం కార్పొరేట్ శక్తులకు అమ్ముకోవడానికి ఏర్పాట్లు చేశారని మండిపడ్డారు. హిందూ , ముస్లిం, క్రైస్తవులకు తగాదాలు పెట్టి అల్లర్లు సృష్టిస్తున్న భారతీయ జనతా పార్టీకి అధికారంలో కొనసాగే హక్కు లేదన్నారు. రాబోవు రోజుల్లో వామపక్ష పార్టీలన్నీ పునరేకీకరణ కావాలని బలంగా కోరుకుంటున్నట్లు చెప్పారు. కేరళలో కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి రావడంతోనే అక్కడ అక్షరాస్యత 100 శాతానికి చేరుకుందని, పేదరికం రూపుమాపేలా చేశారని గుర్తు చేశారు. సమ సమాజ స్థాపన కోసం ఎర్రజెండా ఎప్పటికీ ఉంటుందని పేర్కొన్నారు. మావోయిస్టులను అమానుషంగా కాల్చి చంపడం చూస్తుంటే నరేంద్ర మోదీ, అమిత్ షాలు ఏం సాధించాలనుకుంటున్నారో తెలియడం లేదన్నారు. నక్సలైట్లు జనజీవన స్రవంతిలోకి వచ్చి వామపక్ష పార్టీలతో కలిసి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో మూడో ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక అవసరం: జి. ఈశ్వరయ్య

రాష్ట్రంలో తెలుగుదేశం, వైసీపీ, జనసేన పార్టీలకు ప్రత్యామ్నాయంగా రాజకీయ వేదిక ఏర్పాటుకు కమ్యూనిస్టు పార్టీ చొరవ చూపిస్తుందని రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య వెల్లడించారు. చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డి, పవన్ కల్యాణ్ ముగ్గురూ ముగ్గురేనని రాష్ట్ర ప్రజల బాగోగులు వారికి పట్టవని బీజేపీతో రహస్య ఒప్పందాలతో ముందుకు సాగుతున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ అనేక ఉద్యమాలు చేసిన ఫలితంగానే ప్రజలకు ఫలాలు అందాయని గుర్తు చేశారు. వందేళ్ల చరిత్ర కలిగిన సీపీఐ అజెండాను రాబోవు రోజుల్లో గ్రామ గ్రామానికి తీసుకెళ్లాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు . రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టుల సాధనలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిదన్నారు. అనంతపురం జిల్లాలో అనేకమంది కమ్యూనిస్టు యోధులు ఉద్యమాలు చేసిన తర్వాత పేదవాడికి భూమి దక్కిందని...వారిని స్మరించుకుంటూ కుటుంబసభ్యులను సన్మానించుకోవడం మన అదృష్టమన్నారు. రాష్ట్రంలో విద్య , వైద్యం , ప్రైవేటుపరం చేయడానికి చంద్రబాబు కుట్ర చేశారని దీన్ని తిప్పి కొట్టాలన్నారు. నిరుద్యోగం పెరిగిపోతోందని...ప్రతిరోజు 39 మంది రైతులు సగటున ఆత్మహత్యలకు పాల్పడుతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక ఏర్పాటు కోసం సీపీఐ ముందుండి నడిపిస్తుందని ఇందుకోసం బడుగు బలహీన వర్గాలు, వామపక్ష భావజాలం కలిగిన పార్టీలన్నీ ఏకం కావాలని ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీశ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం ఆతిరథ మహారథులు ఉదయించి సూర్య కాంతి వెలుగును భారతదేశమంతా వ్యాపింప జేశారన్నారు. మహానుభావుల ఉద్యమాల బాటలో మనం పయనించాలన్నారు. వారు అస్తమించినా వారి ఆశయాలు జీవించే ఉన్నాయని, నిరంతరం వారు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, భూమికోసం ఉన్నత వర్గాలను ఎదిరించి అనేక పోరాటాలు చేసి అశువులు బాశారని, వారిని స్మరించుకుంటూ వారి కుటుంబాలను గౌరవించుకోవడం



ఆనందంగా ఉందన్నారు. నాటి ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఎనలేని ఉద్యమాలు చేశారని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ ఘన చరిత్ర చెప్పుకుంటూ పోతే పుటలు చాలవన్నారు.

దాదాపు 250 మంది భారత కమ్యూనిస్టు పార్టీ అమరవీరుల కుటుంబాలను శతాబ్ది ఉత్సవాలకు ఆహ్వానించగా... సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీశ్, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు సి.జాఫర్,జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు సి.మల్లికార్జున, జె.రాజారెడ్డి వారిని ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ సంజీవప్ప, బీ కేశవరెడ్డి, పీ రామకృష్ణ, జీ గోపాల్ ఎన్ శ్రీరాములు, తలారి నారాయణస్వామి, ఏ పద్మావతి, స్వాతంత్ర్య సమరయోధులు పెద్ద వడుగూరు సూర్యనారాయణ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బీ గోవిందు, సీ లింగమయ్య, తలారి రంగయ్య, టీ రమణయ్య, జీ సంతోశ్ కుమార్, శ్రీశైలం రాజేశ్ గౌడ్, నాగార్జున, ఇ. కుళ్లాయిస్వామి, మల్లికార్జున, మేకల రమేష్, చెన్నప్ప యాదవ్, పెద్దయ్య, జీ చిరంజీవి, పార్వతీ ప్రసాద్, సీపీఐ నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు, అనంతపురం రూరల్ మండల కార్యదర్శి నరేశ్, బి.కె.ఎస్ మండల కార్యదర్శి బండి రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు హనుమంతు, మంజునాథ్, ఉమా మహేశ్, చందు వంశీ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర బ్యూరో-నిర్మల్ జిల్లా: జిల్లాలో గురువారం జరుగుతున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా, పంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పెంబి మండలంలోని ధూమధారి, గుమ్మేన గ్రామాల్లో, ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి, తర్లపాడ్, గోసంపల్లి, దిలావర్ పూర్ గ్రామాలతో పాటుగా, మమడ మండలంలోని దిమ్మదుర్తి గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలకులు తనిఖీ చేశారు. ఎన్నికల సరళిని పరిశీలించి, పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు.

కాలనీలో కోతుల బీభత్సం

విశాలాంధ్ర ప్రతి నిధి - మంచి ర్యాల జిల్లా/ రామ కృష్ణాపూర్: మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం, క్యాత నపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జవహర్ నగర్ సింగరేణి క్వార్టర్స్ ఏరియాలో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. రోజురోజుకు వీటి బెడద విపరీతంగా పెరిగిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నివాస గృహాలపై పడి సామాగ్రిని ధ్వంసం చేయ డమే కాకుండా, మనుషులపై దాడులకు తెగబడుతున్నాయి. తాజాగా కాలనీకి చెందిన ఓ వివాహితపై కోతుల గుంపు దాడి చేసి గాయపర చడం కలకలం రేపింది. కాలనీకి అనుకొనే బి.ఎల్. అల్ఫోన్సా కాన్వెంట్ హైస్కూల్ ఉంది. నిత్యం వందలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు జవహర్ నగర్ మీదుగానే పాఠశాలకు రాకపో కలు సాగిస్తుంటారు. ఎప్పుడు ఏ వైపు నుంచి కోతులు దాడి చేస్తాయో నని విద్యార్థులు, తల్లిదండ్రులు 'బిక్కుబిక్కుమంటూ' వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కాలనీలో కోతుల బెడద ఇంత తీవ్రంగా ఉన్నప్పటికీ సింగరేణి అధికారులు గానీ, క్యాతనపల్లి మున్సిపల్ అధికారులు గానీ కనీసం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

గౌడ సహకార సంఘం అధ్యక్షుడిగా సురేష్ గౌడ్

విశాలాంధ్ర బ్యూరో-పెద్దపల్లి: పెద్దపల్లి గౌడ పారి శ్రామిక సహకార సంఘం అధ్యక్షు డిగా భూషణవేన సురేష్ గౌడ్‌ను సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడుగా తిర్రి సుధాకర్ గౌడ్, డైరెక్టర్లుగా రేగుంట రమేష్, భూషణవేన రాజయ్య, తిర్రి రఘు, బబ్బిలి శంకరయ్య, కాయల శ్రీనివాస్, కెక్కెర్ల రవి, రేగుంట సురేష్ గౌడ్, భూషణవేన వేణు, రేగుంట ప్రభాకర్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారిని సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు. కాగా తమ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు అధ్యక్షుడు సురేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతం చేయడానికి, సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

స్థానిక ఎన్నికల్లో జయపజయాలు

విశాలాంధ్ర-గూడూరు: మండల కేంద్రంలోని స్థానిక ఎన్నికలలో దెంగుతాండా టీఆర్ఎస్ అభ్యర్థి బానోతు రవి గెలుపొందగా చిర్రకుంట తండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోతు ఈర్య విజయం సాధించారు. గజ్జ చక్రు తాండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బోడ వీరమ్మ విజయం కైవసం చేసుకోగా, పాడిమి తండా టీఆర్ఎస్ అభ్యర్థి బానోతు రమేష్ విజయం సాధించారు. చక్రు తండా కాంగ్రెస్ అభ్యర్థి బానోత్ సుజాత విజయ కేతాన్ని ఎగురవేయాగ దామరవంచ కాంగ్రెస్ అభ్యర్థి ససుప సుజాత విజయాన్ని చేజిక్కించుకున్నారు. పడమటి తండా నుండి కాంగ్రెస్ అభ్యర్థి తేజావత్ భాస్కర్ విజయనందుకున్నారు. బ్రాహ్మణపల్లి నుండి బిజెపి అభ్యర్థి దారావత్ కమల విజయనందుకున్నారు.తేజవత్ సింగ్ తండాలో టీఆర్ఎస్ అభ్యర్థి భూక్య జ్యోతి గెలిచారు. జగనకులగూడెం ఇండిపెండెంట్ అభ్యర్థి సోలం రాధ విజయాన్ని అందిపుచ్చుకున్నారు. ఐదు పురం కాంగ్రెస్ అభ్యర్థి భూక్య సుహాసిని గెలిచారు. హరిచంద్ర తండా బోడ సుమిత్రటీఆర్ఎస్ బలపరిచి విజయాన్ని అన్నందుకున్నారు. మిగతా గ్రామాల ఓట్ల లెక్కింపు ముమ్మరంగా సాగుతున్నది.

అభివృద్ధికి నోచుకొని బోడుప్పల్

విశాలంధ్ర-మేడిపల్లి: బోడుప్పల్ గ్రామ పంచాయతీ 2014లో మున్సిపాలిటీగా మరగా ఎలాంటి పాల కవర్గం లేకుండానే మున్సిపల్ కార్పొరేష న్‌గా 2016లో విలీనం చేశారు. ప్రస్తుతం 2025లో గ్రేటర్ మహా నగరంలో విలీనం చేశారు. 2014 నుండి బీఆర్ఎస్, కాంగ్రెస్ అధికారంలో ఉన్న బోడుప్పల్‌కు మాత్రం ఎటువంటి అభివృద్ధి మాత్రం జరగలేదని బీజేపీ సీనియర్ నాయకులు దాసరి మహేష్ ఆరోపించారు. ప్రస్తుతం బోడుప్పల్ సర్కిల్‌లో కనీస సౌకర్యలు లేవు, అందులో కొన్ని-గ్రంథాలయం, ప్రభుత్వ దవాఖాన, ప్లే గ్రౌండ్, ఇంటర్, డిగ్రీ కళాశాల, ఐటిఐ కళాశాల, ఉద్యోగ అవకాశాలు కల్పనలో విఫలం, గుంతలు పడిన రోడ్లు. ఇవి ఏమి చేయకుండానే గ్రేటర్‌లో కలపడం శోచనీయం. బోర్డులు మారడం తప్ప అభివృద్ధి మాత్రం శూన్యం. స్థానిక నాయకుల స్వార్థం వలన బోడుప్పల్‌లో సౌకర్యాలు సాధించలేదని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలో 88.46 శాతం పోలింగ్

విశాలాంధ్ర బ్యూరో-మెదక్: జిల్లాలో పంచాయతీ ఎన్నికలు మొదటి విడత ప్రశాంతంగా ముగిసింది. 88.46% శాతం పోలింగ్ నమోదయింది. పాపన్నపేట, టేక్మాల్, హవేలి ఘనపూర్, పెద్ద శంకరంపేట, రేగోడు, అల్లాదుర్గ్ మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు. ఆరు మండలాల్లో మొత్తం 1,63,148 ఓట్లకు 1,44,323 పోలయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడించారు.

కలెక్టర్ సందర్శన...

హవేలీ ఘన్పూర్ మండలం తొగిట గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు. పోలింగ్ ఏర్పాట్లు, సిబ్బంది డ్యూటీలు, ఓటర్ల సౌకర్యాలపై సమాచారం సేకరించి, పలు సూచనలు ఇచ్చారు. వెంట తహసిల్దార్ సింధూ రేణుక తదితరులున్నారు.

హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-ఖమ్మం: హెచ్.పి.వి. వ్యాక్సిన్ పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజారోగ్య దృష్ట్యా హెచ్.పి.వి. వ్యాక్సిన్ అత్యంత కీలక మని, ముఖ్యంగా 14 సంవత్సరాల వయస్సు గల బాలికల్లో సర్వైకల్ క్యాన్సర్ నివారించడానికి బాలికలకు ఆరోగ్య భద్రత కల్పించాల్సిన అవసరం వుందని, చికిత్స వ్యయ భారాన్ని, మరణాలను తగ్గించవచ్చని తెలిపారు. అంకాలజిస్ట్ సిద్ధార్థ ముఖర్జీ రచించిన 'ది ఎంపరర్ ఆఫ్ ఆల్ మలాడీస్: ఎ బయోగ్రఫీ ఆఫ్ క్యాన్సర్ ' అనే పుస్తకం చదివితే క్యాన్సర్ చరిత్ర, దాని పురాతన మూలాలు, శాస్త్రీ య పురోగతి, (శస్త్రచికిత్స, కీమోథెరపీ) భవిష్యత్తు అవకా శాలను అర్థం చేసుకునే అవకాశం వుందని అన్నారు. హెచ్.పి.వి. వ్యాక్సిన్ ద్వారా సర్వయికల్ క్యాన్సర్ బాలిక లలో రాకుండా నివారించవచ్చని, అందుకోసమే ప్రజల్లో పూర్తి

అవగాహన కల్పించడానికి లైన్ డిపార్ట్మెంట్స్ సంయు క్తంగా కలిసి పని చేయాలని అన్నారు. హెచ్.పి.వి. వ్యాక్సిన్ ద్వారా 14 సంవత్సరాల బాలికలకు క్యాన్సర్ లేని జీవితాన్ని అందించాలని, కొత్త వ్యాక్సిన్ వస్తున్నప్పుడు ప్రజల్లో భయాలు ఉంటాయని, వాటిని దూరం చేయాలని, అపోహలు వద్దని, త్వరలోనే కేంద్ర ప్రభుత్వం వ్యాక్సిన్ ను అన్ని జిల్లాలకు పంపిస్తుందని, ఈ లోపు జిల్లాలో ప్రతి ఒక్కరికి ఈ వ్యాక్సిన్ పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. మునిసిపాలిటీ, గ్రామ పంచా యతీ, ఐ.సి.డి.ఎస్. రెవెన్యూ, మెడికల్ డిపార్ట్మెంట్‌ల సంయుక్త కార్యాచరణ మొదలవుతుందని, మీడియా ద్వారా, ఇన్ఫ్లుయెన్స్ పీపుల్ ద్వారా మంచి వాస్తవమైన సమాచారం చేరవేయాలని, రాష్ట్రంలోనే మన జిల్లాను ఆదర్శవంతంగా నిలుపుదామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు మాట్లాడుతూ నేటి నుండి హెచ్.పి.వి. వ్యాక్సిన్ ఓరియేంటేషన్ కార్యక్రమం మొదలయ్యిందని, క్రమంగా అందరికి ఓరియేంటే షన్ ఇస్తామని, చాలా సందర్భాల్లో శరీరం దీనిని దానికదే ఇమ్యూనిటీని ఏర్పాటు చేసుకుంటుందని, దీని నివారణకు వ్యాక్సిన్లు, పరిశుభ్రత ముఖ్యమని, నోరు, గొంతు, క్యాన్సర్ లను కూడా నివారించవచ్చని, టీకాలు వేయడం చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.వో. దీక్షా రైనా, డిప్యూటీ. డి.ఎం.హెచ్.ఓ. డా. వేణు మాధవ రావు, ప్రభుత్వ జనరల్ హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.ఎం. నరేందర్, గైనకాలజీ డిపార్ట్మెంట్ హెచ్.ఓ.డి. డా. కృపా ఉషశ్రీ, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఎం. ప్రదీప్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మరిపెడ: గ్రామాలు,తండాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలి పించాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు. గురువారం స్థానిక సంస్థ ఎన్నికల్లో భాగంగా మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తదితర గ్రామాల అభ్య ర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వం అని,పేదల సంక్షేమం కోసం రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్,ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,ఉచిత సన్న బియ్యం, రూ.500 లకే

గ్యాస్ సిలిండర్, తదితర పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వంలో ఉన్న అభ్యర్థులను గెలిపిస్తే తండాలు, గ్రామాలు అభివృద్ధికి చెందుతాయని అన్నారు. బిఆర్ఎస్ కు ఓటు వేస్తే పాలేరు చెరువులో వేసినట్లే అని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ బలపర్చిన అభ్య ర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,యువ నాయకుడు నూకల అభినవ్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్,కేసముద్రం మార్కెట్ వైస్ ఛైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు,నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, బానోత్ రాంలాల్, పురుషోత్తం రెడ్డి, కొంపెల్లి శ్రీధర్ రెడ్డి, గంధసిరి అంబరిష,అష్ఫల్, నల్లు శ్రీకాంత్ రెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీర శ్రీను నాయక్,మచ్చా వెంకట నర్సయ్య, రఘు బాబు,కందిబండ ప్రసాద్, సోమన్న, యూత్ మండల అధ్యక్షుడు బానోత్ నరేష్ నాయక్, మచ్చ మురళి, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఉప సర్పంచ్ ఎన్నికలు పూర్తి

విశాలాంధ్ర-కారేపల్లి: సింగ రేణి మండలంలో పంచాయ తీలుగా ఎన్నికైన ఆరు పంచా యతీల్లో గురువారం ఆయా గ్రామపంచాయతీ కార్యాల యాల్లో ఉపసర్పంచ్ పదవు లకు ఎన్నికలు పూర్తయ్యాయి. 1బోటి తండా ఉపసర్పంచ్ గా బాదావత్ మంగీలాల్, 2.టేకులగూడెంఉపసర్పంచ్ గా బిక్కసాని భాస్కరరావు 3.కొత్త కమలాపురంఉప సర్పంచ్ గా దూదిపాళ్ల భాస్కరరావు 4.కొత్త తండా ఉపసర్పంచ్‌గా అజ్మీర రవి 5.గిద్దవారిగూడెం ఉపసర్పంచ్ గా దేగల ధనలక్ష్మి 6.వెంకటయ్య తండ ఉప సర్పంచ్ గా బానోత్ రమేష్‌లను ఉప సర్పంచులుగా ఎన్నిక అయినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు.కాగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆరుగురు సర్పంచులకు ఈనెల 17వ తేదీన మూడవ దఫా పంచాయతీ ఎన్నికలు పూర్తయిన తరువాత అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేయనున్నారు.

సీపీఎం కంచుకోటను కొల్లగొట్టిన సుధాకర్

విశాలాంధ్ర-బోనకల్: మండలం నారాయణపురంలో కాంగ్రెస్ అభ్యర్థి కొంగల శ్రీనివాసరావు సర్పంచిగా 200 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. దాదాపు 40 సంవత్సరాల తర్వాత నారాయణపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం వెనక కరివేద సుధాకర్ పాత్ర చాలా ఉన్నదని గ్రామస్తులు చెబుతున్నారు. ఇటీవల నారాయణపురం గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలను కరివేద సుధాకర్ కాంగ్రెస్లో చేర్పించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ సొంత గ్రామమైన నారాయణపురంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయటం కరివేద సుధాకర్ రాజకీయ చతురతకి నిదర్శనం అంటున్నారు. ఈ సందర్భంగా కరివేద సుధాకర్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే నారాయణపురంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాయన్నారు.

ఎన్నికలకు భారీ పోలీసు బందోబస్తు

విశాలాంధ్ర-మెదక్ జిల్లా: రేగోడ్ మండలం కొండాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీచేసిన అభ్యర్థి బేగరి పాండరి ఒక్క ఓటుతో సర్పంచ్ గా గెలుపొందాడు. గ్రామంలో మొత్తం 620 ఓట్లు ఉండగా 585 ఓట్లు పోలయ్యాయి. అందులో 9 ఓట్లు చెల్లలేదు. ఒక ఓటు నోటాకు పడింది. బేగరి పాండరికి 288 ఓట్లు రాగా, అతని సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన హరిజన సత్తయ్యకు 287 ఓట్లు వచ్చాయి. కేవలం ఒక్క ఓటు ఆధిక్యంతో బేగరి పాండరి సర్పంచ్ గా విజయం సాధించడం విశేషం.

డ్రా లో గెలిచిన సర్పంచ్: మెదక్ జిల్లా టేక్మాల్ మండలం సూరంపల్లి గ్రామంలో మొత్తం 596 ఓట్లు ఉండగా 558 ఓట్లు పోలయ్యాయి. అందులో 6 ఓట్లు చెల్లలేదు. బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన మైలారం పోచయ్యకు 276, కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన కొండ రాంచందర్ కు 276 ఓట్లు వచ్చాయి. ఇద్దరు అభ్యర్థులకు సమాన ఓట్లు రావడంతో వారి సమ్మతితో ఎన్నికల రిటర్నింగ్ అధికారి డ్రా తీయగా పోచయ్యను విజయం వరించింది.

కొత్త మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో కలపడాన్ని వ్యతిరేకిస్తూ వినతి

విశాలాంధ్ర, హైదరాబాద్ : జీహెచ్ఎంసి ప్రధాన కార్యా లయంలోని కమిషనర్‌తో బిజెపి సీనియర్ నాయకులు మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, మాజీ మంత్రి కృష్ణ యాదవ్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రావు, బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, మాజీ మేయర్ బండ కార్తిక, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చంద్ర జీ, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డితో కలిసి జీహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కమిషనర్ మున్సిపాలిటీలను జీహెచ్ ఎంసిలో కలపడాన్ని వ్యతిరేకిస్తు వినతి పత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ...650 కిలోమీటర్ల పరిధి ఉన్న గ్రేటర్ హైదరాబాద్‌ని 2వేల కిలోమీటర్లకు పెంచారని, అదే విధంగా ప్రజల అభిప్రాయాలను స్వీకరించకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడిగా విలీనం చేయడం, డివిజన్ల పెంపు నిర్ణయం తీసుకోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంకి వార్డ్ సెన్సెస్ ఇవ్వాలి కాబట్టి ఇప్పుడు చేశామని కమిషనర్ చెపుతున్నారు. మున్సిపాలిటీల విలీనం, డివిజన్లను పెంచడం ఒక వర్గానికి న్యాయం చేసేందుకు ఇది చేశారన్నారు. వార్డ్స్‌కి సంబంధించిన మ్యాప్‌లు ఏమీ లేవని, వాళ్ల సొంత ఆలోచనలతో డివిజన్‌లు విభజించారు. మ్యాప్‌లు వెంటనే ఇవ్వాలన్నారు. 150 వార్డ్స్ జనాభా, ఓటర్లు ఎంత మంది ఉన్నారో వాటి వివరాలు కొత్త వాటి వివరాలు పొందపర చాలని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ... మజ్లిస్ కోసం ప్రభుత్వం కుమ్మక్కై మున్సిపాలిటీ, కార్పొరేషన్, డివిజన్ల విలీనం చేసింద న్నారు. మజ్లిస్ గెలుపు కోసం కొత్త వార్డ్స్ తీసుకొచ్చారని, ఏ విధంగా డివిజన్లు ఏర్పాటు చేశారని ప్రజలపై టాక్స్ ఏవిధంగా వేస్తారని కమిషనర్‌ని అడిగామన్నారు. బిజేపి పార్టీ తమ 48 మంది కార్పొరేటర్లతో కలిసి కమిటీలు వేసుకొని 17 లోపు కమిషనర్‌కి నివేదిక ఇస్తామని తెలిపారు. జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ... మహానగరాన్ని మంచి నగరంగా చేయాలని బీజేపీ ఆలోచిస్తుందన్నారు. విలీనం మార్పులు చేర్పుల కొరకు శివారు ప్రాంతాల్లో అభిప్రాయ సేకరణ వారం రోజులు ఇవ్వడంతో వారు ఏ కార్యాలయంలో ఇవ్వాలన్న సమాచారం తెలుసుకోవ డానికి, వాళ్ళు పొందపరచుకోవాలన్న ప్రాంతాన్ని చూడ డానికి మీరిచ్చిన హద్దులు నార్త్, ఈస్ట్, వెస్ట్, సౌత్ అని తెలిపిన విషయం ఒక మ్యాప్ విడుదల చేయకుండా గజి బిజిగా ఉండడంతో ఆ యొక్క విషయాన్ని వారు చర్చించు కొని సేకరించడానికి వారం రోజులు పడుతుంది. కావున ఈ గడువును కూడా ఒక నెల రోజుల వరకు పెంచాలని, అదే విధంగా శివారు ప్రాంతాలైన గ్రామపంచాయతీ కార్యాలయంలో, మున్సిపాలిటీ కార్యాలయంలో అభి ప్రాయసేకరణ తీసుకునే విధంగా నిర్ణయించాలని, అన్నారు.

ప్రశాంతంగా మొదటి విడత ఎన్నికలు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-ఖమ్మం: మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఖమ్మం జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఖమ్మం జిల్లాలో 90.08 శాతం నమోదైందని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 23.29 శాతం, 11 గంటల వరకు 52.25 శాతం, 1 గంట వరకు 86.95 శాతం పోలింగ్ నమోదైందని, 1 గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, మొత్తం ఖమ్మం జిల్లాలో 90.08 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు.

మొదటి విడత పోలింగ్ జరిగిన బోనకల్ మండలంలో

90.85 శాతం, చింతకాని మండలంలో 91.05 శాతం, కొణిజెర్ల మండలంలో 89.61 శాతం, మధిర మండలంలో 90.08 శాతం, రఘునాథపాలెం మండలంలో 91.09 శాతం, వైరా మండలంలో 90.67 శాతం, ఎర్రుపాలెం మండలంలో 87.28 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కలెక్టరెట్ నుంచి నిరంతరం మానిటరింగ్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కౌంటింగ్ ముగిసిన తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ సందర్భంగా రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం జెడ్పీహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం సందర్శించి, పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ అధికారులు ఎన్నికల నియమావళి మేరకు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి సాధారణ పరిశీలకులు ఖర్డే కాళీచరణ్ సుదామా రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి పోలింగ్ సరళి పరిశీలించారు.

పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో-నిర్మల్ జిల్లా: గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష, అభినవ్ మామడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్ల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, వరుసలో నిల్చొని ఓటు వేయడానికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. వారికి అందిస్తున్న సౌకర్యాలు తగిన విధంగా ఉన్నాయా అని తెలుసుకున్నారు. దివ్యాంగులకు వీల్‌చైర్ సదుపాయం అందుబాటులో ఉందా అనే విషయంపై అధికారులను ప్రశ్నించారు. పోలింగ్ బూత్‌లను ఒక్కొటిగా పరిశీలించిన కలెక్టర్, పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతున్నదో లేదో

ఆరాతీశారు. ఫారమ్‌లు, రికార్డులు, ఓటింగ్ వివరాలు రియల్ టైమ్‌లో నమోదు చేసి పై అధికారులకు అందజేయాలని సూచించారు. ఓటింగ్ ముగిసిన వెంటనే లెక్కింపు ప్రక్రియ ప్రారంభించి ఫలితాలను వెంటనే ప్రకటించాల్సిందిగా ఆదేశించారు. పోలింగ్ పూర్తయ్యేంతవరకూ పటిష్ట బందోబస్తు కొనసాగించాలని పోలీస్ అధికారులకు సూచించారు.

సహాయ కేంద్రం, వైద్య శిబిరాలను పరిశీలించిన కలెక్టర్, జిల్లాలో ప్రతి అర్హుడూ ఎటువంటి ఇబ్బంది లేకుండా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం అని తెలిపారు. దివ్యాంగులు, వృద్ధుల కోసం వీల్‌చైర్లు, త్రాగునీరు, టెంట్లు, విశ్రాంతి సదుపాయాలు వంటి అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించామని వివరించారు.

ప్రజలు అందరూ తప్పకుండా గ్రామపంచాయతీ ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సుశీల్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగుల ఆత్మవిశ్వాసం ప్రతిభ ఆదర్శనీయం

విశాలాంధ్ర ప్రతినిధి-మంచిర్యాల జిల్లా: అంతర్జాతీయ దివ్యాం గుల దినోత్సవం సంద ర్భంగా గురువారం మందమర్రి మనోవికాస్ స్కూల్ విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మందమర్రి ఏరియా జీఎం ఎన్.రాధాకృష్ణ, ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్.శ్రీవాణి రాధాకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని దివ్యాంగుల పిల్లలతో ఈరోజు ఇక్కడ జరుపుకో వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంతో ఓపికతో ఎంతో శ్రమకు ఓర్చి ఇలాంటి పిల్లలకు చదువు చెప్పడం, కొన్ని పనులలో నేర్పరులనుగా చేయడం, ఇక్కడ వారికి శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు, ఆయాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. దివ్యాంగులైన పిల్లల్లో అద్భుతమైన శక్తి దాగి ఉంటుంది. వారిని గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిదీ అని సూచించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆటలపోటీలలో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సీవీ రమణ, డీజీఎం (పర్సనల్) సీహెచ్ అశోక్, సీనియర్ పీఓ శంకర్, టి.సురేఖ, (మనోవికాస్ స్పెషల్ స్కూల్ మందమర్రి ఇంచార్జ్), టి.రాజలింగు, (పేరెంట్స్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మందమర్రి), తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధీనస్థితిలో పెన్షనర్లు

విశాలాంధ్ర- కోదాడ: విశ్రాంత ఉద్యోగులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని జాతీయ పెన్షనర్ల సంఘ సెక్రటరీ జనరల్ సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య ఆధ్వర్యంలో గురువారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. 2025 మార్చి పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం దొడ్డి దారిన పెన్షన్ రూల్స్‌ను సవరిస్తూ పెన్షనర్లపై పూర్తి అధికారం ప్రభుత్వాలు తీసుకునే విధంగా చట్టాన్ని తీసుకువచ్చిందని, దీనిని వ్యతిరేకిస్తూ జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగులు తీసుకున్న నిర్ణయం మేరకే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిందని కానీ రాష్ట్రంలో పెన్షనర్ల పరిస్థితి దీనంగా మారిందన్నారు. విశ్రాంత ఉద్యోగులందరికీ ప్రభుత్వం ఉచిత నగదు రహిత వైద్య సేవలు అందించాలన్నారు. రిటైర్ ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. సభ్యులందరికీ సంక్షేమం సమస్యల పరిష్కారం కొరకు జాతీయ పెన్షనర్ల సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కోదాడ యూనిట్ సంఘ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేళ్ల సీతారామయ్య, కోదాడ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, రాజేంద్ర బాబు, లింగన్న, ప్రభాకర్, పొట్ట జగన్మోహన్,జానయ్య, రఘువర ప్రసాద్, విద్యాసాగర్, భ్రమరాంబా, శోభ, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మొదటి విడత పోలింగ్

విశాలాంధ్ర బ్యూరో-ఖమ్మం: జిల్లాలో జరుగుతున్న తొలి విడత పంచాయతీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఓటర్లు ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారని పేర్కొన్నారు. ఒంటి గంట వరకు వచ్చి క్యూలైన్‌లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు ఎన్నికల అధికారులు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగ కుండా పట్టిష్టమైన బందోబస్త్‌తో పోలీస్ అధికారులు పర్యవేక్షించారని అన్నారు. ఓట్ల లెక్కింపు పక్రియ సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిం దని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎక్కువ మందిని ఉండకుండా చర్యలు తీసుకున్నారు. ప్రశాంతంగా వున్న గ్రామాల్లో సమస్య సృష్టించే వ్యక్తులను ముందుస్తుగానే 6వేల మందికి పైగా బైండోవర్ చేసినట్లు తెలిపారు.

వార్షిక రక్షణ పక్షోత్సవాలు

విశాలాంధ్ర ప్రతినిధి-పెద్దపల్లి, సింగరేణి: గురువారం అర్జీ వన్ లోని జీడికే 11వ గనిలో సింగ రేణి స్థాయి 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సాయిబాబు జీఎం (సేఫ్టీ) కార్పొరేట్, తనిఖీ కన్వీనర్ సైదులు, జీఎం ఎన్విరాన్మెంట్ కార్పొ రేట్)అర్జీ 1 జీయం లలిత్ కుమార్, ఏఐటీయూసీ డిప్యూటి జనరల్ సెక్రటరి మడ్డి ఎల్లయ్య హాజరై రక్షణ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్షణలో ముందుకు సాగుతూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అనంతరం సేఫ్టీ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి రక్షణ చర్యల గురించి చర్చించారు. గనిలోపల రక్షణ చర్యలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ మధుసూదన్, ఎస్ ఓటు జియం చంద్రశేఖర్, ఏజంట్ చిలుక శ్రీనివాస్, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పోలింగ్



విశాలాంధ్ర ప్రతినిధి - రంగారెడ్డి: మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. గురువారం మొదటి విడుతలో రంగారెడ్డి జిల్లాలో 7 మండలాలో ఎన్నికలు నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరి చూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీ చేయు సర్పంచి, వార్డు సభ్యుల జాబితాను పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంట లోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఒంటి గంట తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రం గేటు లోపలికి అనుమతించకూడదనీ కలెక్టర్ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులను ఆదేశించారు.

సంపాదకీయం

పార్లమెంటులో సివంగులు

జనాభాలో 50శాతం ఉన్న మహిళలకు పార్లమెంటులోనూ, రాష్ట్రాల చట్ట సభల్లోనూ వారి జనాభాకు తగ్గ ప్రాతినిధ్యం లేకపోవచ్చు. ప్రస్తుత లోక్‌సభలో వివిధ పార్టీలకు చెందిన మహిళా ఎంపీలు 74 మంది ఉన్నారు. అంటే 14 శాతం మాత్రమే. చట్టసభల్లో మహిళలకు 33 శాతం సీట్లు రిజర్వు చేస్తూ చట్టమైతే చేశారు. అది ఎప్పుడు అమలులోకి వస్తుందో స్పష్టంగా తెలియదు. కానీ ప్రస్తుత పార్లమెంటు శీతాకాల సమావేశాలలో వందేమాతరం, ప్రత్యేక, సునిశిత ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) పై జరుగుతున్న చర్చలో మాత్రం మహిళా ఎంపీలు తమ సత్తా చూపిస్తున్నారు. కొంచెం ఆలంకారికంగా చెప్పాలంటే సివంగుల్లా ప్రవర్తిస్తున్నారు. సివంగి అంటే చిరుత పులి. ఈ మాట స్త్రీ పురుషులిద్దరికీ వర్తిస్తుంది. కానీ వాడుకలో మాత్రం ఆడ చిరుత పులులే అనుకుంటున్నారు. పార్లమెంటులో గట్టిగా గొంతు వినిపించిన వారిలో అధికార పక్షానికి చెందిన వారు ఉన్నారు. సంఖ్యా పరంగా చూస్తే ప్రభుత్వాన్ని నిలదీసిన మహిళలే అధిక సంఖ్యలో ఉన్నారు. అధికార పక్షం తరఫున కంగనా రణావత్ గొంతు కొంచెం ఎక్కువ వినిపించింది. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మీద ఆమె దుమ్మెత్తి పోశారు. కాని ఆమె అప్రస్తుత ప్రసంగంపై తీవ్ర విమర్శలు ఎదురైనాయి. నిండు సభలో క్షమాపణలు చెప్పక తప్పలేదు. ఆమె నవ్వుల పాలు కావడం ఇదే మొదటి సారి కాదు. ప్రియాంక గాంధీ ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. ఆమె మాటలో సూటిదనం ఉంది. హావభావాలు అద్భుతంగా ఉన్నాయి. నవ్వు ముఖంతోనే అధికార పక్షంపై వాడి వేడి విమర్శలు చేశారు. ఆమె ముఖంలో ఆగ్రహం ఎక్కడా కనిపించలేదు. ఇక్రా హసన్ చౌధరి అయితే అధికార పక్షం దుమ్ము దులిపేశారు. వందే మాతరం గీతంలో కొన్ని చరణాలు తొలగించడాన్ని హఠాత్తుగా మోదీ వివాదాస్పదం చేశారు. ఆ నింద కూడా పండిట్ నెహ్రూ మీదే వేశారు. వందే మాతరం మీద పార్లమెంటులో చర్చ మొక్కుబడి వ్యవహారం కాదని అది జాతీయ గేయమే కాక భారత ఆత్మ అని ప్రియాంకా గాంధీ అన్నారు. ఈ గేయం బానిసత్వంలో మగ్గుతున్న భారతీయులను జాగృతం చేసిందని ప్రియాంకా అనడం రేపిన వివాదానికి సమాధానం చెప్పడమే కాదు. వివాదాలతో సహా వందేమాతరం గేయంలో కొన్ని చరణాలు తొలగించడానికి కారణం ఏమిటో, ఆ చరిత్ర ఏమిటో ప్రియాంక విడమర్చి చెప్పారు. ఈ గేయం దేశ వాసులకు ధైర్యం ఇచ్చిందని, నైతిక బలం ఇచ్చిందని ప్రియాంక గాంధీ అన్నారు. వందేమాతరం పేరెత్తితేనే దేశవాసుల హృదయాల్లో దేశభక్తి పొంగి పొర్లుతుందని అన్నారు. ఈ గేయం దేశవాసుల ఆత్మ అని ఆమె చెప్పారు. కానీ మనం స్వాతంత్ర్యం సంపాదించి 75 ఏళ్లు పూర్తి అయిన తరవాత ప్రత్యేకంగా చర్చించ వలసిన అగత్యం ఏమిటి అని ఆమె ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు ఆమే సమాధానం చెప్పారు. మొదటి కారణం బెంగాల్‌లో శాసనసభ ఎన్నికలు జరగనుండడం. రెండు దేశ స్వాతంత్ర్యం కోసం సకలమూ అర్పించినవారిని తూలనాడడం అని ఆమె అన్నారు. ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే వందేమాతరం మీద చర్చ కోసం అధికార పక్షం నిర్ణయించిందని ప్రియాంక కుండ బద్దలు కొట్టేశారు. ప్రస్తుత సమస్యలకు ప్రభుత్వం దగ్గర ఏ సమాధానమూ లేదు కనక గతంలోని అంశాలను తవ్వి తీస్తోందని ప్రభుత్వ వైఖరి ఏమిటో ప్రియాంక విప్పి చెప్పారు. ప్రియాంకా గాంధీ ప్రసంగం అంతా ఈ సమయంలో వందేమాతరంపై చర్చ అనడంలో ఆంతర్యాన్ని బట్ట బయలు చేశారు. ప్రియాంక గాంధీ మాట తీరు ఆమె ఎంత త్వరగా రాజకీయ పరిణతి సాధిస్తున్నారో తెలియజెప్తోంది.

సమాజ్ వాదీ పార్టీ సభ్యురాలు ఇక్రా హసన్ అయితే విద్వేష రాజకీయాల గుట్టు విప్పేశారు. ఈ దేశంలో ఉన్న ముస్లింలు పాకిస్థాన్ వెళ్లిపోవడానికి ఇష్టపడని వారేనని, ఇతర మతాలవారు ఎంతటి భారతీయులో ముస్లింలూ అంతేనని చెప్పారు. దేశ విభజన సమయంలో జిన్నా చెప్పినట్టు పాకిస్థాన్‌కు ఎందుకు వెళ్లలేదో ఆమె స్ఫూర్తిదాయకంగా వివరించారు. ఈ దేశంలో ఉండిపోయిన ముస్లింలు ఇక్కడే ఉండాలన్న బలమైన కోరికతో పాకిస్థాన్ వెళ్ల లేదని ఇక్రా హసన్ వివరించారు. వందేమాతరం గేయంలోని కొన్నిచరణాలను తొలగించడంలో రవీంద్రనాథ్ ఠాగోర్, సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్ లాంటి వారి పాత్ర కూడా ఉందని, అలాంటప్పుడు వారి పోరాట పటిమను, త్యాగ నిరతిని ఇప్పుడు ప్రశ్నిస్తామా అని ఆమె నిలదీశారు. వందేమాతరంలోని కొన్ని చరణాలను తొలగించడం దేశ సమైక్యతను కాపాడడానికే అన్న వాస్తవాన్ని విస్మరిస్తున్న వారికి ఇక్రా గట్టి సమాధానమే ఇచ్చారు. రవీంద్ర శుక్లా ఉత్తరప్రదేశ్‌లో మంత్రిగా ఉన్నప్పుడు పాఠశాలల్లో వందేమాతరం గేయం ఆలపించడాన్ని అనివార్యం చేశారు. సరిగ్గా అదే సమయంలో లక్నోలో పర్యటిస్తున్న బీజేపీ నాయకుడు వందేమాతరం గేయాలాపనను తప్పని సరి చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారని ఇక్రా గుర్తు చేశారు. ఆ తరవాత ఆ మంత్రిని మంత్రివర్గంలోంచి తొలగించారు. దీన్నిబట్టి మునుపటి బీజేపీ నాయకుల వైఖరి ఏమిటో ఇక్రా బట్టబయలు చేశారు. వందేమాతరం గేయంలో "సుజలాం సుఫలాం" అన్న మాటల అర్థాన్ని వివరించిన ఇక్రా విద్వేష రాజకీయాల గుట్టు విప్పారు. యమునా నది, గంగానది జలాలు ఎందుకంత కలుషితమై నాయని ప్రశ్నించారు. గంగా నది ప్రక్షాళన కోసం కేటాయించిన వందల, వేల కోట్ల రూపాయలు ఏ గంగలో కలిశాయో ఆలోచించే వారికి ఇక్రా లేవనెత్తిన అంశం ఉద్దేశం ఏమిటో అర్థం అవుతుంది. వందేమాతరం గేయంలో కొన్ని చరణాలు తొలగించారని నానా యాగీ చేస్తున్న వారిలో వందేమాతరం గేయాన్ని ఎంత మంది బీజేపీ నాయకులు పాడగలరో మహువా మొయిత్రా చెప్పారు. టీవీ చర్చల సందర్భంగా వందేమాతరం పాడలేని కొందరు బీజేపీ నాయకుల పేర్లు కూడా మొయిత్రా ఎత్తి చూపారు. వందేమాతరం గేయాన్ని బంకించంద్ర చటర్జీనే ఆనంద్ మఠ్ నవలలో చేర్చినప్పుడు అదనంగా కొన్ని చరణాలు చేశారని మొయిత్రా చరిత్రను తవ్వి పోశారు. వందేమాతరం గేయాన్ని బంకించంద్ర చటర్జీ దేశవాసులందరినీ ఉద్దేశించి రాయలేదు. అది అప్పుడు బెంగాల్‌లో ఉన్న ఏడు కోట్ల మందినే ఆ గేయంలో ప్రస్తావించారు. కనిమోళి, సుప్రియా సూలే, శతాబ్ది రాయ్, ప్రియాంక చతుర్వేది వందేమాతరంపై చర్చ సందర్భంగా చేసిన ప్రసంగాలు ఎంతో స్ఫూర్తిదాయకంగానే కాక వాస్తవాలు బయట పెట్టాయి. పార్లమెంటులో ఉన్న మహిళల సంఖ్యే తక్కువ. కానీ వారిలో, ముఖ్యంగా ప్రతిపక్షాలకు చెందిన వారిలో హేతుబద్ధంగా, సూటిగా, గుండెల్లో గుచ్చుకునేలా మాట్లాడే వారికి కొరత ఏమీ లేదు.

నేను మనిషినే

నేను మీలాంటి మనిషినే. నాకు కాళ్లు, చేతులు లాంటి అన్ని అవయవాలున్నాయి. నాకు బుర్ర ఉంది. ఇతరులను విమర్శించడానికి, తిట్టడానికి మీలాగ నోరుంది. అటువంటి నన్ను పట్టుకుని నువ్వు మనిషివా, పశువ్వా అంటారేంటి. పశువుల కున్నట్లు నాలుగు కాళ్లు లేవు మీలాగ రెండు కాళ్లే ఉన్నాయి. కాస్త ఒళ్లు దగ్గర పెట్టుకుని జాగ్రత్తగా మాట్లాడాలి. ఏంటి బావ ఈ రోజు ఎవరినో దులిపేస్తున్నావు. అవునయ్యా ఆరడుగుల ఎత్తు మూడడుగుల ఛాతీతో బ్రహ్మానాయుడు పర్సనాలిటీతో ఉన్న నన్ను పట్టుకుని మనిషివేనా అంటాడా. వాడికి కళ్లు కనిపించవా. ఆగవయ్యా బావ కొంచెం శాంతించు. అసలేం జరిగిందో చెప్పవయ్యా. ఏం జరిగింది ఏంలేదు. నేను ఎవరినో పట్టుకుని వయసు మార్పు చేసుకుని పెన్షన్ తీసుకున్నాను. అసలు ఈ పెన్షన్లు ఎవరడిగారు. మన పిల్లల చదువు, మన ఆరోగ్యం గురించి ఆలోచించకుండా ఈ పెన్షన్ల గొడవేమిటి. పది ఎరాల రైతుకు పెన్షనుంది. నెలకు లక్షలు సంపాదించే వ్యాపారవేత్తకు పెన్షనుంది. అసలు నీవే కనబడ్డావా వీళ్లకు. అసలు మంత్రులు, అధికారులు, ఉద్యోగుల అవినీతి కనబడదా. నేను తప్పు చేశాననే అధికారి తప్పుచేయలేదా! అసలు అవినీతి అరికట్టలేని ప్రభుత్వానికి నేనే కనబడ్డానా. అబ్బా యిక ఆపవయ్యా. నీ ఆరోపణలన్నీ కరెక్టే. కాని ఎవరో తప్పు చేశారని మనము చేయకూడదు కదా. అలా అనుకుని నీతిగా బతికే వాడి దగ్గర సంపద లేదు. సంపద లేనివాడికి ప్రస్తుత సమాజంలో విలువ లేదుకదా అసలు వారిని మనిషిగా కూడా చూడటం లేదు.

అది సరేనయ్యా నేను మనిషినే అన్నావు కాదనను. నా దృష్టిలో మనుషులు నాలుగు రకాలు. తాను తన కుటుంబం తప్ప ఎవరి గురించి ఆలోచించడు. ఎవరిని మోసం చేయడానికి వెనుకాడడు. ఆయన నేను మనిషినే అంటాడు. రెండో రకం తన ఉద్యోగం లేక తన వ్యాపారంతో మనుగడ. ఎవరికి ఉపకారం చేయలేదు. అపకారం అసలు చేయలేదు. మూడోరకం మనిషి తన బతుకు తానే బతుకుతూ ఇతరులకు తాను చేయగలిగిన సహాయం చేయడానికి ప్రయత్నిస్తాడు. ఇక నాలుగో రకం మనిషి తన ఇల్లు, తన సంపాదన అన్ని వదిలేసి చివరకు తన ఆరోగ్యం కూడా లెక్క చేయకుండా తను మానసికంగా శారీరకంగా తన గురించి తానే మరచి సమాజం కోసం ఆహుతవుతాడు ఆయన మనిషే. ఇప్పుడు చెప్పు నువు ఏ తరగతికి చెందుతావో. ఒక సుందరయ్య, ఒక వావిలాల, ఒక మానికొండ, ఒక బోసు లాంటి వారు శారీరకంగా మానసికంగా తమను తాము సమాజం కోసం అర్పించారు. అందుకే నిన్ను మనిషిని కాదనను గాని ఇతరులతో పోల్చుకుని ఏ రకం మనిషో మనకు మనం సమాధానం చెప్పుకోవాలి.

ప్రతిరోజు మనం పత్రికలలో చూస్తున్నాం. ప్రజల సొమ్ము స్వాహా చేయడంలో ఒకరిని మించి మరొకరి చరిత్ర, ప్రభుత్వాలు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ప్రజాధనం ఖర్చు చేస్తున్నాయి. అందినకాడికి ప్రజల సొమ్ము స్వాహా చేస్తూ పెద్ద మనుషులుగా, తాము ప్రజలకు సేవ చేయడానికే భగవంతుడు ఈ మానవ జన్మ ఇచ్చినట్లు ఉపన్యాసాలు. ఎవరిని నువు మనిషివి కాదనలేం, కాకపోతే ఎవరికి వారు తమ గుండెపై చేయి వేసుకుని తాము ఏం చేస్తున్నామని ప్రశ్నించుకుంటే తెలుస్తుంది. అసలు విషయమేమిటంటే ప్రశ్నించుకోనవసరం లేదు బావ. తెలిసి చేసే తప్పులకు ప్రశ్నించుకోవడం దేనికి. ప్రతి రాజకీయ నాయకుడు తాము ప్రజల సమస్యలు పరిష్కరించి ప్రజలను ఉద్ధరించడానికే రాజకీయాల్లోకి వచ్చామని చెబుతాడు. పైగా ప్రజల సొమ్ము వెనక ముందు ఆలోచించకుండా కాజేసే వారే ఎక్కువగా మాట్లాడతారు.

కాని బావ మనిషన్న వాడు ఒక్క విషయం ఆలోచించాలి. ఈ సమాజంలో ఒంటరిగా బతకలేమని తెలుసు. ప్రతి మనిషి మనుగడకు కావలసినవి వివిధ వృత్తుల వారు తయారు చేస్తారని తెలుసు. తాను ధరించే బట్టలు, చెప్పులు, గృహోపకరణాలు ఎంతోమంది వివిధ వృత్తులలో తయారుచేస్తారని తెలుసు. వారందరు లేకపోతే సమాజం లేదని తెలుసు. కాని అన్ని తెలిసి అందరిని మోసం చేసి సంపాదించి లక్షల కోట్లు స్విస్ బ్యాంకులలో దాచుకోవడం ఎవరి కోసమో ఆలోచించడు. అయినా అటువంటి వారు సమాజంలో పెద్ద మనుషులగా చెలామణి అవుతూ అందరికి నీతులు చెబుతున్నారు. ఇప్పుడు చెప్పు వారిని కూడా పెద్ద మనుషులందామా లేక గతంలో సినిమాలోని వాహిని వారి పెద్ద మనుషులందామా. ఇంతకు ఈ సోదంతా ఎందుకంటే నువు నేనూ మనిషినే అనడం తప్పుకాదని చెప్పడానికి. పరకామణి దొంగతనాన్ని జగన్ సమర్థిస్తున్నాడని చంద్రబాబు అంటే టీడీపీ ప్రభుత్వం నిండా దొంగలే ఉన్నారని జగన్ అంటాడు. ఇద్దరి మాటల ద్వారా మన కర్థమయ్యేదేమిటంటే ఒకర్ని మించి ఒకరు అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రజల సొమ్ము దోచుకుంటున్నారని. మరి అంతటి పెద్ద మనుషుల్ని మనుషులు కాదనలేం. అలాంటప్పుడు ఏదో కక్కుర్తి పడి నాల్గువేల పెన్షను కోసం తప్పుచేసిన నిన్ను మనిషివి కాదని ఎలా అన్నారో నాకర్థం కాదు. ఏది ఏమైనా ప్రతి మనిషి ఇతరులతో పోల్చుకోకుండా సాధ్యమైనంత వరకు మంచి మనిషిగా మనుగడ సాగించడానికి ప్రయత్నించాలి.

సెల్: 9885569394

అనారోగ్యమే కాదు... చికిత్స ఖర్చులూ కూలదోస్తున్నాయి!

డాక్టర్ రామయ్య ఇటుమల

దేశాలు ఎంతటి విజన్లు ప్రకటించినా... 2030, 2047, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు ఎంత గొప్పగా వినిపించినా... ప్రజల ఆరోగ్యం బాగోలేకపోతే ఆ కలలు కాగితం మీద మాటలుగానే మిగిలిపోతాయి. అయితే నేడు ఆసుపత్రి బిల్లుల భయంతో చికిత్సే వాయిదా వేస్తున్న పరిస్థితిని అనేక దేశాల ప్రజలు ఎదుర్కొంటున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) చెబుతున్న గణాంకాల ప్రకారం కోట్లాది మంది కనిష్ఠ ఆరోగ్య సేవలకు దూరంగా, బిలియన్ల మంది చికిత్స కోసం అప్పుల బారిన, లక్షల కుటుంబాలు పేదరికంలోకి జారిపోతున్నాయి. భారత్ కూడా దీనికి మినహాయింపు కాదు. ఆయుష్మాన్ భారత్, జాతీయ ఆరోగ్య మిషన్, సీజీహెచ్ఎస్, జనఔషధి, ఈఎస్ఐ లాంటి ముఖ్య పథకాలు ఉన్నప్పటికీ, మొత్తం ఆరోగ్య ఖర్చుల్లో దాదాపు 60% ప్రజలే భరించాల్సి వస్తోంది. జీవితాన్ని రక్షించే వైద్యం... ప్రజల్ని అప్పుల బాట పట్టిస్తే అది వ్యవస్థ వైఫల్యం కాదా? అందుకే యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే మనకు ఇచ్చే పిలుపు చాలా స్పష్టం: ఆరోగ్యం భారంగా కాకూడదు...ఆరోగ్యం అందరి హక్కు.

ఏ దేశ అభివృద్ధికైనా ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుంది. భారతదేశం 'విక్షిత్ భారత్ 2047' నుంచి ప్రపంచ దేశాల దార్శనికత సాధనకు ఆరోగ్యకరమైన జనాభా తప్పనిసరి. సౌదీ అరేబియా విజన్ 2030, ఈజిప్ట్ విజన్ 2030, అమెరికా-యూరప్ దార్శనికతలు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు... ఒకే విషయాన్ని చెబుతున్నాయి. ప్రజల ఆరోగ్యం బలంగా ఉంటేగానీ లక్ష్యాల సాధన, దేశం బలోపేతం కాదు. కానీ ఇది ప్రశ్నార్థకంగానే మిగిలిపోయింది. ఆరోగ్య వ్యవస్థలు సరైన సదుపాయాలు అందిస్తున్నాయా? పౌరులకు పూర్తి ఆరోగ్య కవరేజీ కలుగుతోందా? చికిత్స ఖర్చులు ప్రభుత్వం లేదా బీమా ద్వారా నెరవేరుతున్నాయా? లేక ప్రజలే తమ జేబులోంచి భారీగా ఖర్చు చేస్తున్నారా? ఈ ప్రశ్నలే ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలకు అసలు పరీక్ష.

డిసెంబర్ 12 న జరుపుకునే సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ దినోత్సవం 2012 లో ఐక్యరాజ్య సమితి తీసుకున్న చరిత్రాత్మక తీర్మానాన్ని గుర్తు చేస్తుంది. ఆరోగ్యం అనేది ప్రతి వ్యక్తి మానవ హక్కు, దానిని దేశాలు ప్రాధాన్యతగా చూడాలని ఐక్యరాజ్య సమితి సాధారణ సభ(యూఎన్‌జీఏ) స్పష్టం చేసింది. 2014 లో సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ కూటమి ఈ దినాన్ని

అంతర్జాతీయ దినోత్సవంగా ప్రకటించగా, 2017 లో ఐక్యరాజ్యసమితి దీనిని అధికారిక అంతర్జాతీయ దినోత్సవంగా గుర్తించింది. యూనివర్సల్ హెల్త్ కవరేజ్ అంటే ప్రజలు ఆర్థిక కష్టాల్లో పడకుండా అవసరమైన చికిత్స పొందే హక్కు. 2025 థీమ్ "భరించలేని ఆరోగ్య ఖర్చులు? మనం దానితో విసిగిపోయాము!" ఇది ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న చికిత్స ఖర్చుల భారాన్ని నాయకులు గమనించాలని పిలుపునిస్తోంది.

డబ్ల్యూహెచ్‌ఓ ప్రకారం, 2030 నాటికి యూనివర్సల్ హెల్త్ కవరేజ్ సాధించడానికి ప్రపంచం సరైన దిశలో పయనించడం లేదు. 2015 నుంచి ఆరోగ్య సేవల కవరేజ్ వృద్ధి మందగించింది, కానీ ప్రజలు జేబులోంచి ఖర్చు చేసే విపత్తు స్థాయి ఖర్చులు నిరంతరం పెరుగుతున్నాయి. 2000-2021 మధ్య అవసరమైన ఆరోగ్య సేవలు అందని వారి సంఖ్య కేవలం 15% మాత్రమే తగ్గింది. 2021 నాటికి ఇంకా 4.5 బిలియన్ల మంది అవసరమైన ఆరోగ్య సేవలు పూర్తిగా పొందలేకపోతున్నారు. ఇంకా పెద్ద ప్రమాదం-2 బిలియన్ల మంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, వారిలో 1 బిలియన్ మంది విపత్తు స్థాయి ఆరోగ్య ఖర్చులతో ఇబ్బంది పడుతున్నారు. అలాగే 344 మిలియన్ మంది ఆరోగ్య ఖర్చుల వల్ల తీవ్ర పేదరికంలోకి దిగజారిపోతున్నారు.

భారతదేశంలో పరిస్థితి: భారతదేశం ఆయుష్మాన్ భారత్, జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం), జనఔషధి, ఈఎస్ఐ వంటి కార్యక్రమాల ద్వారా సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ దిశగా అడుగులు వేస్తోంది. ఆయుష్మాన్ భారత్ ద్వారా కుటుంబాలకు రూ.5 లక్షల వరకు చికిత్స భద్రత, ఎన్‌హెచ్‌ఎం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక సేవలు, పీఎంబీజేపీ ద్వారా తక్కువ ధరలో నాణ్యమైన మందులు, ఈఎస్ఐ ద్వారా కార్మికులకు పూర్తి వైద్య రక్షణ-ఇవి అన్ని ముఖ్యమైన ప్రయత్నాలే. అయినప్పటికీ, స్విస్ రీ తాజా నివేదిక భారతీయ కుటుంబాలపై పెరుగుతున్న ఆరోగ్య భారం స్పష్టంగా చూపిస్తోంది... 2017-2024 మధ్య ఆసియాలో అవుట్-ఆఫ్-పాకెట్ ఖర్చులు అత్యధికంగా పెరిగిన దేశం భారత్. దేశ మొత్తం ఆరోగ్య వ్యయంలో దాదాపు 60% ఖర్చు ప్రజల జేబుల్లో నుంచే భరిస్తున్నారు, ఇది ప్రాంతీయ సగటుతో పోలిస్తే చాలా ఎక్కువ. వైద్య ఖర్చుల్లో కేవలం 33% మాత్రమే బీమా కవరేజ్‌లో ఉండగా, మిగతా మూడవ వంతు ప్రజలే భరించాలి. దీర్ఘకాలిక రోగాలు, క్లిష్ట చికిత్సలు ఈ భారాన్ని మరింత పెంచుతున్నాయి. బీమా కొనాలనే ఆసక్తి ఉన్నా, అధిక ప్రీమియాలు, అవగాహన లోపం, ప్రయోజనాలపై అనిశ్చితి-ఇవి అసలు బీమా వినియోగాన్ని తగ్గిస్తున్నాయి.

ముందున్న మార్గం: ప్రపంచవ్యాప్తంగా డబ్ల్యూహెచ్‌ఓ సార్వత్రిక ఆరోగ్య కవరేజ్‌ను బలోపేతం చేయడానికి దేశాలతో కలిసి పనిచేస్తోంది. ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు బలపడాలి. డబ్ల్యూహెచ్‌ఓ ప్రకారం తక్కువ, మధ్య ఆదాయ దేశాలు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ విధానాన్ని బలోపేతం చేస్తే 2030 నాటికి 60 మిలియన్ల ప్రాణాలు కాపాడటంతో పాటు, సగటు ఆయుర్దాయం 3.7 సంవత్సరాలు పెరుగుతుంది. ఇది ఆరోగ్య సమానత్వానికి, దేశ అభివృద్ధికి, కుటుంబ సంక్షేమానికి బలమైన పునాది. వివిధ పథకాలు ఉన్నప్పటికీ భారతీయ జనాభా భరించలేని ఆరోగ్య ఖర్చుల వల్ల పేదరికంలోకి జారిపోతోంది. జేబులో నుంచి ఖర్చు చేసే మొత్తాన్ని తగ్గించడం ప్రభుత్వాల ముఖ్య బాధ్యత కావాలి. బీమా అందుబాటులోకి రావాలి, ఆరోగ్య సేవల నాణ్యత-లభ్యత బలపడాలి. లేకపోతే సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ ఒక కలగా మిగిలిపోతుంది. కాబట్టి మనమందరం కలసి చెప్పాల్సింది ఒక్కటే "మనం భరించలేని ఆరోగ్య ఖర్చులతో విసిగిపోయాము! అందుకే నినాదం స్పష్టంగా ఉండాలి... అందరినీ కవర్ చేయండి... వ్యవస్థను సరిచేయండి... ఎందుకంటే- ఆరోగ్యం హక్కు- అదృష్టం కాదు.

ప్రొఫెసర్, హెల్త్ మేనేజ్మెంట్ & పాలసీ,
అపోలో యూనివర్సిటీ, చిత్తూరు

ఒంగోలు నుంచి యుఎన్‌కు ఎదిగిన తొలి తెలుగు జర్నలిస్టు

డా॥ కొప్పరపు నారాయణమూర్తి

కొండపి చంచయ్య (డిసెంబర్ 1915-జులై 1996) అనే పేరు ఒకప్పుడు ఒంగోలులో ఒక సంచలనం. ఒక ఒంగోలు పౌరుడు అంతర్జాతీయ స్థాయి సంస్థ (ఐక్యరాజ్య సమితి) కు ఎదగటం ఆనాటి ఒంగోలు ప్రజలను సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తిందంటే ఎంత మాత్రం ఆశ్చర్యం కాదు. జవహర్‌లాల్ నెహ్రూకు అత్యంత సన్నిహితుడిగా ప్రసిద్ధికెక్కిన ఈయన తెలుగు, ఆంగ్లాలలో అనర్గళంగా ప్రసంగించేవారు, రాసేవారు. ఒకానొక సమయంలో నెహ్రూ వీరిని ఒంగోలు పార్లమెంట్ నియోజక వర్గం నుంచి పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేయమని అడిగారు. ఈయన రాజకీయాలు, ఎన్నికలు వంటివి తనమనస్తత్వానికి పడవని సున్నితంగా తిరస్కరించారు. అది వారి సంస్కారం. కొండపి చంచయ్య గొప్ప రచయిత, జర్నలిస్ట్, బహు గ్రంథకర్త. 'ఇండియా క్వార్టర్లీ' అనే ఆంగ్ల పత్రిక (ఆంగ్ల జర్నల్)కు ఆయన అసిస్టెంట్ ఎడిటర్‌గా తన ఉద్యోగ ప్రస్తానం ప్రారంభించారు. ఈ జర్నల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ అఫైర్స్ సంస్థ అనుబంధ ముద్రణ. కోటంరాజు రామారావు (నాటి నెహ్రూ స్థాపితమైన, ఆయన మానస పుత్రికైన నేషనల్ హెరాల్డ్ తొలి తెలుగు ఎడిటర్), ఎం.చలపతి రావు, దాసు కృష్ణమూర్తి వంటి నాటి తెలుగు ప్రముఖ జర్నలిస్టుల కోవలోని వారే కొండపి చంచయ్య. వీరంతా సమకాలీకులేగాక జవహర్‌లాల్ నెహ్రూ సన్నిహిత బృందంలో సభ్యులు. కోటంరాజు రామారావు లాగానే కొండపి చంచయ్య కూడా ఐక్యరాజ్యసమితి అనేక సంస్థలలో సభ్యుడిగా ఉండి అనేక దేశాలు పర్యటించారు.



కొండపి చంచయ్య డిసెంబర్ 12, 1915లో జన్మించారు. వీరి తండ్రిపేరు కొండపి వేంకట సుబ్బారావు. తల్లిపేరు రాధమ్మ. ఆయన బాల్యం, విద్యాభ్యాసం ఒంగోలులోనే జరిగాయి. ఒంగోలులో ప్రస్తుతం ఉన్న సెంట్రల్ కేఫ్ హోటల్ సందు మూల మీద వారి ఇల్లు ఉండేది. ఆయన ప్రాథమిక విద్య ఒంగోలులోని తోపులోబడిలో చదివారు. ఆ తరువాత ఎనిమిదవ తరగతి వరకూ విద్యాభ్యాసం పీవీఆర్ మునిసిపల్ స్కూల్లో సాగింది. అప్పట్లో ఈ పాఠశాల తాటాకు పాకలలో ఉండేది. ప్రస్తుతం భవనంలా కనిపించే పాఠశాల 1925లో పిశుపాటి వెంకట రంగయ్య కోర్టు సెంటర్లో స్థలం కొని కట్టించింది. కానీ, పీవీఆర్.స్కూల్ 1898 నుంచే బండ్లమిట్టప్రాంతంలో పని చేస్తుండేది. తొలుత ఇది ప్రాథమిక పాఠశాలగా అయిదవ తరగతి వరకే ఆరంభమై, క్రమంగా మాధ్యమిక పాఠశాలయింది.

వీరు పీవీఆర్ మునిసిపల్ స్కూల్‌లో ఎనిమిదవ తరగతి వరకూ చదివాక, అప్పట్లో ఒంగోలులో ఉన్న ఏకైక మునిసిపల్ స్కూల్‌లో ఎస్ఎస్ఎల్సీ చదివి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులై, పై చదువులకు నెల్లూరు వేంకటగిరి రాజా వారి కాలేజీకు వెళ్లారు. అక్కడ ఎఫ్ఏ పూర్తి చేసుకొని గుంటూరు ఏసీ కాలేజీలో బీఏ ఆంగ్లలిటరేచర్‌తో పూర్తి చేశారు. ఎంఏ, లా పట్టాలను ప్రెసిడెన్సీ కాలేజ్, మద్రాస్ విశ్వ విద్యాలయం నుంచి అందుకొన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ అఫైర్స్‌లో 'ఇండియాక్వార్టర్లీ' జర్నల్‌కు అసిస్టెంట్ ఎడిటర్‌గా చేరకముందు చంచయ్య అలహాబాద్‌లోని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఉండి విదేశాలలోని భారతీయుల స్థితిగతుల గురించి చక్కని పుస్తకం రాశారు. ఈ పుస్తకంపేరు "ఇండియన్స్ ఓవర్సీస్: 1838-1949'. దీనిని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ వారు 1951లో ముద్రించారు. (ఇది ఇంటర్నెట్లో నేటికీ లభ్యం). కొంతకాలం గోపాలకృష్ణ గోఖలే స్థాపించిన 'భారత్ సేవాసంఘం' (సర్వెంట్స్ అఫ్ ఇండియా)లో పనిచేశారు. ఆ తరువాత సర్తేజ బహదూర్ సప్రూ స్థాపించిన ఇండియా కౌన్సిల్ ఆఫ్ వరల్డ్‌అఫైర్స్‌లో అసిస్టెంట్ సెక్రటరి హోదాలో చేరారు. అదే సంస్థ 'ఇండియా క్వార్టర్లీ' జర్నల్‌కు అసిస్టెంట్‌ఎడిటర్‌గా కూడా వ్యవహరించారు. ఈ కాలంలోనే భారతప్రభుత్వం వారిని అమెరికాలోని యునైటెడ్ నేషన్స్‌లో భారత ప్రతినిధిగా నియమించింది. అలా ఒంగోలువాడైన కొండపి చంచయ్య ఐక్యరాజ్యసమితికి చేరారు. ఆ తరువాత ఐరాస కొరియాకు పంపిన అనేక దేశాల ప్రతినిధి బృందంలో భారత ప్రభుత్వప్రతినిధిగా కొండపి చంచయ్య కూడా వెళ్లారు. ఆయన ఈబృందానికి సలహా దారుగా కూడా పనిచేశారు. 1974జులైలో రిపబ్లిక్ అఫ్ కొరియా వీరికి 'ఆర్డర్ అఫ్ సివిల్ మెరిట్' ప్రదానంచేసింది. ఇది కొరియా ప్రభుత్వం విదేశీయులకిచ్చే అత్యున్నతపురస్కారం. ఈ పురస్కారం అందుకున్న తొలిభారతీయుడు కొండపి చంచయ్యనే.

అలాగే 1952 లో ఐక్యరాజ్య సమితికి భారత ప్రభుత్వం పంపిన ఏడవ ప్రతినిధి బృందానికి కూడా ఈయనే సలహాదారు. ఈ కాలంలోనే వీరు దిల్లీ నుంచి అమెరికాకు నివాసం మార్చారు. అమెరికాలో యునైటెడ్ నేషన్స్‌లో సభ్యుడిగా 12 సంవత్సరాలు ఉన్నారు. ఒక తెలుగువాడు యునైటెడ్ నేషన్స్‌కి వెళ్లిన సంగతి బహుశ ఈ తరం వారికెవ్వరికీ తెలిసి ఉండదు. వీరంతా యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనటం దేశానికి అంతర్జాతీయంగా ఎంతో ప్రయోజనం చేకూర్చింది. భారతదేశానికి చెందిన అనేక సమస్యలను అంతర్జాతీయ సమాజం దృష్టికి తేవటం ఈ బృందం సాధించిన గొప్ప విజయంగా చెప్పవచ్చు. సెల్ఫ్ గవర్నమెంట్ అండ్ టెర్రిటోరియల్ ట్రస్ట్ అనే యునైటెడ్ నేషన్స్ విభాగానికి 1953-55 మధ్య సెక్రటరీ హోదాలో పనిచేశారు. యూనిసెఫ్‌లో 'శిశుసంరక్షణ' పర్యవేక్షణే లక్ష్యంగా దిల్లీలోనూ, కొరియా రాజధాని సియోల్లోనూ, బీరూట్లో ఐరాస ప్రతినిధిగా పనిచేశారు.

కొండపి చంచయ్య కేవలం జర్నలిస్ట్, డిప్లొమాటే కాదు. ఒక గొప్ప పరిశోధకుడు. ఆయన పరిశోధన చేసి రాసిన రెండు పుస్తకాలు నేటికీ అనేక దేశ, విదేశాల పరిశోధకులకు రిఫరెన్సు పుస్తకాలనటం ఎంత మాత్రం అతిశయోక్తి కాదు. ఆసక్తి గలవారు గూగుల్లో ఆ పుస్తకాలను చదవవచ్చు. వాటి ప్రాముఖ్యాన్ని గూగుల్ నుంచి తెలుసుకోవచ్చు. 'ఇండియన్స్ ఓవర్సీస్: 1838-1949', 'అల్లైడ్ వార్ డిప్లమసి అండ్ స్ట్రాటజీ 1940-45' అనే ఈ పుస్తకాలు నాటి ప్రపంచాన్ని మన కళ్ల ముందు సాదృశం చేస్తాయి. ఆయన 'ఇండియన్ ఒపీనియన్ ఆఫ్ ది యునైటెడ్ నేషన్స్ ' అనే పరిశోధనా వ్యాసాన్ని 'ఇంటర్నేషనల్ ఆర్గనైజషన్' అనే జర్నల్‌కు 1951 లో రాశారు. ఇది కూడా ఇంటర్నెట్లో దొరుకుతుంది. పదమూడు పేజీలుండే ఈ వ్యాసం యునైటెడ్ నేషన్స్‌పై నాటి భారత ప్రజల భావాలకు అద్దం పడుతోంది. 'ఇండియన్ ఓవర్సీస్ 1838-1949 పుస్తకం' నాటి బ్రిటీష్ ప్రభుత్వం రెండు శతాబ్దాల పాలనలో ఎంతమంది భారతీయులను ఎక్కడెక్కడికి వలస కార్మికులుగా పంపింది, వారెన్ని అగచాట్లు పడుతూ కానని దేశంలో దుర్భర జీవితం వెళ్లబుచ్చారో చెప్పే తొలిపుస్తకం. డయా స్పోరా పైన తొలి సాధికార పుస్తకం.

'కొండపి చంచయ్య పదవీ విరమణానంతరం కూడా అనేక మేధో చర్చల్లో చురుగ్గా పాల్గొనేవారు. 1975లో ఎమర్జెన్సీ కాలంలో ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా పీయూసీఎల్ అనే ప్రజల ప్రాథమిక హక్కుల కోసం ఏర్పడిన ఒక రాడికల్ సంస్థతో కలిసి పనిచేశారు. ఎమర్జెన్సీ బాధితులకు అండగా నిలవటంలో వివిధ రూపాలలో సేవలందించేవారు. హైదరాబాద్‌లో బషీర్‌బాగ్ (భారతీయ విద్యాభవన్ ఎదురు సందులో) లో ఉండే వీరు 'ఎలైట్' అనే ఒక సామాజిక సంస్థలో అనేక సామాజిక విషయాలపై చర్చలు జరిపేవారు. నాటి డీజీపీ దొర, రాష్ట్ర స్థాయి చీఫ్ సెక్రెటరీ, సెక్రటరీలు, ఎస్ఆర్ శంకరన్ లాంటి అధికారులు చర్చల్లో పాల్గొనే ఎలైట్ వర్గం అది. ఆనాటి ఆ చర్చల్లో పాల్గొన్న పోలీస్, ఐఏఎస్ అధికారులు కొంతమంది నేటికిఉన్నారు. వారు ఆంగ్లం మాట్లాడు తుంటే సమ్మోహితులమై వినటం తప్ప మరేదీ జ్ఞప్తికి వచ్చేది కాదు. అంత అనర్గళంగా ప్రసంగించటం కొండపికే చెల్లింది. 81 సంవత్సరాలు జీవించి ఈ మహామేధావి, రచయిత, పరిశోధకుడు 1996 జులై15న తుది శ్వాస విడిచారు.

(పీవీఆర్ పురపాలక ఉన్నత పాఠశాల శత జయంతి ఉత్సవ కమిటీ అధ్వర్యంలో డిసెంబర్ 12 న కొండపి చంచయ్య వర్ధంతి సంస్మరణ కార్యక్రమం సందర్భంగా)

లోయలోపడిన ట్రక్కు... 22 మంది కూలీల మృతి

ఇటానగర్: అరుణాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. భారత్-చైనా సరిహద్దుల్లో కూలీలతో వెళుతున్న ఓ ట్రక్కు అంజావ్ జిల్లాలో అదుపుతప్పి లోతైన లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 22 మంది మరణించారు. అంజావ్ డిప్యూటీ కమిషనర్ మిల్లో కోజిన్ తెలిపిన వివరాల ప్రకారం... భారత్-చైనా సరిహద్దు వెంబడి ఉన్న హయూలియాంగ్-చగ్లగామ్ రహదారిపై ఈ ఘటన చోటు చేసుకుంది. అసోంలోని టిన్సుకియా జిల్లాకు చెందిన దినసరి కూలీలను తీసుకువెళుతున్న ట్రక్కు మార్గం మధ్యలో అదుపుతప్పి లోతైన లోయలో పడిపోయింది. ప్రమాద సమయంలో ట్రక్కులో 22 మంది కూలీలు ఉన్నారు. వారంతా చనిపోయినట్లు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, సహాయ బృందం హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

గోవా పర్యాటక ప్రదేశాలలో బాణసంచా నిషేధం

పనాజీ: ఉత్తర గోవాలోని అర్పోరా నైట్‌క్లబ్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగి 25 మంది సజీవ దహనం కావడంతో ప్రభుత్వ యంత్రాంగం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పర్యాటక ప్రదేశాల్లో బాణసంచాను, స్పార్కర్ల వాడకాన్ని నిషేధిస్తూ ఉత్తరగోవా జిల్లా యంత్రాంగం ఉత్తర్వులు జారీ చేసింది. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023లో సెక్షన్ 163 కింద పర్యాటక ప్రదేశాల లోపల బాణసంచా, స్పార్కర్లు, పొగ జనరేటర్లు లాంటి అగ్ని. పొగ ఉత్పత్తి చేసే పరికరాలు ఉపయోగించడం, మండించడం వంటి వాటిని నిషేధిస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు సీనియర్ జిల్లా పరిపాలన అధికారి తెలిపారు. నైట్‌క్లబ్‌లు, బార్లు, రెస్టారెంట్లు, హోటళ్లు, అతిథి గృహాలు, రిసార్ట్‌లు, బీచ్ షాక్‌లు, తాత్కాలిక నిర్మాణాలు, ఈవెంట్ వేదికలు, వినోద సంస్థల్లోనూ బాణసంచా వాడకూడదనే నిషేధం వర్తిస్తుంది.

సీఎం మార్పు చర్చకు స్వస్తి: యతీంద్ర

బెంగళూరు: కర్నాటకలో కొనసాగుతున్న సీఎం మార్పు సంక్షోభానికి తెరపడినట్లే కనిపిస్తోంది. మిగిలిన రెండున్నరేళ్లు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగాలని కాంగ్రెస్ అధిష్ఠానం చెప్పినట్లు ఆయన తనయుడు, ఎమ్మెల్సీ యతీంద్ర సిద్ధరామయ్య చెప్పారు. యతీంద్ర గురువారం మీడియాతో మాట్లాడుతూ కర్నాటకలో ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలకు తెరపడినట్లేనని చెప్పారు. మొదటి రెండున్నరేళ్లు సీఎంగా పనిచేసిన సిద్ధరామయ్యను మిగిలిన రెండున్నరేళ్లు కొనసాగడానికి అధిష్ఠానం అంగీకరించిందన్నారు. 'మా నాన్నే సీఎంగా కొనసాగుతారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఇదే విషయం చెప్పింది. నాయకత్వ మార్పు ప్రశ్నే ఉండదు. ఫలితంగా సీఎం మార్పు వివాదానికి తెరపడింది' అని యతీంద్ర పేర్కొన్నారు. గత సోమవారం సీఎం సిద్ధరామయ్య ఇదే అంశంపై మాట్లాడుతూ అధిష్ఠానం ఎలా చెబితే అలా జరుగుతుందని వ్యాఖ్యానించారు. అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానన్నారు. ఇదే విషయంపై తనతో పాటు డీకే శివకుమార్ కూడా అధిష్ఠానం నిర్ణయాన్ని శిరసావహిస్తారన్నారు.

అఫ్ఘాన్‌పై పాక్ దాడులు సరికాదు: భారత్

న్యూఢిల్లీ: అఫ్ఘానిస్థాన్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులకు పాల్పడటాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. చిన్నారులు, మహిళలు, క్రికెటర్లపై దాడులు చేయడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని పేర్కొంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో జరిగిన చర్చలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడుతూ... 'ఐక్యరాజ్య సమితి చార్టర్, అంతర్జాతీయ చట్టాలను భారత్ గౌరవిస్తుంది. అమాయకులైన పౌరుల రక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. చాలాఏళ్లుగా బలహీన పరిస్థితులు ఎదుర్కొంటున్న ప్రజలపై ఇలాంటి దాడులు చేయడం సరికాదు. క్లిష్ట పరిస్థితుల నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్న అఫ్ఘాన్‌కు బహిరంగ బెదిరింపులు, యుద్ధచర్యలు వంటివి అంతర్జాతీయ చట్టాన్ని స్పష్టంగా ఉల్లంఘించడమే. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం' అని అన్నారు. అఫ్ఘానిస్థాన్ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతను తాము సమర్థిస్తున్నామని ఆయన ఉద్ఘాటించారు. అక్కడి భద్రతా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఐఎస్ఐఎల్, అల్‌ఖైదా, లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ వంటి ఉగ్ర సంస్థలు సరిహద్దు ఉగ్రవాదంలో పాల్గొనకుండా చేయాలని పిలుపునిచ్చారు. అఫ్ఘాన్ ప్రభుత్వంతో సంబంధాలు పెంచుకోవడంపై భారత వైఖరిని ఆయన పునరుద్ఘాటించారు.

ఇథనాల్ కలిసిన పెట్రోల్ లాభదాయకం: కేంద్ర మంత్రి గడ్కరీ

న్యూఢిల్లీ: ఇథనాల్ కలిసిన పెట్రోల్ రైతులకు లాభదాయకంగా ఉన్నట్లు కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి గడ్కరీ గురువారం లోక్‌సభలో చెప్పారు. దీనివల్ల సుమారు రూ.1.40 లక్షల కోట్ల విదేశీ మారకం ఆదా అయినట్లు ఆయన తెలిపారు. ఇథనాల్ కలిసిన పెట్రోల్ పట్ల ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కేంద్రమంత్రి గడ్కరీ స్పందించారు. ఇథనాల్ పెట్రోల్‌పై విస్తృతస్థాయిలో పరీక్షలు జరిగినట్లు చెప్పారు. ఇథనాల్ కలిపిన పెట్రోల్ వాడిన కార్లలో ఎటువంటి చెడు ప్రభావం కనిపించలేదని అన్నారు. ఈ-20 పెట్రోల్ వాడకం చాలా ఆరోగ్యకరమైన పరిణామమని, ఇది హరిత మార్పు అని, ఈ పెట్రోల్‌తో చాలా తక్కువ కాలుష్యం ఉంటుందని, దీనివల్ల విదేశీ మారకం కూడా ఎక్కువగా ఆదా అవుతుందని గడ్కరీ తెలిపారు. ఇథనాల్‌ను పెట్రోల్‌లో కలపడం వల్ల ముడి సరుకుల కోసం రైతులకు రూ.40 కోట్లు ఇస్తున్నామని, ఇథనాల్ తయారీ కోసం చెరుకు, మొక్కజొన్న ముడి పదార్థాలు వాడుతున్నట్లు ఆయన తెలిపారు. పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి మాట్లాడుతూ ఇథనాల్ బ్లెండింగ్ ప్రోగ్రామ్ అమలు ద్వారా... గతంలో ముడి ఇంధనం దిగుమతి కోసం అయ్యే ఖర్చును ఇప్పుడు రైతులకు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. దీనితో రైతులు అన్నదాతలే కాకుండా ఊర్జదాతలు కూడా అయినట్లు ఆయన పేర్కొన్నారు. 2014 నుంచి 2025 జులై వరకు చమురు మార్కెటింగ్ కంపెనీలు ఇథనాల్‌ను బ్లెండ్ చేసినట్లు చెప్పారు. ఆ సమయంలో విదేశీ మారక రూపంలో సుమారు రూ.1.40 లక్షల కోట్లు ఆదా అయినట్లు మంత్రి పేర్కొన్నారు.

ఇథనాల్ ప్లాంట్ మాకొద్దు

- రాజస్థాన్ రైతుల డిమాండ్
- ప్లాంట్ వద్ద భారీ ఆందోళనలు-హింస
- బారికేడ్లు, లాఠీలతో అడ్డుకున్న పోలీసులు
- 14 వాహనాలకు నిప్పు: ఇంటర్నెట్ నిలిపివేత
- కాంగ్రెస్ ఎమ్మెల్యే సహా 50 మందికి గాయాలు: ఏడుగురి అరెస్టు
- డిమాండ్లు పరిష్కరించే వరకు పోరు ఆగదు: రైతు సంఘాలు

జైపూర్: రాజస్థాన్ రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. నివురుగప్పిన నిప్పులా ఉన్న వారిలోని ఆగ్రహజ్వాల ఒక్కసారిగా భగ్గుమన్నది. దీంతో యంత్రాంగం ఉలిక్కిపడింది. ఇథనాల్ ప్లాంటు వద్దంటూ అన్నదాతలు చాలా కాలంగా వ్యతిరేకిస్తున్నాగానీ లెక్కచేయకుండా ఆ దిశగా ఏర్పాట్లు జరగడంతో రైతులు ఇథనాల్ ప్లాంట్ వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని భారీ ఆందోళన చేపట్టారు. ప్లాంట్ ప్రహరీ గోడను కూల్చివేశారు. బారికేడ్లు పెట్టి అడ్డుకున్న పోలీసులతో ఘర్షణకు దిగారు. దీంతో ఆందోళన హింసాత్మకంగా మారింది. పోలీసులు లాఠీచార్జి చేశారు. ఆగ్రహించిన నిరసనకారులు జేసీబీ సహా 14 వాహనాలకు ఆందోళనకారులు నిప్పుపెట్టారు. దీంతో పోలీసులు అక్కడి పరిస్థితులను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. ఉద్రిక్తత పెరగకుండా సెక్షన్ 163 విధించారు. ఇంటర్నెట్ నిలిపివేశారు.

రైతు సంఘాల పిలుపుతో మహాపంచాయత్ కోసం హనుమాన్‌ఘర్‌కు రాజస్థాన్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల నుంచి రైతులు వందల సంఖ్యలో తరలివచ్చారు. రైతుల ఆందోళనకు కాంగ్రెస్, సీపీఎం, సీఐటీయూ మద్దతిచ్చాయి. ఈ సందర్భంగా రైతులు టిబ్బి పట్టణంలోకి ఇథనాల్ ప్లాంట్‌కు కదం తొక్కారు. పోలీసులు వారిని అడ్డుకోగా జరిగిన ఘర్షణ-హింసలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభిమన్యు పూనియా సహా 50 మంది గాయపడ్డారు. ఏడుగురు అరెస్టయ్యారు. టిబ్బి పరిధిలోని రతిఖేడా గ్రామం వద్ద ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ 15 నెలలుగా అక్కడి గ్రామాల ప్రజలు, రైతులు ఆందోళనలు చేస్తున్నారు. ఫ్యాక్టరీ ఏర్పాటైతే తమ ప్రాంత పర్యావరణం దెబ్బతింటుందని, సాగు భూములు సారాన్ని కోల్పోతాయని, వ్యవసాయంపై ఆధారపడేవారు జీవనోపాధి కోల్పోతారన్న భయం స్థానికుల్లో ఉంది. ఇంతకుముందు ఆందోళనను అధికారులు అణచివేశారు కానీ ప్రజల్లో ఆగ్రహజ్వాలను చల్లార్చలేకపోయారు. దీంతో మహాపంచాయత్ నేపథ్యంలో రైతులు పోరుబాట పట్టారు.

మహాపంచాయత్‌లో వక్తలు మాట్లాడుతూ ఈ ఫ్యాక్టరీ ఏర్పాటైతే గాలి, నీళ్లు కలుషితమవుతాయని హెచ్చరించారు. సాగు భూములు బీడుగా మారుతాయని అన్నారు. భావి తరాలకు ఇబ్బందులు తప్పబోవన్నారు. ఈ ప్రాజెక్టును తక్షణమే తరలించేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనకు కార్మికులు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించారు. అక్కడి మార్కెట్లను మూసివేశారు. రైతులు మహాపంచాయత్ వేదికకు బదులు ఫ్యాక్టరీ స్థలికి కదం తొక్కారని, ప్రహరీ గోడలను కూల్చివేశారని, ప్రభుత్వ వాహనాలతో పాటు అనేక వాహనాలకు నిప్పు పెట్టారని పోలీసులు తెలిపారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు లాఠీచార్జి చేయాల్సి వచ్చిందన్నారు. ఎస్పీ హరిశంకర్ యాదవ్ మాట్లాడుతూ పరిస్థితి అదుపులోకి వచ్చిందని, ఐదుగురు పోలీసులు గాయపడ్డారని అన్నారు. ఏడుగురిని నిర్బంధించినట్లు తెలిపారు. ఆస్తులకు నష్టం కలిగించిన మిగతా వారిని గుర్తించామని, ఎవరినీ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోనివ్వమని ఎస్పీ వెల్లడించారు. జిల్లా కలెక్టర్ కుషాల్ యాదవ్ ఈ ప్రాజెక్టును సమర్థించారు. న్యాయపరంగా, పర్యావరణపరంగా అన్ని అనుమతులు లభించిన తర్వాతే ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభించిందని చెప్పారు. 2022లో అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయని, ఆ తర్వాత జరిగిన సమగ్ర తనిఖీల అనంతరం 2023లో అధికారిక అనుమతి లభించిందన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే ప్రాజెక్టు లక్ష్యమని చెప్పారు. హింసను ఖండించారు. నిరసనల కారణంగా హింస జరగడంతో ఫ్యాక్టరీ సమీపంలోని 30 కుటుంబాలు తమ ఇళ్లను వదిలి వెళ్లిపోయాయి. భారీ భద్రత నడుమ స్కూళ్లు, కాలేజీలు, దుకాణాలు తెరిచారు. అయితే తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకు ఆందోళన కొనసాగుతుందని రైతు సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. గురువారం ఉదయం సమీప గురుద్వారా వద్ద రైతులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. దీంతో టిబ్బి, రతిఖేడాలో 1,500 మంది పోలీసులు, ఆర్ఏసీ, హోంగార్డులను మోహరించారు.

అమిత్ షాలో ఆందోళన కనిపించింది: రాహుల్

న్యూఢిల్లీ: కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఛలోక్తులు విసిరారు. ఎన్నికల సంస్కరణలపై నిన్న రాజ్యసభలో మాట్లాడుతూ అమిత్‌షా చాలా కంగారుగా కనిపించారని రాహుల్ గాంధీ అన్నారు. ఆయన వాడిన భాష కూడా సరిగా లేదని విమర్శించారు. లోక్‌సభలో అమిత్‌షా ప్రసంగాన్ని ఉద్దేశించి గురువారం రాహుల్‌గాంధీ మీడియాతో మాట్లాడారు. 'నిన్న అమిత్‌షాజీ ఆందోళనగా కనిపించారు. ఆయన వాడిన భాష సరిగా లేదు. చేతులు వణుకుతూ కనిపించాయి. ఏ ప్రశ్నకు కూడా ఆయన నేరుగా సమాధానం చెప్పలేదు. వేటికీ ఆధారం చూపించలేదు. మీడియా ముందు నేను చేసిన వ్యాఖ్యలన్నింటిని పార్లమెంట్‌లో చర్చిద్దామని ఆయనకు సవాలు విసిరాను. కానీ ఆయన నుంచి ఎలాంటి సమాధానం రాలేదు' అని రాహుల్ అన్నారు. కాగా, పార్లమెంట్‌లో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతున్నప్పుడల్లా రాహుల్ బయటకు వెళ్లిపోతారని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ విమర్శించారు. రాహుల్ గాంధీ హిట్ అండ్ రన్ ఫార్ములాను అనుసరిస్తున్నారని, ఇదేనా ఆయన దృష్టిలో ప్రజాస్వామ్యమంటే అని ప్రశ్నించారు. భవిష్యత్తులో అయినా ఆయన ఆ అలవాటును మానేస్తారని అనుకుంటున్నానని చెప్పారు.

ఇది బెంగాల్... యూపీ కాదు

- మతం పేరిట విభజన -హింస సహించం
- బెంగాల్ వినాశనమే బీజేపీ కోరేది
- నిర్బంధ కేంద్రాల ఏర్పాటు ప్రసక్తే లేదు
- అర్హులైన ఒక్క ఓటరు పేరు తొలగించినా ధర్నా చేస్తా
- కృష్ణనగర్ సభలో మమతా బెనర్జీ

కోల్‌కతా: ఇది బెంగాల్... ఉత్తరప్రదేశ్ కాదంటూ సీఎం మమతా బెనర్జీ ఉద్ఘాటించారు. ఓటర్ల జాబితాల ప్రక్షాళన పేరిట నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ క్రమంలో అర్హులైన ఒక్క ఓటరు పేరును తొలగించినా తాను స్వయంగా ధర్నాకు దిగుతానని హెచ్చరించారు. దేశ హోంమంత్రి భయంకరుడని వ్యాఖ్యానించారు. మతం పేరిట ప్రజలను విభజించడం, హింసకు పాల్పడటం వంటివి సహించేది లేదని కృష్ణనగర్ సభలో మమతా బెనర్జీ తేల్చిచెప్పారు. 'దేశ హోంమంత్రి చాలా ప్రమాదకరమైన వ్యక్తి. ఆయన ఎంతటి భయంకరుడే మీరే కళ్లారా చూడండి. ఒక కంటితో చూస్తే దుర్యోధనుడు. మరో కంటితో చూస్తే దుశ్శాసనుడు' అని మమత వ్యాఖ్యానించారు. 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండటంతో ఎస్ఐఆర్ ప్రక్రియను బీజేపీ అస్త్రంగా మల్చుకున్నదన్నారు. 'అర్హులైన ఓటర్ల పేర్లలో ఒక్కటి తొలగించినా ధర్నా చేస్తా' అని హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్‌లో నిర్బంధ కేంద్రాలు (డిటెన్షన్ క్యాంపులు) ఉండబోవని ప్రకటించారు. ఎన్నికలకు కేవలం రెండు నెలల ముందు ఎస్ఐఆర్ చేపట్టారంటే వారు ఓటర్ల కోసం ఎంతగా ఆరాటపడుతున్నారో అర్థం చేసుకోవచ్చు అని మమత వ్యాఖ్యానించారు. తన సొంత ఎమ్యునరేషన్ ఫారమే ఇప్పటివరకు నింపలేదని చెప్పారు. అల్లరి మూకల పార్టీకి నేను నా పౌరసత్వాన్ని రుజువు చేయాలా అని సీఎం ప్రశ్నించారు. కోల్‌కతాలో ఈనెల 7న (పాంచ్ లాఖో కోంథె గీతా పాఠ్' (గీతా పఠనం) కార్యక్రమంలో హింసపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇది బెంగాల్, ఉత్తరప్రదేశ్ కాదు. వీధి విక్రేతలపై దాడి చేస్తే సహిస్తామా? గత రాత్రి నిందితులందరినీ అదుపులోకి తీసుకున్నాం' అని మమత సభలో ఆవేశంగా మాట్లాడారు. రాష్ట్ర సామాజిక బంధాలను చెడగొట్టేందుకు, ప్రజలను విభజించేందుకు బీజేపీ యత్నిస్తోందని ఆరోపించారు. మత కార్యక్రమాలను రాజకీయాల కోసం వాడుతోందని దుయ్యబట్టారు. 'మత విభజనలను నేను నమ్మను. అన్ని మతాల వారు కలిసి మెలిసి ఉండాలని కోరుకుంటాను. గీత పఠనం కోసం బహిరంగ సభ నిర్వహించాల్సిన అవసరం ఏమిటి? భక్తులు తమ మదిలో దైవాన్ని ఆరాధిస్తారు' అని మమత అన్నారు. గీత అంటూ జపం చేసే వారికి ధర్మం గురించి శ్రీకృష్ణుడు ఏం చెప్పాడో తెలుసా అని ప్రశ్నించారు. ధర్మం అంటే ఆదరించడమని, విభజించడం కాదని హితవు పలికారు. పశ్చిమ బెంగాల్ వినాశనాన్ని వారు (బీజేపీ) కోరుకుంటున్నారని, రాష్ట్రాన్ని వశపర్చుకోవాలని, బెంగాలీ మాట్లాడకుండా చేయాలని భావిస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తంచేశారు. బెంగాలీలు అందరినీ బంగ్లాదేశీయులుగా ముద్రవేసి, అందరినీ నిర్బంధ కేంద్రాలకు పంపాలని కోరుకునే హోంమంత్రి మనకు ఉన్నారు కానీ అలా ఎప్పటికీ జరగనివ్వము. ఎవరినీ బెంగాల్ నుంచి పంపనివ్వబోం. ఎవరినైనా బలవంతంగా పంపివేస్తే, వాళ్లను తిరిగి ఎలా తీసుకు రావాలో మాకు తెలుసు' అని మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. బీజేపీ అనుకూల అధికారులను ఎస్ఐఆర్ విధుల్లో ఎన్నికల సంఘం నియమిస్తోందని ఆరోపించారు. దిల్లీ నుంచి కొందరు బీజేపీ అనుకూల వర్గీయులను తీసుకొచ్చి బెంగాల్‌పై నిఘా పెట్టారని విమర్శించారు. ఎస్ఐఆర్ విచారణల సమయంలో జిల్లా మెజిస్ట్రేట్ పనిని వారు పర్యవేక్షిస్తున్నారని మమతా బెనర్జీ అన్నారు. కాగా, గీత పఠనం కార్యక్రమం నేపథ్యంలో వేదిక సమీపంలో చికెన్ ప్యాటీస్ అమ్మే ఇద్దరిపై నిందితులు దాడి చేశారు. వారితో బలవంతంగా గుంజీలు తీయించారు. వారి సామాన్లు ధ్వంసం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. పుటేజీతో పాటు ఇతర ఆధారాలను ధ్రువీకరించిన తర్వాతే అరెస్టులు జరిగినట్లు పోలీసులు వెల్లడించారు.

రష్యా చమురు దిగుమతులు ఆపని భారత్

న్యూఢిల్లీ: అమెరికా ఒత్తిడికి భారత్ ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. రష్యా చమురు దిగుమతుల విషయంలో ముందుకే వెళుతోంది. డిస్కౌంట్ ధరకు లభిస్తున్న చమురును ఎప్పటిలానే పెద్దమొత్తంలో దిగుమతి చేసుకుంటోంది. డిసెంబర్‌లో సగటున రోజుకు 18.5 లక్షల బ్యారెళ్ల చొప్పున చమురు దిగుమతి చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. నవంబర్‌లో 18.3 లక్షల బ్యారెళ్లను దిగుమతి చేసుకున్న భారత్... డిసెంబర్‌లో దానిని మరింత పెంచుతోంది. దీంతో దిగుమతులు ఆరు నెలల గరిష్ఠానికి చేరనున్నాయని కమోడిటీ అనలిస్ట్ కెప్లర్ పేర్కొంది. ఈ ఏడాది జూన్‌లో గరిష్ఠంగా రోజుకు 21 లక్షల బ్యారెళ్లను భారత్ దిగుమతి చేసుకుంది. ఆ తర్వాత ఇదే అత్యధికం కానుంది. ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో రష్యాపై ఒత్తిడి పెంచేందుకు మాస్కోకు చెందిన ఆయిల్ ఉత్పత్తిదారులైన లుకోయిల్, రాస్‌నెఫ్ట్‌పై అమెరికా ఆంక్షలు విధించింది. దీంతో భారత్ దిగుమతులు తగ్గుతాయని అందరూ భావించారు. కానీ, భారత్ మాత్రం చమురు కొనుగోళ్ల విషయంలో ఏమాత్రం వెనక్కి తగ్గలేదని గణాంకాలు వెల్లడించాయి. గుజరాత్‌లోని వాడినార్ పోర్ట్‌కు డిసెంబర్‌లో రోజుకు సగటున 6.58 లక్షల బ్యారెళ్ల రష్యా చమురు దిగుమతి అయ్యే అవకాశం ఉందని కెప్లర్ పేర్కొంది. నవంబర్‌లో ఈ మొత్తం 5.61 లక్షల బ్యారెళ్లుగా ఉండగా... 2025లో సగటున 4.31 లక్షల బ్యారెళ్లతో పోలిస్తే ఈ మొత్తం చాలా ఎక్కువని తెలిపింది. నయారా ఎనర్జీ వాడినగర్ పేరుతో రిఫైనరీని నిర్వహిస్తోంది. ఈ రిఫైనరీ రోజుకు సగటున 4.05 లక్షల బ్యారెళ్ల ముడి చమురును శుద్ధి చేయగలదు. రష్యా చమురుపై ఆంక్షలు తొలగి, రిఫైన్డ్ ఉత్పత్తులపై నిబంధనలు సడలిస్తారన్న ఆశతో నయారా ఈ చమురును పెద్దమొత్తంలో నిల్వ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. మరోవైపు రష్యా చమురు దిగుమతులను రిలయన్స్ ఇండస్ట్రీస్ తగ్గించుకుంటోంది. నవంబర్‌లో 5.52 లక్షల బ్యారెళ్ల చమురు దిగుమతి చేసుకున్న ఈ సంస్థ... ఈసారి 2.93 లక్షల బ్యారెళ్లు మాత్రమే దిగుమతి చేసుకోబోతోందని కెప్లర్ వెల్లడించింది. అమెరికా, యూరోపియన్ యూనియన్ ఆంక్షల నేపథ్యంలో రిలయన్స్ ఈ నిర్ణయం తీసుకోగా... దేశీయ చమురు సంస్థలు మాత్రం 9.04 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకునేందుకు సిద్ధమవుతున్నాయి. రష్యా చమురు దిగుమతుల విషయంలో అమెరికా ఆంక్షల ప్రభావం భారత్‌పై లేనట్లేనని దీనిద్వారా అర్థమవుతున్నట్లు కెప్లర్ తెలిపింది. మరోవైపు చైనా మాత్రం రష్యా నుంచి ఆయిల్ కొనుగోళ్లను యథాతథంగా కొనసాగిస్తోంది.

యూపీలో రోడ్డు ప్రమాదం

ఐదుగురు సజీవ దహనం

లక్నో: యూపీలోని బారాబంకి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ హైవేపై రెండు కార్లు ఢీకొని మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు కారులోనే సజీవ దహనమయ్యారు. మృతుల్లో తల్లి, నలుగురు పిల్లలు ఉన్నారు. ఐదుగురు గాయపడ్డారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు ఎస్పీ అర్పిత విజయ వర్గియా తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారు ఆజంగఢ్‌లో విధులు నిర్వరిస్తున్న వారణాసికి చెందిన కానిస్టేబుల్ జావెద్ అష్రఫ్ భార్య, ముగ్గురు కూతుళ్లు, కొడుకు ఉన్నట్లు తెలిపారు. పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ హైవేపై కారును కొద్దిసేపు ఆపగా... ఇదే సమయంలో ఆజంగఢ్ నుంచి వస్తున్న బ్రెజ్జా కారు వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ప్రమాదం జరిగినట్లు ఎస్పీ తెలిపారు.

జెన్‌జీతో డిజిటల్ ఆర్థికవ్యవస్థకు ఊపు

న్యూఢిల్లీ: భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ సరికొత్త మార్పును చూస్తోంది. ఎలా ఖర్చు చేయాలి? ఎలా ఆదా చేసుకోవాలి? క్రెడిట్‌ను ఎలా వినియోగించాలి? అనే దానిపై దేశ యువత తమదైన ముద్ర వేస్తున్నది. ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ మద్దతుతో పనిచేస్తున్న యువతకు అనుగుణమైన యూపీఐ ఫింటెక్ ప్లాట్‌ఫారమ్ సూపర్ మనీ విడుదల చేసిన తొలి వార్షిక వినియోగదారుల అధ్యయనం 'సూపర్‌స్పెండ్స్ 2025' ఈ పరిస్థితిని స్పష్టంగా చూపిస్తోంది. దేశవ్యాప్తంగా మిలియన్ల లావాదేవీల డేటాను విశ్లేషించిన ఈ నివేదిక జెన్‌జీ ఎలా కొత్త ఆర్థిక సంస్కృతిని నిర్మిస్తున్నారో వివరిస్తోంది. సూపర్ మనీ వినియోగదారుల్లో 72 శాతం మంది 30 ఏళ్ల లోపు వారు. ఈ వయసు వర్గం భారతదేశంలో డిజిటల్ చెల్లింపుల పెరుగుదలకు ప్రధాన ఇంధనంగా నిలుస్తోంది. వీరి కోసం పేమెంట్లు కేవలం లావాదేవీలు మాత్రమే కాదు. వ్యక్తిగత ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా తీసుకునే వ్యూహాత్మక నిర్ణయాలుగా మారాయి. ప్రతీ లావాదేవీని క్యాష్ బ్యాక్ రూపంలో 'ఖర్చు-సంపాదన' అవకాశంగా చూడటం, అందరికీ కొత్త మార్గాన్ని చూపుతోంది. ఇందులో భాగంగా రోజువారీ చెల్లింపుల సంఖ్య గతంలో లేనంతగా పెరిగింది. వినియోగదారులు నెలకు 50కి పైగా చెల్లింపులు చేస్తుండగా... కొంతమంది నెలకు 200కి పైగా లావాదేవీలు నమోదు చేస్తున్నారు. ఉదయం 6 నుంచి 11 గంటల మధ్య గ్రోసరీ కొనుగోళ్లు, సాయంత్రం 6 నుంచి 11 గంటల మధ్య డైనింగ్, ఫుడ్ ఆర్డర్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అర్ధరాత్రి తర్వాత ఫాస్ట్‌ఫుడ్ ఆర్డర్లు పీక్ చేరడం యువత జీవనశైలిలో వచ్చిన మార్పును సూచిస్తోంది. మెట్రోలకు మాత్రమే పరిమితమైన డిజిటల్ చెల్లింపులు దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నాయి. క్రెడిట్ వినియోగంలో కూడా యువత నూతన ధోరణులు కనబరుస్తున్నారు.

ఈ-సిగరెట్‌పై లోక్‌సభలో దుమారం



న్యూఢిల్లీ: ఈ-సిగరెట్‌పై లోక్‌సభలో దుమారం చెలరేగింది. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు ఈ-సిగరెట్ తాగుతుంటే చూసినట్లుగా బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ స్పీకర్ ఓం బిర్లా దృష్టికి తీసుకొచ్చారు. దేశమంతా ఈ-సిగరెట్‌పై నిషేధం ఉన్నట్లుగా అనురాగ్ ఠాకూర్ తెలిపారు. దీంతో లోక్‌సభ సభ్యులను ఉద్దేశించి స్పీకర్ రూలింగ్ ఇచ్చారు. ఇకపై సభలో ఎవరైనా సిగరెట్ తాగినట్లుగా తన దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ప్రశ్నోత్తరాల సమయంలో అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ సభలో ఈ-సిగరెట్లు తాగడానికి అనుమతిస్తారా అంటూ స్పీకర్‌ను అడిగారు. అందుకు ఓం బిర్లా ససేమిరా అన్నారు. దీనిపై అనురాగ్ ఠాకూర్ స్పందిస్తూ కొన్ని రోజులుగా సభలో తృణమూల్ ఎంపీ ఈ-సిగరెట్ తాగుతున్నారని ఆరోపించారు. అతని పేరు మాత్రం వెల్లడించబోనని చెప్పారు. దేశవ్యాప్తంగా ఈ-సిగరెట్లు నిషేధించబడ్డాయని, అయినప్పటికీ సభలో తాగుతున్నట్లు తెలిపారు. చాలా రోజులుగా తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు ఇలా చేస్తున్నారని, వెంటనే దర్యాప్తు చేయాలని కోరారు. ఓం బిర్లా జోక్యం చేసుకుంటూ సభలో సభ్యులు గౌరవాన్ని కాపాడుకోవాలని, లేదంటే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. పార్లమెంటరీ సంప్రదాయాలు, నియమాలకు కట్టుబడి ఉండాలని కోరారు. ఇకపై ఇలాంటివి తన దృష్టికి వస్తే చర్య తీసుకుంటానని వార్నింగ్ ఇచ్చారు. 2019 నాటి నుంచి ఎలక్ట్రానిక్ సిగరెట్ల నిషేధం ఉంది. భారతదేశంలో పూర్తిగా నిషేధించారు. తయారు చేయడం, దిగుమతి చేసుకోవడం, విక్రయించడం, పంపిణీ చేయడం, నిల్వ చేయడం లేదా ప్రకటన చేయడం చట్టవిరుద్ధం. పార్లమెంట్ రూల్ బుక్ ప్రకారం ధూమపానం నిషేధించబడిందని పేర్కొంది.

ప్రయాణికులకు రూ.10 వేల ట్రావెల్ వోచర్లు

న్యూఢిల్లీ: తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న దేశీయ విమానయాన సంస్థ ఇండిగో పూర్తిస్థాయిలో కార్యకలాపాలను అందుబాటులోకి తీసుకురావడానికి నానాతంటాలు పడుతోంది. గురువారం 1950కి పైగా సర్వీసులు నడిపినట్లు ప్రకటించింది. అదే సమయంలో సర్వీసుల రద్దు కారణంగా ఇబ్బంది పడిన ప్రయాణికులకు రూ.10 వేల విలువైన వోచర్‌ను పరిహారం కింద ఇస్తామని తెలిపింది. డిసెంబర్ 3-5 మధ్య సర్వీసుల రద్దు కారణంగా ప్రయాణికులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. అలా తీవ్రంగా ఇబ్బందులుపడిన ప్రయాణికులకు ఇండిగో పరిహారం ప్రకటించింది. వారికి ఈ ట్రావెల్ వోచర్లు ఇవ్వనున్నట్లు వెల్లడించింది. రానున్న 12 నెలల్లో ఇండిగో ప్రయాణంలో వాటిని వాడుకోవచ్చని తెలిపింది. 'ఇండిగో తన కార్యకలాపాలను బలోపేతం చేస్తోంది. సర్వీసుల పునరుద్ధరణ రోజురోజుకూ మెరుగవుతోంది. ఈ రోజు మా నెట్‌వర్క్ పరిధిలోని 138 గమ్యస్థానాలను అనుసంధానించేలా మా సర్వీసులు కొనసాగనున్నాయి' అని స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో ఇండిగో వెల్లడించింది. వాతావరణం, సాంకేతిక, నియంత్రణలోని కొన్ని కారణాల వల్ల మాత్రమే స్వల్ప సంఖ్యలో సర్వీసులు రద్దవుతున్నాయని చెప్పింది. వారం రోజులకు పైగా ఈ విమానయాన సంస్థ వందల కొద్ది సర్వీసులు రద్దు చేసింది.

విశాలాంధ్ర హైదరాబాద్

కోడ్ వల్లనే ఉద్యోగ ప్రకటన చేయలేదు: రవి

విశాలాంధ్ర, బషీర్ బాగ్: రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉన్నందునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ ప్రకటన చేయలేకపోయారని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన బహిరంగ సభకు విచ్చేసిన ముఖ్యమంత్రివర్యులు నిరుద్యోగ యువత ఆశించిన విధంగా ఉద్యోగ ప్రకటన ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందుకు చేయలేకపోయారని ఎన్నికల కోడ్ ముగియగానే మెగా ఉద్యోగ ప్రకటనలో ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం అనేక ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చిందని వేలాది ఉద్యోగ భర్తీ చేసిందని అన్నారు. నిరుద్యోగ యువత అధర్య పడొద్దు అని అతి త్వరలో ఉద్యోగం నోటిఫికేషన్ జారీ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి నోచుకోని ప్రభుత్వాలను చూసామని కానీ ప్రజా ప్రభుత్వ అధినేత సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీకి 1000 కోట్లు కేటాయించడం చాలా ఆనందంగా ఉంది అని ముఖ్యమంత్రి కీ తెలంగాణ ఉద్యమకారుల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలోని అన్ని సమస్యలు పరిష్కారమయ్యేలా బడ్జెట్ కేటాయించారని హర్షం వ్యక్తం చేశారు.

సాగు, తాగు నీటికి ప్రాధాన్యత: యాదయ్య

విశాలాంధ్ర - మొయినాబాద్ : తనను సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటానని కేతిరెడ్డిపల్లి సర్పంచ్ అభ్యర్థి గౌడుగు యాదయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటువేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...గ్రామంలో నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ముందు ఉంటానని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన పింఛన్లు, డ్రైనేజీలు నిరంతరం శుభ్రం చేయించడం, నిరుపేద ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు. పేద ప్రజల సమస్యలు తీర్చడానికి ఎన్నికల్లోకి వచ్చానని, తనని ఆశీర్వదించాలని కోరారు. స్థానిక సమస్యలపై అవగాహన ఉండడం, కలిసొచ్చే అంశం. ఖచ్చితంగా తాను గ్రామ ప్రజలం దరి సహకారంతో సర్పంచ్‌గా గెలుస్తానని దీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. నిరంతరం సేవచేస్తా: ప్రవీణ్ రెడ్డి

విశాలాంధ్ర - మొయినాబాద్ : ఆశీర్వదించండి.. నిరంతరం గ్రామాభివృద్ధికి సేవచేస్తానని ఎత్బార్ పల్లి సర్పంచ్ అభ్యర్థి ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటువేసి అత్యధిగా మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ....తనను మెజార్టీతో గెలిపిస్తే దహన సంస్కారాలకు ఫ్రిడ్జ్, వైకుంఠ రథాన్ని అందజేస్తానని తెలిపారు. ఈ నెల 14న జరిగే ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలు కూడా ఆయనకు మద్దతుగా ఉంటామని చెప్పడంతో గెలుపుపై ధీమాతో ఉన్నారు. గ్రామంలో ఏ సమస్య అయినా తన సమస్యగా భావించి వెంటనే సమస్యలు పరిష్కారిస్తానని ప్రజలకు తెలిపారు.

విద్యార్థులు కృత్రిమ మేధస్సుపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర - మొయినాబాద్ : విద్యార్థులు ఆవిష్కరణ, నిరంతర నైపుణ్యాభివృద్ధి నైతిక విలువలతో కూడిన సాంకేతిక వినియోగం, ప్రత్యేకంగా కృత్రిమ మేధస్సు(ఏఐ)పై దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ డా. బాలకిష్ట రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇంటరాక్టివ్ సెషన్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అలాగే భారత రాజ్యాంగంలోని ప్రాస్తావికం లోని సార్వభౌమత్వం, సామ్యవాదం, లౌకికత్వం, ప్రజాస్వామ్యం, గణతంత్రం, న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ మరియు సౌభ్రాతృత్వం వంటి మూలభూత విలువల ప్రాధాన్యతను వివరించి, విద్యార్థులు విద్యా ప్రయాణంలోనూ, వృత్తి జీవితంలోనూ ఈ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టాలని ప్రేరేపించారు. ఈ కార్యక్రమంలో కే.జీ. రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చైర్మన్ ఎల్.ఎన్. కె. కృష్ణ రెడ్డి గారు, డీన్ అకడెమిక్స్ డా. ఎం.ఎన్. నరసయ్య , అరిస్టాటిల్ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని మరింత విశిష్టంగా నిలిపారు.

జోరుగా బీఆర్ఎస్‌లో చేరికలు

విశాలాంధ్ర-శేరిలింగంపల్లి: నియోజకవర్గం కొండాపూర్ డివిజన్‌లోని బిజెవైఎం యూత్ సభ్యులను నంది నగర్‌లోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామరావు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొన్నారు.

దావా సమన్లు

మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్.నెం.403/2023

వాదీలు:
మెస్సర్స్ గాయత్రి బిల్డర్స్ తరపున మేనేజింగ్ పార్టనర్, కొప్పుకొండ ఏసుబాబు వగైరా ....వాదులు
మరియు
యడ్లపల్లి వెంకటేశ్వరరావు వగైరాలు ...ప్రతివాదులు

టు,
D-1:యడ్లపల్లి వెంకటేశ్వర రావు, తండ్రి.సుబ్బారావు.
D-4: శ్రీమతి యడ్లపల్లి రమాదేవి, తండ్రి.లేటు మన్నవ తిరుపతయ్య, భర్త.యడ్లపల్లి వెంకటేశ్వర రావు,1&4 ప్రతివాదుల నివాసం.మోతీనగర్,ఫ్లాటు నెం.89, కళ్యాణనగర్,ఫేజ్-2, హైదరాబాద్, తెలంగాణ స్టేట్.

పై నెంబరు దావాలో వాది తనకు రావాల్సిన మార్టిగేజ్ బాకీ వసూలు కొరకు దాఖలు చేసిన దావాలో 1 & 4వప్రతివాదులకి పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా సమన్లు తెలియజేయమని ది.17-12-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో సదరు దావా మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:17-12-2025

యంగలశెట్టి శివ సూర్య నారాయణ (రమేష్ బాబు), వాది తరపు అడ్వకేట్, 3వలైను కన్నా వారి తోట, గుంటూరు

NOTICE

IN THE COURT OF THE HON'BLE II ADDL. DIST. JUDGE::GUNTUR
M.V.O.P. No. 199 / 2021

Between:
Alikacherla Prasadu ... Petitioner
And
Yaram Srinivasa Reddy & Others ...Respondents

To,
R-3:T.Praveen Reddy,S/o.Matta Reddy, R/o. Door No. 4-93, Hanumaiah Gudem (Po), Neredicherala(Md), Nalgonda Dt.
(Driver of Lorry No. Ap 24 TA 9419)

పై నెంబరు O.Pని పిటీషనరు యాక్సిడెంటులో తగిలిన దెబ్బలకు నష్టపరిహారము కోరుచూ పై నెంబరు పిటీషన్ దాఖలుచేయగా సదరు పిటీషన్ లో 3వ రెస్పాండెంటు అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు నోటీసులు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:03-01-2026 కి వాయిదావేసినారు. కావున ఆ రోజున ఉ.గం.10-30ని.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టువారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:03-01-2026.

వై.వి. భాస్కరరావు, పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు,ఆంధ్రప్రదేశ్.

రేవంత్ ఓయూ ప్రసంగం విషపూరితం

ఎమ్మెల్సీ డా.శ్రవణ్ దాసోజు

విశాలాంధ్ర - హైదరాబాద్ : ఉస్మానియా యూనివర్సిటీకి కన్నతల్లి లాంటిదని, తాను అక్కడే చదువుకుని విద్యార్థి నాయకుడిగా పనిచేశానని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ గుర్తు చేసుకున్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓయూ పర్యటనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నిన్న సీఎం ఓయూ వెళ్తే నాలుగు మంచి మాటలు మాట్లాడతారని అనుకున్నామని, సీఎం ప్రసంగం గందరగోళంగా, పొంతన లేని విషపూరితమైనదని విమర్శించారు. ప్రతి వేదికను కేసీఆర్‌పై ద్వేషం వెదజల్లేందుకు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. నల్లమల అడవులతో సీఎంకు ఎలాంటి సంబంధం లేదని, పుట్టిన కొండారెడ్డిపల్లి నుంచి నల్లమలకు గంటన్నర ప్రయాణమని, మొగిలి లాంటి క్రూర జంతువులతో ఆడుకున్నాడేమో అని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమంపై తుపాకి ఎక్కుపెట్టిన రేవంత్ ఓయూలో ఉద్యమం గురించి మాట్లాడటం సిగ్గుచేటని, యాదయ్య, వేణుగోపాల్ రెడ్డి లాంటి అమరులు తెలంగాణ ద్రోహుల వల్లే ప్రాణాలు కోల్పోయారని విమర్శించారు. చదివిన చోటు కాదు, విజ్ఞత ముఖ్యమని, రేవంత్‌కు ఆ విజ్ఞత లేదని, కొండారెడ్డిపల్లి చదువైనా కొలంబియా చదువైనా ఆయనది వంకరబుద్ధే అని ఎద్దేవా చేశారు. ఎస్సీ వర్గీకరణకు మంత్రి మల్లా కృష్ణ, సుప్రీంకోర్టు కారణం కాదు, తానే కారణమన్నట్టు మాట్లాడుతున్నారని, కులగణనకు మోడీ ఒప్పుకోవడం నీతీష్ కుమార్, బీహార్ ఎన్నికల వల్లేనని గుర్తుచేశారు. రేవంత్ ఫ్యూడల్ మనస్తత్వం ఉన్నవారని, గతంలో ఇంటి ముందు నుంచి వెళ్లేవారు చెప్పులు విడిచి వెళ్లాలన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ స్థాపించిన గురుకులాలను ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పేరుతో నిర్వీర్యం చేస్తున్నారని, 2.5 లక్షల మందికి నాణ్యత విద్య ఇస్తూ మిగతా 15 లక్షల మందిని విద్యకు దూరం చేస్తున్నారని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లపై బీసీల గొంతు కోసి సామాజిక న్యాయం గురించి మాట్లాడటం డ్రామా అని అన్నారు. నెహ్రూ ఇరిగేషన్, ఎడ్యుకేషన్ తెచ్చారని, తాను కమ్యూనికేషన్ తెస్తానన్నారని, యంగ్ ఇండియాను గాంధీ నుంచి ప్రేరణగా తీసుకున్నామని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. స్కిల్ యూనివర్సిటీలో పట్టుమని పది కోర్సులు లేవని, స్పోర్ట్స్ యూనివర్సిటీకి తెలంగాణ నిపుణులు లేరని కేరళ నుంచి వీసీ తెచ్చారని విమర్శించారు. రాహుల్ గాంధీ ఇంగ్లీష్ ప్రాధాన్యత చెబుతుంటే రేవంత్ వ్యతిరేకిస్తారని, ఐటీ రంగం విజయానికి ఇంగ్లీషే కారణమని తెలియదా అని ప్రశ్నించారు. 3 ట్రిలియన్ ఎకానమీ అంటూ మూడు రూపాయల మైండ్‌సెట్‌తో సాధ్యమా అని అని ప్రశ్నించారు. రేవంత్ హయాంలో తెలంగాణ రైజింగ్ కాదు రావేజింగ్ అని, కేసీఆర్‌పై విషం చల్లే మాటలు మానేస్తే రేవంత్‌కే మంచిదని సూచించారు.

దేశంలోనే తొలి సోడియం - అయాన్ ఎనర్జీ

విశాలాంధ్ర - హైదరాబాద్ :: దేశంలోని తొలి ప్రత్యేక సోడియం-అయాన్ ఎనర్జీ సంస్థగా పేరుపొందిన న్యాక్సియాన్ ఎనర్జీ భారత శక్తి రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక ముందడుగు వేసింది. సోడియం-అయాన్ ఆధారిత స్టోరేజ్ వ్యవస్థలను మార్కెట్లోకి తీసుకొస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. కొయంబత్తూరులోని తమ తయారీ కేంద్రంలో పూర్తిగా డిజైన్, డెవలప్ చేసి, నిర్మించిన ఈ నూతన ఆల్-ఇన్-వన్ ఎనర్జీ ప్లాట్‌ఫారమ్‌లో బ్యాటరీ, ఇన్వర్టర్, సోలార్ ఎంపిపిటి అన్నీ ఒకే వ్యవస్థలో నిక్షిప్తం అయ్యాయి.

డీఆర్‌డీఓ మాజీ చైర్మన్ మరియు రక్షణ మంత్రికి శాస్త్రీయ సలహాదారు జి. సతీష్ రెడ్డి మాట్లాడుతూ "సోడియం-అయాన్ బ్యాటరీ సిస్టమ్స్ తయారీలో న్యాక్సియాన్ ఎనర్జీ ఏర్పాటు చేసిన ఈ అత్యాధునిక కేంద్రానికి నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భారత్‌లో శక్తి ఉత్పత్తి, మొబిలిటీ రంగాలు వేగంగా రూపాంతరం చెందుతున్న తరుణంలో సురక్షితమైన, దీర్ఘాయుష్షాల, స్థిరమైన ఎనర్జీ స్టోరేజ్ పరిష్కారాల అవసరం అత్యంత కీలకం. సంప్రదాయ బ్యాటరీల్లో ఎదురయ్యే ముడిపదార్థాల పరిమితులను అధిగమించడంలో సోడియం-అయాన్ టెక్నాలజీకి విశేష సామర్థ్యం ఉందన్నారు. ఈ ఆవిష్కరణ, భారత శక్తి భద్రత మరియు దీర్ఘకాలిక స్వావలంబన వైపు కీలక ముందడుగు. న్యాక్సియాన్ ఎనర్జీ పనితీరు భారత్ స్వచ్ఛ శక్తి భవిష్యత్తు అభివృద్ధికి ఉపయోగపడుతుందన్న నమ్మకం ఉంది. సంస్థ మరిన్ని విజయాలను సాధించాలని కోరారు.

ఎమర్జింగ్ థర్మోనానో ఏఐ ఇన్నోవేషన్స్‌పై ప్రీమియర్ గ్లోబల్ కాన్ఫరెన్స్

విశాలాంధ్ర-శేరిలింగంపల్లి: కేఎల్‌ఈఎఫ్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ, సస్టైనబుల్ ఫ్యూచర్ ఎనర్జీ డివైసెస్ కోసం ఉద్భవిస్తున్న థర్మోనానోఏఐ పై అంతర్జాతీయ సదస్సును నిర్వహించడానికి సిద్ధమైంది. 2025 డిసెంబర్ 29 నుండి 31 వరకు జరగనున్న ఈ కాన్ఫరెన్స్, థర్మల్ సైన్సెస్, నానోటెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు సస్టైనబుల్ ఎనర్జీ రంగాల్లో అగ్రగామి నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువస్తోంది. భవిష్యత్తులో సుజ్ఞాన మరియు పర్యావరణ%-%హిత ఎనర్జీ టెక్నాలజీలను ముందుకు నడిపే వినూత్న ఆలోచనల మార్పిడికి ఈ వేదిక ఒక కీలక ప్లాట్‌ఫారమ్‌గా నిలుస్తుంది. అధునాతన నానోమెటీరియల్స్, ఎనర్జీ స్టోరేజ్ %ఆ% కన్వర్షన్, %ూా×% మరియు క్వాంటం టెక్నాలజీస్, స్మార్ట్ ఎలక్ట్రానిక్స్, సెన్సర్లు, బయోలాజికల్ మరియు కెమికల్ సైన్సెస్‌లో నానోటెక్నాలజీ వంటి అంశాలను ఈ సదస్సు ప్రధానంగా చర్చిస్తుంది. ఇది ఇంటర్‌డిసిప్లినరీ పరిశోధనను వేగవంతం చేయడంతో పాటు బలమైన అకాడమిక్%-%ఇండస్ట్రీ సహకారాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. యూనివర్సిటీ యొక్క దూరదృష్టిని ప్రతిబింబిస్తూ "థర్మల్ సైన్స్, నానోటెక్నాలజీ మరియు ఏఐ లోని పురోగతులను ఏకం చేస్తూ, సస్టైనబుల్ ఎనర్జీ భవిష్యత్తును పునర్వ్యాఖ్యానించే దిశగా %×జజుంచీూా×%-2025 ఒక సమగ్ర సహకార అడుగు."కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఛాన్సలర్ ఎర్. కోనేరు సత్యనారాయణ తెలిపారు.

కాకతీయ నగర్ సౌత్ అండ్ ఈస్ట్ కాలనీ రజతోత్సవ వేడుకలు

విశాలాంధ్ర, మల్కాజిగిరి : కాకతీయ నగర్ సౌత్ అండ్ ఈస్ట్ కాలనీ రజతోత్సవ వేడుకలు అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. గత 25 సంవత్సరాల నుండి ఎన్నో అభివృద్ధి పనులు జరుపుకోవడం జరిగింది. మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సిసి టివి కెమెరాలు సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు. కార్పొరేటర్ కే.రాజ్యలక్ష్మి సహాయ సహకారులతో కాలనీ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగింది. కాలనీ స్వాగత తోరణం కాలనీవాసులు అయినటువంటి ఏ.రవీంద్రనాథ్ సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ హాజరై మాట్లాడుతూ 25యేళ్లుగా కాలనీ అభివృద్ధికి సంక్షేమ సంఘం కృషి చేస్తోంది. అయితే ఈ రజతోత్సవం వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని, కాలనీవాసులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీకి కావాల్సిన మౌలిక సదుపాయాలు నాయకులకు అధికారుల దృష్టికి తీసుకువచ్చి అభివృద్ధి చేసుకోవడం ఐక్యమత్యంతో సాధించటం సంతోషకరం, మిగతా కాలనీలో కూడా ఇదే విధంగా తమ కాలనీ అభివృద్ధి పరచుకోవాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఇంచార్జ్ బద్దం పరుశురాం రెడ్డి, ఏ.నటరాజన్, కాలనీవాసులు అధ్యక్షులు పి.దశరథ్, ప్రధాన కార్యదర్శి ఎన్. సీతారాం రావు, ఉపాధ్యక్షులు శ్రీహరి, ఉపాధ్యక్షులు గుత్తి రాంచందర్, సెక్రెటరీ వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, అచ్యుత్ రావు, మోహన్ కుమార్, ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు జే.మంజుల రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.లహరిక, యువత అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి వికాస్ నేత, మనోజ్ రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

క్రిస్మస్ శాంతియుతంగా జరుపుకోవాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మల్కాజిగిరి : క్రిస్మస్ పర్వదినాన్ని శాంతి యుతంగా జరుపుకో వాలని మల్కాజిగిరి శాసన సభ్యులు రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాజధాని పాస్టర్ ఫెలోషిప్స్ ఆధ్వర్యంలో గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో జ్యోతి నగర్ కమ్యూనిటీ హాల్లో జరిగిన కార్యక్రమంలో మల్కాజిగిరి శాసనసభ్యులు రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బైరు అనిల్, బిఆర్ఎస్ నాయకులు హాజరై క్రిస్మస్ కేకులు కట్ చేశారు. ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

సీఐగా ముత్తు యాదవ్ బాధ్యతలు

విశాలాంధ్ర-రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సీఐగా ముత్తు యాదవ్ బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ సీఐగా చేసిన కాస్ట్రో రెడ్డి హైదరాబాద్ మల్టీజోన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు ఆయన స్థానం లో కూకట్పల్లి ట్రాఫిక్ సిఐగా పనిచేస్తున్న ముత్తు యాదవ్ ను నియమించారు బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ ముత్తు యాదవ్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు

అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం తగదు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కుత్బు ల్లాపూర్: అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడ దని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్‌లోని వార్డు నం.125 పరిధిలో ఉన్న రోడమేస్త్రీ నగర్ -కాలనీలో నెలకొన్న సీసీ రోడ్డు,డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించేందుకు స్థానిక శాసనసభ్యులు కెపి వివేకానంద సంబంధిత శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు.

ఈ సందర్భంగా కాలనీవాసులు రోడ్ల దుస్థితి, వర్షాకాలంలో నిల్వ ఉండే మురుగు నీరు, డ్రైనేజీ అడ్డంకుల వల్ల తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను నిశితంగా పరిశీలించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, జిహెచ్ఎంసీ అధికారులు తగిన చర్యలు చేపట్టి సీసీ రోడ్డు నిర్మాణం, డ్రైనేజ్ మరమ్మతులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రజల మౌలిక సదుపాయాలే ప్రథమ ప్రాధాన్యమని, రోడమేస్త్రీ నగర్ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని" స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిష్టప్ప, స్థానికులు షేక్ ముజ్జు, షేక్ అమీర్, ఫర్జానా బేగం, షమీమ్ బేగం, షాహ్ నవాజ్, శాదూల్, మొహసిన్, పార్టీ నాయకులు కస్తూరి బాలరాజు, కమలాకర్, తెలంగాణ సాయి మక్సూద్ అలీ, ఇబ్రహీం, ఇమ్రాన్, నాగేష్, మహేష్,చెట్ల వెంకటేశ్, మద్దెల సాయిబాబా, శివ నాయక్, బాబి చౌదరి, హనుమంత్ నాయక్, లక్ష్మణ్, జునైద్ మరియు కాలనీ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

ఆదరించండి... అభివృద్ధి చేస్తా: మురళీధర్ రెడ్డి

విశాలాంధ్ర- మొయినాబాద్ : మీ ఇంటి ఆడబిడ్డగా అండగా ఉంటా... ఒక్కసారి అవకాశమిచ్చి ఆదరించండి... ఉంగరం గుర్తుకు ఓటువేసి సర్పంచ్ గా గెలిపించాలని ఓటర్లను కనకమామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి దివ్య మురళీధర్ రెడ్డి అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె గురువారం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటువేసి గెలిపించాలని ఓటర్లకు ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామ ప్రజలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ... గ్రామంలోని వాడవాడల అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు వేయిస్తానని, అదేవిధంగా తాగునీటి సమస్య లేకుండా కృషిచేస్తానని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఏ సమస్య తలెత్తిన తన సమస్యగా భావించి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని వెల్లడించారు.

గ్రామంలో ఎవరి పెళ్లిళ్లు అయినా వారికి ఆర్థికంగా ఆదుకుంటానని తెలిపారు. ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలకు రూ.5వేలు ఆర్థికసాయం అందజేస్తానని వెల్లడించారు. ఒక్కసారి ఆదరించి మీ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరు పాల్గొన్నారు.

ప్రజలందరికీ అందుబాటులో ఉంటా: వెంకటేష్ గౌడ్

విశాలాంధ్ర - మొయినాబాద్ : ఒక్కసారి అవకాశం కల్పించండి... ప్రజలందరికీ అందుబాటులో ఉంలోటానని బాకారం జాగీర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎల్గని వెంకటేష్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటువేసి గెలిపిస్తే మండలంలోని గ్రామాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. గ్రామంలోని నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ముందు ఉంటానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన ఫించన్లు మంజూరు చేయిస్తానన్నారు.

డ్రైనేజీలు, నిరంతర శుభ్రం చేయించడం, నిరుపేద ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తానని అన్నారు. ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ప్రజలందరికీ గడగడపకు ప్రచారం చేస్తూ ప్రజలతో మమేకమవుతు నిరుపేద ప్రజల సమస్యలు తర్చడానికి ఎన్నికల్లో వచ్చానని, ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఉంగరం గుర్తుకు ఓటువేయాలని అన్నివేళలా ప్రజలకు అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

ఆశీర్వదిస్తే సేవ చేస్తా: విష్ణువర్ధన్

విశాలాంధ్ర - మొయినాబాద్ : చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా ఆశీర్వదిస్తే సేవ చేస్తానని, గ్రామ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని సర్పంచ్ అభ్యర్థి మాదారం విష్ణువర్ధన్ పేర్కొన్నారు. గురువారం గ్రామంలో ఇంటింటా ప్రచారంలో భాగంగా తన మద్దతుదారులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఫుట్ బాల్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని వెల్లడించారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామంలో మౌళిక సదుపాయాలను కల్పిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పేదల సేవకు ముందుకు రావాలి

విశాలాంధ్ర-పటాన్ చెరువు: సమాజంలో పేదలకు సేవ చేయడానికి రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎం డి ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ పిలుపునిచ్చారు. గురువారం పటాన్ చెరువు పట్టణంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ కాలనీలకు చెందిన పేద మహిళల కుటుంబాలకు నిత్యవసర సరుకులను పృథ్వీరాజ్ అందజేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పృథ్వీరాజ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పటాన్ చెరువు పట్టణంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ అనాధ శవాలు ఉన్న అక్కడ ఎండిఆర్ ఫౌండేషన్ సభ్యులు హాజరై అనాధ శవాలకు ఆయా వర్గాల సంప్రదాయాలకనుగుణంగా సముచితంగా దహన సంస్కారాలు నిర్వహించడం ఎండిఆర్ ఫౌండేషన్ యొక్క ప్రత్యేకత అనీ కొనియాడారు. ప్రభుత్వాలు పేదల సంక్షేమానికి పథకాలు అందిస్తున్న పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలు అందరికి అందడం లేదని గుర్తు చేశారు. ప్రభుత్వ చేయూత అందరి కుటుంబాలకు ఎండిఆర్ ఫౌండేషన్ పెద్దన్న లాగా చేయూతను అందిస్తూ వారికి బాసటగా నిలుస్తుందని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం, అనాధలకు ఆర్థిక సహాయం, పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించినందుకు ఫీజుల చెల్లింపు, అనాధ మృతదేహాలకు గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించడం తదితరు అనేక అంశాలలో ఎండిఆర్ ఫౌండేషన్ మానవతా దృక్పథాన్ని చాటుకుంటూ పట్టణంలో సేవా తర్పణంలో ముందుంటుందన్నారు. సమాజంలో మానవత్వాన్ని నిలబెట్టే పనిలో ఎండిఆర్ ఫౌండేషన్ కృషి చేయడం సంతోషిదాయకమన్నారు. నేటి రాజకీయాలలో రాజకీయ నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆయా కాలనీలను, గ్రామాలను, వార్డులను దత్తత తీసుకొని వాటి అభివృద్ధికి కృషి చేసేందుకు పాటుపడాలని విన్నవించారు. సేవా తర్పణంతోనే నాయకులు రాజకీయాల్లో రాణించగలుగుతారని మానవసేవయే మాధవసేవ అన్న సూక్తికి ఎండిఆర్ ఫౌండేషన్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఆర్ ఫౌండేషన్ మధు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణానికి సందర్శకుల సందడి

విశాలాంధ్ర ప్రతినిధి - రంగారెడ్డి : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ స్టాళ్లు, కార్పొరేట్ కంపెనీల స్టాళ్లను నేడు (గురువారం) పెద్ద ఎత్తున సాధారణ ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు సందర్శించారు. నేడు ఉదయం నుండే పెద్ద సంఖ్యలో ఈ స్టాళ్లను దర్శించడానికి బారులు తీరారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు కార్యక్రమాలు "డిస్కవర్ తెలంగాణ: కల్చరల్ హెరిటేజ్ అండ్ నెక్స్ట్‌జెన్ టూరిజం" అనే అద్భుతమైన సదస్సుతో ప్రారంభమైంది. వివిధ కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. తెలంగాణ చరిత్ర, మ్యూజియం సంస్కృతి, పర్యాటక అభివృద్ధి, ఆహార సంస్కృతి తదితర విభిన్న కోణాల్లో విలువైన విశ్లేషణలను ఈ సదస్సులో పాల్గొన్న వక్తలు వివరించారు. తెలంగాణను ప్రపంచ స్థాయిలో ఒక సాంస్కృతిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశాలను వీరు వివరించారు. ఈ సదస్సులో డా. మామిడి హరి కృష్ణ, బిరద్ రాజారామ్, పి. పద్మావతి, గోపీ పాల్గొని మాట్లాడారు. అనంతరం, తెలంగాణ రైజింగ్- ఎంపవరింగ్ ఆల్, గ్రోవింగ్ టుగెదర్ అనే సదస్సులో ప్రముఖులు విద్యార్థులతో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా చేపట్టిన ప్రగతిని మరియు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలపై క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏరోస్పేస్, మూసీ రివర్ డెవలప్మెంట్, హ్యాండీ క్రాఫ్ట్స్, టూరిజం, ఎడ్యుకేషన్,,కరీంనగర్ ఇక్కత్, ఫిలిగ్రి,చేర్యాల పెయింటింగ్స్, సైబర్ క్రైమ్ చేదనలో ఉపయోగించే పలు ఆధునాతన పరికరాలు,డ్రోన్స్ , రోబో తదితర 27 కు పైగా స్టాళ్లను సందర్శకులు అత్యంత ఆసక్తిగా తిలకించారు. ప్రధానంగా, ఆధునిక పరికరాలు, వైమానిక అంశాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కాగా, శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటలవరకు ఈ గ్లోబల్ సదస్సు ను సందర్శించవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు.

19 నుంచి ఎస్‌బీఐ మెగా ప్రాపర్టీ షో

విశాలాంధ్ర, హైదరాబాద్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ హెూమ్ లోన్స్ మెగా ప్రాపర్టీ ఎక్స్‌పో ప్రచారాన్ని ప్రారంభించింది. హెూమ్ లోన్స్ మెగా ప్రాపర్టీ ఎక్స్‌పో ప్రచారంలో భాగంగా హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్. రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్లు రవి కుమార్ వర్మ, సతీష్ కుమార్ లు హైదరాబాద్ కోటిలో వున్న స్థానిక ప్రధాన కార్యాలయం నుండి ప్రచార వ్యాన్‌లను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిజిఎం ఎస్. రాధాకృష్ణన్ మాట్లాడుతూ, ఇప్పటివరకు హైదరాబాద్ సర్కిల్ ఆరుసార్లు ఇలాంటి ఎక్స్‌పోలను నిర్వహించిందని, ఈ నెల 19 నుంచి 21 వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లోని హాల్ నెం.4లో ఎస్‌బిఐ హెూమ్ లోన్స్ మెగా ప్రాపర్టీ ఎక్స్‌పో యొక్క 7వ ఎడిషన్‌తో సంప్రదాయంగా సాగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ సాధించాలనే లక్ష్యంతో క్రమంగా ముందుకు సాగుతోందని, తెలంగాణ రైజింగ్ 2047 మరియు విక్షిత్ భారత్ 2047 అనే దార్శనిక ఆశయాల కింద

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భాగస్వామిగా ఉన్నందుకు హైదరాబాద్ సర్కిల్ గత నెల నవంబర్ 30 నాటికి నాటికి 4 ట్రిలియన్ల వ్యాపారం అనే స్మారక మైలురాయిని దాటిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో 2.10 లక్షల గృహ రుణ కస్టమర్లతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సరళీకృతమైన మరియు వేగవంతమైన రుణ-మంజూరు వ్యవస్థలను ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. బిల్డర్లు మరియు గృహ కొనుగోలుదారులకు ఆకర్షణీయమైన నిర్మాణాలను అందించడం, బిల్డర్ టై-అప్‌లు మరియు కస్టమర్ల కోసం ఎండ్-టు-ఎండ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా డిజిటల్ ప్రాసెసింగ్, పీఎం ఏవై పథకం ద్వారా స్థిరమైన మరియు సరసమైన గృహాలకు మద్దతు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ మూడు రోజుల ప్రాపర్టీ షోలో 60కి పైగా ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయని తెలిపారు.

రేపే హెచ్‌పీఎల్ 2025 గ్రాండ్ ఫైనల్

విశాలాంధ్ర-శేరి లింగంపల్లి: హైదరా బాద్ పికిల్‌బాల్ లీగ్ (హెచ్‌పిఎల్) గ్రాండ్ ఫైనల్‌కు సిద్ధమవు తోంది. డిసెంబర్ 12న జరగబోయే ఈ అద్భుతమైన ఫైనల్ రాత్రి, క్రీడాభిమానులకు ఉత్సాహాన్ని, సంగీత ప్రియులకు ఆత్మను హత్తుకునే మ్యూజిక్‌ను అందించనుంది. ప్రఖ్యాత గాయకుడు లక్కీ అలీ ఛాంపియన్‌షిప్ రాత్రి లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నారు. డిసెంబర్ 10న ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని 'ది లీగ్'లో జరిగిన ప్లేఆఫ్ మ్యాచ్‌లు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ఎలిమినేటర్, క్వాలిఫైయర్ మ్యాచ్‌లలో నాలుగు ఫ్రాంచైజీలు హెూరాహెూరీగా తలపడ్డాయి. చివరకు, ఆల్ స్టార్స్, క్రెడికాన్ మావెరిక్స్ జట్లు టైటిల్ పోరుకు అర్హత సాధించి, ఫైనల్‌కు చేరుకున్నాయి. కేవలం ప్లేఆఫ్ మ్యాచ్‌లకే 1,500 మందికి పైగా ప్రేక్షకులు హాజరయ్యారు. దీంతో లీగ్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు మొత్తం ప్రేక్షకుల సంఖ్య 7,000 మందికి పైగా పెరిగింది. ఫైనల్ మ్యాచ్‌కు కూడా ప్రేక్షకుల సంఖ్య 9,000 దాటుతుందని అంచనా వేస్తున్నారు. ఈ స్థాయిలో మద్దతుతో, హెచ్‌పీఎల్ హైదరాబాద్‌లోని అత్యంత చురుకైన కొత్త క్రీడా ఉద్యమంగా నిరూపించుకుంది. మ్యాచ్ జరిగిన రోజులలో ఏర్పడిన వాతావరణం పికిల్‌బాల్ వృద్ధిని స్పష్టం చేసింది. ఒకప్పుడు చిన్న టోర్నమెంట్‌లకు పరిమితమైన ఈ క్రీడ, ఇప్పుడు నగరంలో కమ్యూనిటీ-ఆధారిత సాంస్కృతిక వేడుకగా మారిందని ఈ గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఈ తొలి సీజన్‌లో ఎనిమిది శక్తివంతమైన ఫ్రాంచైజీలు పాల్గొన్నాయి. అవి.. ఆల్ స్టార్స్, క్రెడికాన్ మావెరిక్స్, కీర్తి వారియర్స్, నంది ఛార్జర్స్, ది రాప్టర్స్, టెరామూర్ టైటాన్స్, స్ట్రాబ్రీ స్మాషర్స్, దాసోస్ డైనమోస్. ఈ జట్లన్నీ లీగ్‌కు స్థానిక శక్తిని, ఉత్సాహాన్ని అందించాయి. డిసెంబర్ 12న జరగబోయే ఈ గ్రాండ్ ఫైనల్ కేవలం ఒక ఛాంపియన్‌షిప్ మ్యాచ్ మాత్రమే కాదు, నగరానికి ఒక చారిత్రాత్మక క్రీడా, సాంస్కృతిక వేడుక కానుంది.

గీతం విద్యార్థినికి పీహెచ్డీ

విశాలాంధ్ర-పటాన్ చెరువు: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఎల్.శశికళ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'క్యూబీడీ విధానాన్ని ఉపయోగించి ఫార్మాస్యూటికల్ డోసేజ్ ఫారమ్ ల కోసం హెచ్ పీఎల్ సీ-యూవీ పద్ధతి అభివృద్ధి, ధ్రువీకరణ'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వందవాసి కోటేశ్వరరావు గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ శశికళ అధ్యయనం, ఔషధ భద్రత, సమర్థత, శక్తిని నిర్ధారించడంలో అధునాతన విశ్లేషణాత్మక సాంకేతికతల అభివృద్ధి చెందుతున్న పాత్రను ప్రముఖంగా ప్రస్తావిస్తోందని తెలిపారు. ఔషధ విశ్లేషణలో ఖచ్చితత్వం, పునరుత్పత్తి సామర్థ్యాన్ని బట్టి క్రోమాటోగ్రాఫిక్ పద్ధతుల ప్రాముఖ్యతను ఆమె పరిశోధన నొక్కి చెబుతుందన్నారు. ఇది ఉత్పత్తి నాణ్యత, గుర్తింపు, భద్రత కోసం బలమైన పద్ధతి ధృవీకరణను రుజువు చేసే నియంత్రణ ప్రాధాన్యతలతో కూడా సర్దుబాటు చేస్తుందని తెలియజేశారు. ఈ అధ్యయనం వాంకోమైసిన్ హెచ్ సీఎల్, బిలాస్టిన్ (బీఎల్ఎస్), పేరెంటరల్ ఉత్పత్తులలో ఫాస్ఫేట్ బఫర్ ఏజెంట్లు, డెఫెరిప్రోన్ యొక్క పరీక్ష కోసం యూవీ స్పెక్ట్రోఫోటోమెట్రిక్, ఆర్ పీ-హెచ్ పీఎల్ సీ పద్ధతులతో సహా ఎంపిక చేసిన, ఖచ్చితమైన, విశ్లేషణాత్మక పద్ధతులను విజయవంతంగా అభివృద్ధి చేసి ధ్రువీకరించినట్టు వివరించారు. ప్రతి పద్ధతిని డిజైన్ ద్వారా విశ్లేషణాత్మక నాణ్యత సాధనాలను ఉపయోగించి ఆప్టిమైజ్ చేయడంతో పాటు స్థిరత్వం, దృఢత్వాన్ని నిర్ధారించడానికి ఒత్తిడి అధ్యయనాల ద్వారా ధృవీకరించినట్టు తెలిపారు. బీఎల్ఎస్ కోసం తక్కువ ఖర్చుతో, దీర్ఘకాలిక స్థిరత్వ పద్ధతి, గ్రీన్-కెమిస్ట్రీ-సూత్రం ఫాస్ఫేట్ బఫర్ పద్ధతి, డెఫెరిప్రోన్ కోసం అత్యంత విశ్వసనీయ స్థిరత్వాని సూచించే పరీక్ష ముఖ్యాంశాలుగా పేర్కొన్నారు. డాక్టర్ శశికళ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు సహకరించాలి

విశాలాంధ్ర-శేరిలిం గంపల్లి: నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కొరకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ తో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే గారితో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మంజీరా డైమండ్ హైట్స్, ఎన్టీఆర్ నగర్, కేశవ నగర్, నేతాజీ నగర్, నల్లగండ్ల హుడా కాలనీ ప్రాంతాల్లో సీసీ రోడ్లు తీవ్రంగా దెబ్బతినడం వల్ల స్థానిక ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే కొత్త సీసీ రోడ్లను వేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ఇదే విధంగా ఇందిరా నగర్ బంజారా స్మశాన వాటికలో సీసీ రోడ్డు, బర్నింగ్ పాయింట్, లైటింగ్ ఏర్పాటు, మెయిన్ గేట్ నిర్మాణం, బోర్‌వెల్ రిపేర్ వంటి అత్యవసర పనులను కూడా వెంటనే పూర్తి చేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు. అనంతరం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఓపెన్ జిమ్, లైట్ల ఏర్పాటు, బఫెలో లేక్ బ్యూటిఫికేషన్ వంటి పౌరహిత్య అభివృద్ధి పనుల కోసం జిహెచ్‌ఎంసి%-%సిఎస్ఆర్ నిధులు కేటాయించాలని కోరారు. ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే సానుకూలంగా స్పందిస్తూ, తక్షణ అంచనాలు చేయించి అవసరమైన నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై,కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ఎల్లేష్, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ శివ పాలేపు, వైస్ ప్రెసిడెంట్ దేవేంద్ర, జనరల్ సెక్రటరీ శృతి, కల్చరల్ సెక్రటరీ వీనస్, ఇందిరా నగర్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి నాయక్, ఉపాధ్యక్షుడు ధనరాజు నాయక్, జనరల్ సెక్రటరీ సంజయ్ నాయక్, ట్రెజరర్ రాజు నాయక్, సీనియర్ నాయకులు తిరుపతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్య సాధనకు

యువత కీలక పాత్ర పోషించాలి

విశాలాంధ్ర, హైదరాబాద్ : తెలంగాణ రైజింగ్ 2047 కల సహకారానికి యువత పాత్ర ముఖ్యమని, అందుకు అనుగుణంగా మారుతున్న కాలానికి తగ్గట్టుగా యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోని అనుకున్న లక్ష్యాలను సాధించుటకు అనేక సవాళ్ళను అధిగమించి ముందుకు సాగాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ అన్నారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణలో భాగంగా10వ తేదీ నుండి 13వ తేదీ వరకు కళాశాల విద్యార్థులు, ప్రజలు ఎక్కువ సంఖ్యలో ప్లీనరీ సెషన్స్ పాల్గొంటున్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇందిరా ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాల 300 మంది, ఎంఏఎం మోడల్ జూనియర్ కళాశాల నుండి 250 మంది, మహబూబియా మహిళా జూనియర్ కళాశాల నుండి 250 మంది విద్యార్థులను తెలంగాణ రైజింగ్ సదస్సులో ప్రదర్శిస్తున్న అన్ని అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి జిల్లా కలెక్టర్ సూచనల మేరకు నోడల్ అధికారి పర్యవేక్షణలో సమ్మిట్ లో పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సదస్సులో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటుచేసిన స్టాల్స్‌లలో ప్రదర్శిస్తున్న అన్ని అంశాల ఆసక్తిగా విద్యార్థులు తిలకించి అనేక ప్రశ్నలను నిపుణుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని, చిన్నచిన్న సమస్యలకు కృంగిపోకుండా, దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని ఆమె సూచించారు, ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నందున అదే స్ఫూర్తితో తెలంగాణ రైసింగ్ లక్ష్యాలను సాధించుటలో కూడా భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. భారత ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి జ్వాలా గుప్తా మాట్లాడుతూ తెలంగాణ రైసింగ్ 2047 విజన్ ను ఎంచుకోవడం అభినందనీయమని ,తెలంగాణ నుండి ఒలంపిక్ పథకాలను సాధించే విధంగా క్రీడలలో ఆసక్తి కలిగిన యువత కఠినమైన శిక్షలు పొంది దృఢ సంకల్పంతో కృషి చేసి లక్ష్యాలను సాధించి , రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను మరింతగా పెంచాలని ఆమె ఉద్బోధించారు. ఈ సందర్భంగా తెలంగాణ చరిత్ర పై మామిడి హరికృష్ణ ప్రసంగిస్తూ ప్రపంచ దేశాల్లోనే హైదరాబాద్కు ప్రత్యేక గుర్తింపు ఉందని ,తెలంగాణ చరిత్ర మహోన్నతమైనదని సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని, చార్మినార్ వేయి స్తంభాల గుడి లాంటి వంటి కట్టడాలకు ప్రత్యేకత గుర్తింపు పై వివరించారు. యునెస్కో చైల్డ్ ప్రొటెక్షన్ కన్సల్టెంట్ డేవిడ్ రాజ్ ప్రసంగిస్తూ యువత సోషల్ మీడియా లో వ్యక్తిగత సమాచారం అప్లోడ్ చేయవద్దని తద్వారా అనేక సమస్యలు తలెత్తుటకు అవకాశం ఉంటుందని యువతకు సూచించారు, వివిధ రంగాల్లో గల నిపుణులు పలు అంశాలపై యువతకు దిశా నిర్దేశం చేశారు, అలాగే ప్రస్తుతము ఆధునిక యుగంలో విద్య పట్ల నిర్లక్ష్యం చేయరాదని , విద్య ద్వారానే సమాజంలో పేరు ప్రతిష్టలు గౌరవం సంపద సాధించ వచ్చని, ఇంటర్నెట్ వాడకాల్లో మంచి అంశాలనే పరిగణలోకి తీసుకోవాలని అలాగే సైబర్ క్రైమ్ బారిన పడకుండా జాగ్రత్తగా వహించాలని , రీల్స్ చేయడం వేరు, నిజజీవితం వేరే అని నేటి యువత గ్రహించాలని వివరించారు. ఈ సందర్భంగ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా విద్యార్థులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొని పలు అంశాలపై కూలంకుషంగా వివరించిన వారికి శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సెక్రెటరీ అనితా రామచంద్రన్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య, డైరెక్టర్ శృతి ఒఝా, సిడిపిఓ (నోడల్ ఆఫీసర్) సుమలత, కోఆర్డినేషన్ అధికారి సాయి ప్రసాద్, ప్రిన్సిపాల్ హిమబిందు, కాలేజ్ సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి పర్యటనపై అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో, మేడ్చల్-మల్కాజిగిరి : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిదికై ఈనెల 17, న హైదరాబాద్ రానున్న నేపథ్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయా శాఖల అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. రాష్ట్రపతి రాక నేపథ్యంలో జిల్లాలోని ఆయా శాఖల అధికారులతో గురువారం జిల్లా కలెక్టరేట్ విసి హాల్‌లో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 17న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిదికి హైదరాబాద్‌కి రానున్నారని తెలిపారు. రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో జిల్లాలోని హకీంపేట ఎయిర్‌పోర్టుకు ముందుగా చేరుకొంటారని అక్కడ నుంచి బొల్లారంకు రోడ్డు మార్గం ద్వారా వెళ్తారని కలెక్టర్ అధికారులకు వివరించారు. ఈ నేపథ్యంలో హకీంపేట ఎయిర్ పోర్టులో రాష్ట్రపతి రాక సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి శీతాకాల విడిదికి వస్తున్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికార యంత్రాంగం అవసరమైన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని అలాగే తిరిగి వెళ్ళే వరకు అప్రమత్తంగా ఉండాలని సమీక్ష సమావేశంలో కలెక్టర్ అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు చేశారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్టులో జిల్లా అటవీ శాఖ అధికారి ఆధ్వర్యంలో మంచి మొక్కలు, ప్లాంటేషన్ చేయడంతో పాటు రాష్ట్రపతి వెళ్ళే సమయంలో రోడ్లకు ఇరువైపులా అందమైన మొక్కలను ఉంచాలని ఈ విషయంలో అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ఎయిర్పోర్టుతో పాటు ఆయా ప్రాంతాల్లో అవసరమైన చోట మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని తూంకుంట మున్సిపల్ కమిషనర్ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందితో పాటు అవసరమైన మందులు, మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఉమా గౌరికి తెలిపారు. రాష్ట్రపతి హకీంపేట ఎయిర్ పోర్టు నుంచి బొల్లారం వెళ్ళే రహదారిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా గుంతలను పూడ్చివేయడం, కొత్తగా రోడ్డు వేయడం చేయాలని ప్రయాణం ఇబ్బందులు లేకుండా జరిగేలా చర్యలు చేపట్టాలని రోడ్లు, భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ మూర్తి కు కలెక్టర్ సూచించారు. హకీంపేట ఎయిర్పోర్టుకు రాష్ట్రపతి వచ్చినప్పటి నుంచి తిరిగి వెళ్ళేంత వరకు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అందు కోసం ముందస్తుగా అవసరమైన సిబ్బందితో పాటు జనరేటర్ను కూడా అందుబాటులో ఉంచుకోవాలని ట్రాన్స్కో ఎస్ఈకి సూచించారు. హకీంపేట ఎయిర్పోర్టు నుంచి రోడ్డు మార్గాన రాష్ట్రపతి బయలుదేరి వెళ్ళే సమయంలో అవసరమైన బందోబస్తు కల్పించడంతో పాటు ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని పోలీసు అధికారులకు వివరించారు. అలాగే ఎయిర్ పోర్టులో అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఉంచాలని ఫైర్ ఆఫీసర్ ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎయిర్పోర్టుతో పాటు రాష్ట్రపతి వెళ్ళే మార్గంలో అవసరమైన శానిటేషన్ను సంబంధిత మున్సిపల్ కమిషనర్లు చూసుకోవాలని ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసమూర్తి, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీధర్, ట్రాఫిక్ ఎసిపి వెంకట్ రెడ్డి, అటవీ శాఖ అధికారి వేణు మాధవ్, ఫైర్ అధికారి జయకృష్ణ, అల్వాల్ ఎస్హెచ్ఓ ప్రశాంత్, ఫుడ్ సేఫ్టీ అధికారి నిలీష, తూంకుంట మున్సిపల్ కమీషనర్ జ్యోతి, శామీర్ పేట్ తహసీల్దార్ సంయుక్త తదితరులు పాల్గొన్నారు.

డైసన్ హష్‌జెట్ ప్యూరిఫైయర్ కాంపాక్ట్ పరిచయం

ముంబయి: డైసన్ గురువారంనాడు డైసన్ హష్‌జెట్ ప్యూరిఫైయర్ కాంపాక్ట్‌ను ప్రారంభించింది. ఇది అధిక-వేగ వాయుప్రసరణ, విస్పర్-క్వైట్ ఆపరేషన్, ఐదు సంవత్సరాల వరకు 360%శీ% ఎలక్ట్రోస్టాటిక్ పార్టిక్యులేట్ ఫిల్టర్ లైఫ్‌తో మొత్తం గది శుద్ధీకరణను అందించడానికి రూపొందిన తదుపరి తరం ఎయిర్ ప్యూరిఫైయర్. డైసన్ కొత్త హష్‌జెట్ నాజిల్‌ను కలిగి ఉన్న ఈ ప్రయోగం డైసన్ ఐకానిక్ ఎయిర్ మల్టిప్లైయర్ టెక్నాలజీ నుండి సాహసోపేతమైన చర్యను సూచిస్తుంది. ఇది గాలి శుద్ధీకరణ పనితీరు, డిజైన్ కొత్త యుగాన్ని పరిచయం చేస్తుంది. భారతదేశం తీవ్రమవుతున్న గాలి నాణ్యత సమస్యలను ఎదుర్కొంటూనే ఉంది. ముఖ్యంగా గరిష్ట కాలుష్యం, శీతాకాలపు పొగమంచు సమయంలో, బెడ్‌రూమ్‌లు, కాంపాక్ట్ లివింగ్ ఏరియాలు వంటి ఇండోర్ స్థలాలు చిక్కుకున్న కణ పదార్థం, అలెర్జీ కారకాలకు ముఖ్యంగా హాని కలిగిస్తాయి. ఆధునిక భారతీయ గృహానికి శక్తివంతమైన శుద్ధీకరణ, తెలివైన సెన్సింగ్, విస్పర్ నిశ్శబ్ద పనితీరు ద్వారా ఈ సవాళ్లను పరిష్కరించడానికి డైసన్ హష్‌జెట్ ప్యూరిఫైయర్ కాంపాక్ట్ రూపొందించబడింది. డైసన్ హష్‌జెట్ ప్యూరిఫైయర్ కాంపాక్ట్ ఒక కీలకమైన డిజైన్ పరిణామాన్ని సూచిస్తుంది.

వివో స్విచ్ ఆఫ్ స్టడీ 2025 సంచలన నివేదిక విడుదల

ముంబయి: 'తల్లిదండ్రులు-పిల్లల సంబంధాలపై అధిక స్మార్ట్‌ఫోన్ వినియోగ ప్రభావం' అనే దాని వార్షిక స్విచ్ ఆఫ్ రిపోర్ట్ అవగాహన ఏడవ ఎడిషన్‌ను వివో ఇండియా గురువారం విడుదల చేసింది. ఈ నివేదిక మీ ప్రియమైనవారితో ఎక్కువ సమయం గడపడానికి ప్రాధాన్యతనిచ్చే పెద్ద స్విచ్ ఆఫ్ చొరవలో భాగం. డిజిటల్ కనెక్టివిటీ రోజువారీ జీవితంలోకి లోతుగా అల్లుకున్నందున, కుటుంబాలు మారుతున్న డిజిటల్ ప్రవర్తనకు ఎలా అనుగుణంగా ఉన్నాయో అధ్యయనం అన్వేషిస్తుంది. 72% మంది పిల్లలు విందు సమయంలో తమ తల్లిదండ్రులతో ఎక్కువ సమయం గడుపుతున్నారని అధ్యయనం హైలైట్ చేస్తుంది. ఫోన్‌లను పక్కన పెట్టినప్పుడు సంభాషణలు సులభంగా, మరింత అర్థవంతంగా అనిపిస్తాయని 91% మంది పిల్లలు చెబుతున్నారు. సాంకేతికతను బుద్ధిపూర్వకంగా ఉపయోగించుకోవాలని, ప్రియమైనవారితో లోతైన సంబంధాలను ఏర్పరచుకోవాలని సర్వే ప్రజలను ప్రోత్సహిస్తుంది. 72% తల్లిదండ్రులు, 30% మంది పిల్లలు తల్లిదండ్రులు విందులో ఫోన్‌లను తనిఖీ చేయడం సంభాషణకు ప్రధాన నిరోధకంగా పేర్కొన్నారు. ఫోన్‌లను పక్కన పెట్టినప్పుడు విందు సమయం వారి బలమైన బంధన క్షణంగా మారుతుందని తల్లిదండ్రులు, పిల్లలు భావిస్తున్నారు. 67% మంది పిల్లలు తల్లిదండ్రులు బిజీగా ఉన్నందున వారు ఏఐ వైపు మొగ్గు చూపుతున్నారని చెబుతున్నారు, దీని ఫలితంగా వారు తమ తల్లిదండ్రులతో తక్కువ మాట్లాడతారు.

ఎయిర్‌బస్‌తో రాంగ్సన్స్ ఏరోస్పేస్ దీర్ఘకాలిక అవార్డు

ముంబయి: ఫ్లూయిడ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్, కమ్యూనికేషన్స్ సిస్టమ్స్, థర్మల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్‌లో వ్యూహాత్మక సామర్థ్యాలతో ప్రముఖ భారతీయ ఏరోస్పేస్, డిఫెన్స్ సొల్యూషన్స్ ప్రొవైడర్ అయిన రాంగ్సన్స్ ఏరోస్పేస్, ఎయిర్‌బస్‌తో దీర్ఘకాలిక అవార్డును గెలుచుకుంది. ఈ మైలురాయి హై-ప్రెసిషన్ ఏరోస్ట్రక్చర్స్, అడ్వాన్స్‌డ్ ఏరోస్పేస్ సిస్టమ్స్‌లో విశ్వసనీయ ప్రపంచ భాగస్వామిగా కంపెనీ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది.

ఎయిర్‌బస్‌లో ఏరోస్ట్రక్చర్స్ ప్రొక్యూర్‌మెంట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆలివర్ కొక్విల్, రాంగ్సన్స్ ఏరోస్పేస్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో పవన్ రంగా ఈ అవార్డు లేఖపై అధికారికంగా సంతకం చేశారు, ఇది రెండు సంస్థల మధ్య కొనసాగుతున్న వ్యూహాత్మక సహకారంలో కీలకమైన క్షణాన్ని సూచిస్తుంది. ఈ దీర్ఘకాలిక పరిధిలో, రాంగ్సన్స్ ఏరోస్పేస్ ఎయిర్‌బస్ ఏ320 ఫ్యామిలీ కోసం కీలకమైన ఏవియేషన్ ట్యూబ్‌లు, డక్ట్ అసెంబ్లీలను తయారు చేసిన మొదటి భారతీయ టైర్-1 కంపెనీ అవుతుంది. ఈ భాగస్వామ్యం ప్రపంచ ఏరోస్పేస్ విలువ గొలుసులో భారతదేశం పెరుగుతున్న పాత్రను నొక్కి చెబుతుంది. ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్, తయారీ పరిష్కారాలను స్థాయిలో అందించగల రాంగ్సన్స్ ఏరోస్పేస్ సామర్థ్యాన్ని హైలైట్ చేస్తుంది.

బెంగళూరులో కాగ్నిజెంట్ ఏఐ ల్యాబ్, కాగ్నిజెంట్ మూమెంట్ స్టూడియో ఆవిష్కరణ

బెంగళూరు: కాగ్నిజెంట్ గురువారం బెంగళూరులో కొత్త కాగ్నిజెంట్ మూమెంట్ స్టూడియోతో పాటు తన ఇండియా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ల్యాబ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది కంపెనీ ఏఐ బిల్డర్ వ్యూహాన్ని అభివృద్ధి చేసే ఒక ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పరుస్తుంది. ల్యాబ్, స్టూడియో రెండూ కాగ్నిజెంట్ 2023లో రాబోయే మూడు సంవత్సరాలలో జనరేటివ్ ఏఐలో 1 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని ప్రకటించిన నిబద్ధతలో భాగం. ఇండియా ఏఐ ల్యాబ్ శాన్ ఫ్రాన్సిస్కోలోని కాగ్నిజెంట్ ఏఐ ల్యాబ్‌ను విస్తరించింది. దీనికి ఇటీవల 61వ యూఎస్ పేటెంట్ మంజూరు చేయబడింది. కాగ్నిజెంట్ మూమెంట్ స్టూడియో అనేది కంపెనీ డిజిటల్ అనుభవ సాధనలో భాగం, ఇది క్లయింట్‌లు కస్టమర్ అనుభవాన్ని తిరిగి ఊహించుకోవడానికి, వృద్ధిని పెంచడానికి ఏఐని ఉపయోగించుకోవడంలో సహాయపడుతుంది. ల్యాబ్, స్టూడియో కలిసి వ్యాపారానికి సిద్ధంగా ఉన్న బహుళ-ఏజెంట్ వ్యవస్థలు, ఏఐ నిర్ణయ సామర్థ్యాలు, బాధ్యతాయుతమైన ఏఐ, ఏఐ-కోసం, మంచి చొరవలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెడతాయి. "కాగ్నిజెంట్ "ఏఐ బిల్డర్"గా వ్యవహరించడం ద్వారా ఎంటర్‌ప్రైజ్ ఏఐలో కీలక పాత్ర పోషిస్తుందని కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్ ఎస్ అన్నారు.

జెడ్47-బీసీజీ నివేదిక: 5 వ్యూహాత్మక రంగాలపై దృష్టి

న్యూఢిల్లీ: భారతదేశం 2047 నాటికి ప్రపంచ పారిశ్రామిక శక్తిగా ఎదగడానికి సిద్ధంగా ఉంది. జీడీపీలో తయారీ రంగ వాటాను నేటి సుమారు 17 శాతం నుండి దాదాపు 25 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకాల వంటి ప్రధాన కార్యక్రమాలు దేశీయ సామర్థ్యాన్ని వేగంగా విస్తరిస్తున్నాయి. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ), జెడ్47 సంయుక్తంగా రూపొందించిన 'డిజిటైజింగ్ మేక్ ఇన్ ఇండియా 3.0' అనే కొత్త నివేదిక, ఎలక్ట్రానిక్స్, రక్షణ, ఆటోమోటివ్, ఈవీ, ఇంధనం, ఫార్మాస్యూటికల్స్ అనే ఐదు రంగాలు 2047 నాటికి 25 ట్రిలియన్ డాలర్ల పారిశ్రామిక అవకాశానికి ఎలా పునాది వేయగలవో వివరిస్తుంది. "తయారీ రంగంలో ప్రపంచ స్థాయిలో తన స్థానాన్ని పునర్నిర్వచించుకోవడానికి భారతదేశానికి ఇది ఒక అపూర్వమైన అవకాశం," అని బీసీజీ మేనేజింగ్ డైరెక్టర్, భాగస్వామి నటరాజన్ శంకర్ అన్నారు. "సాహసోపేతమైన విధాన నిర్ణయాలు, ఈవీలు, అధునాతన ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలలో పెరుగుతున్న డిమాండ్‌తో, భారతదేశం అన్ని రంగాలలో నాయకత్వం వహించడానికి అవసరమైన పునాదిని మరియు ముందుకు సాగే వేగాన్ని రెండింటినీ నిర్మిస్తోంది.

నవీ ముంబైలో లె మెరిడియన్ హెూటల్స్ అండ్ రిసార్ట్స్ అరంగేట్రం

నవీ ముంబై: మారియట్ బోన్‌వోయ్ 30కి పైగా అసాధారణ హెూటల్ బ్రాండ్‌ల గ్లోబల్ పోర్ట్‌ఫోలియోలో భాగమైన లె మెరిడియన్ హెూటల్స్ అండ్ రిసార్ట్స్, ముంబై లో లె మెరిడియన్ హెూటల్స్ అండ్ రిసార్ట్స్‌ను గర్వంగా ప్రారంభించింది. లె మెరిడియన్ నవీ ముంబై అనేది లె మెరిడియన్ బ్రాండ్ సమకాలీన వ్యక్తీకరణ - కళ, డిజైన్, గమ్యస్థానాన్ని రూపొందించే రోజువారీ క్షణాలలో ప్రేరణ పొందే సాంస్కృతికంగా ఆసక్తిగల, అభివృద్ధి చెందిన ప్రయాణీకుల కోసం రూపొందింది. నవీ ముంబై అభివృద్ధి చెందుతున్న పట్టణ ప్రకృతి దృశ్యంలో, లే మెరిడియన్ నవీ ముంబై దాని ప్రశాంతమైన డిజైన్ సెన్సిబిలిటీ, విశాలమైన వీక్షణలు, క్షణాన్ని ఆస్వాదించడంపై బ్రాండ్ యొక్క ప్రత్యేక ప్రాధాన్యత ద్వారా నగరాన్ని సులభంగా ఆస్వాదించడానికి అతిథులను ఆహ్వానిస్తుంది. నగరంలోని ఎత్తైన హెూటళ్లలో ఒకటిగా, ఇది ప్రపంచ నైపుణ్యాన్ని మరియు దాని శక్తివంతమైన పొరుగు ప్రాంతాలు మరియు సాంస్కృతిక టచ్‌పాయింట్‌ల ద్వారా రూపొందించబడిన ప్రాంతం యొక్క విలక్షణమైన తీరప్రాంత లక్షణాన్ని ఒకచోట చేర్చుతుంది. కీలకమైన వ్యాపార కేంద్రాలకు మరియు దాదాపు 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాబోయే నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయానికి సజావుగా ప్రాప్యతతో, ఈ హెూటల్ విశ్రాంతి ప్రయాణికులకు ఆకర్షణీయమైన చిరునామాగా మారడానికి సిద్ధంగా ఉంది.

డివిజన్ల విభజన గందరగోళం

విశాలంధ్ర, మల్కాజిగిరి : ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ చుట్టు ఉన్న మున్సిపల్ కార్పొరేటషన్లు, మున్సిపాలిటీలను గ్రేటర్‌లో విలీనం చేశారు. దీంతో డివిజన్‌ల విభజనకు అధికారులు శ్రీకారం చుట్టారు. గెజిట్ నోటీఫికేషన్ కూడ విడుదల చేశారు. అయితే కొన్ని డివిజన్‌లను రెండుగా మరి కొన్ని డివిజన్‌లను ఎక్కువ ఓటర్లు ఉన్నప్పటికి విభజన జరగకపోవడంపై పలువురు నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ విభజన ఏ ప్రాతిపాదికన జరిగిందో తెలియజేయాలని మల్కాజిగిరి సర్కిల్ అదికారులను అడగ్గా వారు ఎలాంటి సమాదానం ఇవ్వని పరస్థితి నెలకొంటుంది. కాలనీల వారిగా విభజించారా, లేక ఓటర్ల వారిగి విభజించారా అనేది స్పష్టత లేకుండా ఉందని పలువురు నాయకులు పేర్కొంటున్నారు. నోటీస్ బోర్డులపై గెజిట్‌ను ప్రదర్శించినప్పటికి ఆయా డివిజన్‌కు సంబంధించిన మ్యాప్‌లను ప్రదర్శించకపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నిస్తున్నారు. గెజిట్‌లో కేవలం సరిహద్దు కాలనీల పేర్లు పేర్కొనడం చూస్తే వాస్తవాలను పరిగణలోకి తీసుకుండా డివిజన్‌లను రూపకల్పన చేసినట్లుగా ఉందని, అభ్యంతరాలను స్వీకరించేందుకు కేవలం వారం రోజులు పెట్టడం సరికాదని, మరికొంత కాలం పెంచాలని నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో ఉప కమిషనర్‌తో కార్పొరేటర్ సునిత రాముయాదవ్, నాయకులు రాము యాదవ్, దన్‌రాజ్ తదితరులు చర్చించారు.

అనుబంధ కంపెనీలను లాభదాయకంగా నిర్వహించాలి

విశాలాంధ్ర, హైదరాబాద్ : సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా గ్రీన్ ఎనర్జీ మరియు క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో రెండు కొత్త అనుబంధ సంస్థల ఏర్పాటుకు పేర్లను రిజర్వు చేయించింది. దేశ విదేశాల్లో చేపట్టనున్న సోలార్ విద్యుత్తు తదితర పునరుత్పాదక విద్యుత్తు ప్లాంట్ల నిర్వహణ కోసం సింగరేణి గ్రీన్ ఎనర్జీ కంపెనీ లిమిటెడ్ అనే పేరుతో ఒక అనుబంధ సంస్థ పేరును, అలాగే విదేశాలలో ఖనిజాల తవ్వకం ముఖ్యంగా కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ తదితర వ్యాపారాల నిర్వహణ కోసం సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ అనే పేరుతో మరొక అనుబంధ సంస్థ రిజర్వు చేయించడం జరిగింది. గత నెలలో ఈ రెండు అనుబంధ కంపెనీల పేర్ల కోసం మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్‌కు అనుబంధంగా ఉన్న రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌లో దరఖాస్తు చేయగా ఇటీవల ఈ రెండు పేర్ల రిజర్వేషన్ కు అనుమతిని మంజూరు చేస్తున్నట్లు సంబంధిత శాఖ అధికారులు ఒక లేఖ ద్వారా తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు దిశా నిర్దేశంలో సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవ, కృషితో ఈ రెండు అనుబంధ కంపెనీలను ఏర్పాటు దిశగా పేర్లను రిజర్వు చేసుకునే ప్రక్రియ పూర్తయింది. కాగా ఈ రెండు కొత్త అనుబంధ సంస్థల ఏర్పాటుపై కేంద్ర బొగ్గు శాఖ కూడా సానుకూలంగా స్పందించింది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అండర్ సెక్రటరీ ప్రదీప్ రాజ్ నయన్ సింగరేణి సంస్థకు లేఖ రాస్తూ సింగరేణి సంస్థ రెండు అనుబంధ సంస్థలను ఏర్పాటు చేసుకుంటున్న విషయాన్ని గుర్తిస్తున్నామని, ఆ సంస్థలు లాభదాయకంగా వ్యాపారాలు కొనసాగించాలని సూచిస్తున్నట్లు పేర్కొన్నారు. మొత్తం మీద చూస్తే గత 13 దశాబ్దాలుగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పేరుతో మాత్రమే నడుస్తున్న కంపెనీ ఇప్పుడు మరో రెండు అనుబంధ సంస్థలతో అంతర్జాతీయ స్థాయికి ఎదగడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని భావిస్తున్నారు.

19 నుంచి 'హైడ్.ఆర్ట్ 2025'

విశాలాంధ్ర-శేరిలిం గంపల్లి: మహా సాంస్కృతిక వేడుక 'హైడ్.ఆర్ట్ 2025' ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు నానక్‌రామ్‌గూడలోని నవనామీ గ్రూప్ ఈయాన్ హైదరాబాద్‌లో వైభవంగా నిర్వహించనున్నట్లు హైడ్.ఆర్ట్ షో డైరెక్టర్ అన్నపూర్ణ మడిపడిగ తెలిపారు. ఈ వివరాలు తెలిపేందుకు జూబ్లీ హిల్స్, కావూరి హిల్స్ లో ఉన్న ఏక్ చిత్ర ఆర్ట్ గ్యాలరీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో ప్రత్యేక గుర్తింపు గల ఆర్ట్ ఫెస్టివల్ అవసరమని భావించామన్నారు. ఈ సాంస్కృతిక వేడుక ఆ లోటును పూరిస్తోందన్నారు. ఈ మహత్తర వేడుక ప్రతిభావంతులైన కళాకారులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చే వేదికగా నిలుస్తోందన్నారు. 200 మందికి పైగా కళాకారులతో ఈ ఫెస్టివల్ నగరంలో జరగనున్న అతిపెద్ద కళా వేడుకలలో ఒకటిగా నిలవనుందని చెప్పారు. ఇందులో ప్రసిద్ధ కళాకారుల మాస్టర్‌పీసులతో పాటు హైదరాబాద్‌కు చెందిన 35 మంది అత్యుత్తమ కళాకారుల ప్రత్యేక ప్రదర్శన కూడా ఉంటుందన్నారు. కీర్తనం ద్వారా కళా రంగంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తెలుగు కళాకారులను సత్కరించనున్నామని చెప్పారు. కొత్త తరాలకు వాళ్ల విశిష్టతను తెలియజేయడమే మా లక్ష్యమన్నారు. అదృశ్యమవుతున్న ఆర్ట్ ఫార్మ్‌పై డాక్యుమెంటరీలు ప్రదర్శించి మన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మూడు రోజుల ఈ కళా వేడుకలో ప్రేక్షకులకు నాలుగు ఆసక్తికర వర్క్‌షాప్‌లు, ఇంటరాక్టివ్ ఆర్ట్ సెషన్, ఫోక్ ఆర్ట్ నుంచి ఆర్ట్ యాజ్ అన్ ఇన్వెస్ట్మెంట్ వరకు విభిన్న అంశాలపై ప్యానల్ చర్చలు, సంప్రదాయ, జానపద కళలను ప్రతిబింబించే ప్రెజెంటేషన్లు, డాక్యుమెంటరీలు అందుబాటులో ఉంటాయన్నారు. రెండో రోజు, ప్రముఖ కార్టూనిస్టు శంకర్ పామర్తి మహాత్మా గాంధీపై రూపొందించిన 150 చిత్రాల ప్రత్యేక పుస్తక ఆవిష్కరణ కూడా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా హైడ్.ఆర్ట్ ఫౌండర్ హసన్ మాట్లాడుతూ ముంబై, ఢిల్లీ, బెంగళూరు వంటి నగరాల్లో జరిగే ఉన్నత స్థాయి ఆర్ట్ షోల మాదిరిగా హైదరాబాదులో కూడా ప్రీమియం ప్రదర్శనలు జరగాలన్న అవసరాన్ని గుర్తించామన్నారు. ఇవి స్థానిక కళాకారుల ఎకోసిస్టంను మాత్రమే కాకుండా, వారిని నగరం దాటి విస్తృత గుర్తింపుకు తీసుకెళ్లడానికి కూడా ఉపకరిస్తాయని చెప్పారు. అదే సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ కళాకృతులను హైదరాబాదుకే తీసుకువచ్చే ఒక వేదిక కూడా నిలుస్తోందని తెలిపారు.

పిల్లల సాధికారత, రైతు సముదాయాల బలోపేతం 'మేక్ దెమ్ షైన్'

విశాలాంధ్ర-జూబ్లీహిల్స్: జీవవిజ్ఞాన రంగాల్లో విశ్వవ్యాప్తమైన గుర్తింపు కలిగిన సంస్థ "బేయర్", తన నూతన సామాజిక కార్యక్రమం "నాటివో %-% మేక్ దెమ్ షైన్" ప్రారంభించినట్టు ప్రకటించింది. భారతదేశంలోని రైతు కుటుంబాల్లోని పిల్లలకు అభ్యాసన మార్గాలను అందించాలనే ధ్యేయంతో ఈ సామాజిక ప్రభావ కార్యక్రమం రూపుదిద్దుకుంది. ప్రతి పిల్లవాడు ఎక్కడ జన్మించినా, తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగే అవకాశం పొందాలి అనే విశ్వాసం మీద ఈ కార్యక్రమం ఆధారపడి ఉంది. ఆసక్తిని రగిలించే, అనుభవాత్మకమైన చదువు ద్వారా గ్రామీణ యువతలో ఆత్మవిశ్వాసం, కుతూహలం, నైపుణ్యాలను పెంపొందించడం దీని లక్ష్యం. గత 15 ఏళ్లుగా, బేయర్ యొక్క ప్రముఖ శిలీంద్రనాశిని బ్రాండ్ 'నాటివో' నాణ్యమైన , నమ్మకమైన, రాజీలేని పంట రక్షణను అందించడం ద్వారా భారత రైతుల విశ్వాసాన్ని గెలుచుకుంది.

నట్స్‌తో చేసిన కుకీలను విడుదల చేసిన సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్

హైదరాబాద్: సన్‌ఫీస్ట్ వారి సరికొత్త ఆఫరింగ్ గా మామ్స్ మ్యాజిక్ ఘీ రోస్టెడ్ నట్స్ కుకీ లు నిలుస్తాయని ఐటీసీ లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్ బిస్కెట్లు కన్ఫెక్షన్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కవితా చతుర్వేది అన్నారు. ఈ విడుదలతో, ఈ బ్రాండ్ వినియోగదారులను నెయ్యిలో వేయించిన నట్స్ కుకీల యొక్క అద్వితీయమైన రుచిని తిరిగి కనుగొనమని ఆహ్వానిస్తుం దన్నారు. ఇందులో జీడిపప్పులు మాత్రమే కాకుండా బాదం కూడా ఉంటుంది, అమ్మ ఇష్టపడే విధంగా తయారు చేయబడింది. తరతరా లుగా, తల్లులు ఒక సాధారణ సత్యాన్ని పరిపూర్ణంగా అర్థం చేసుకున్నారు - నెయ్యిలో గింజలను వేయించడం వల్ల రుచి కంటే లోతైనది బయటపడుతుంది. ఇది ఒక ఆత్మీయమైన ,
ఆకర్షించే సువాసనను విడుదల చేస్తుంది. అది తాకిన ప్రతిదానిలోనూ పూర్తి రుచిని బయటకు తెస్తుంది. ఈ బంగారు నెయ్యి సువాసనను వేయించిన గింజల క్రంచ్‌తో కలిపి, ఈ కుకీ నోటిలో కరిగిపోయే అనుభవాన్ని , ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. "నెయ్యిలో గింజలను వేయించడం అనేది భారతీయ వంటలలో అత్యంత విలువైన ఆచారాలలో ఒకటి. అమ్మలు చేసిన విధంగా నెయ్యిలో వేయించిన గింజలను ఉపయోగించి మామ్స్ మ్యాజిక్ ఘీ రోస్టెడ్ నట్స్‌తో మేము ఆ సిగ్నేచర్ నోస్టాల్జియాను కుకీలో తిరిగి సృష్టించాలనుకున్నాము అని చెప్పారు. బిస్కెట్ కొరికిన ప్రతిసారి ఆ సుపరిచితమైన ఆత్మీయత మరియు సౌకర్యాన్ని గుర్తుకు తెచ్చే రీతిలో రూపొందించబడింది" అని అన్నారు. ఈ భారతదేశ వ్యాప్త విడుదలకు ఓగిల్వీ రూపొందించిన కొత్త టీవీసీ మద్దతు ఇస్తోంది. ఈ ప్రకటన ప్రచారం, ఈ భావోద్వేగాన్ని సున్నితమైన, జీవితపు అద్వితీయమైన క్షణం ద్వారా సజీవంగా తీసుకువస్తుందని కొత్త చిత్రం గురించి ఓగిల్వీ సౌత్ చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ పునీత్ కపూర్ తెలిపారు.

అమరవీరుల కుటుంబాలకు ఘన సత్కారం

పేరుపేరునా ఆహ్వానించి సన్మానించిన సీపీఐ అగ్రనేతలు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అనంతపురం నగరంలోని లలిత కళా పరిషత్ లో గురువారం అమరవీరుల కుటుంబ సభ్యుల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి 250 మంది అమర వీరుల కుటుంబ సభ్యులు హాజరయ్యారు. వీరందరికీ సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీ జగదీశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీ జాఫర్, జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు సీ మల్లికార్జున, జే రాజారెడ్డి ఘనంగా సన్మానించారు. అమరవీరుల కుటుంబ సభ్యులను వేదిక పైకి ఆహ్వానించి శాలువా కప్పి... జ్ఞాపికనందించారు. జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ స్థాపితులైన ఐదుకల్లు సదాశివన్ కుమారుడు ఐదుకల్లు రవీంద్రనాథ్‌ను ఘనంగా సత్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులు వీకే ఆదినారాయణ రెడ్డి కుటుంబ సభ్యులు వీకే రంగారెడ్డి, గుత్తి రామకృష్ణ కుమారుడు ఆనంద వర్ధన్, వెంగమ నాయుడు తనయుడు అజయ్ కుమార్, ఎంవీ రమణ కుమారుడు ఎం. వేణుగోపాల్, పీఎస్‌శర్మ కూతురు గిరిజమ్మ, పతకమూరి వెంకటరమణ కుమారుడు లీలాధర్, పూలకుంటసంజీవులు కుమారుడు జయంతి, రుద్రప్ప కుమారులు వీరన్న సి.నారాయణప్ప కుమారుడు సీ మల్లికార్జున (సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి) చాయపురం రంగన్న కుమారుడు రాజశేఖర్, కందుకూరు లక్ష్మన్న, శకుంతలమ్మతో పాటు 250 మంది అమరవీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు.

'శక్తి' సేవలు భేష్: డీజీపీ గుప్తా

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: రాష్ట్రంలో మహిళలు, బాలికల భద్రతకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యతనిస్తోందని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తెలిపారు. తాడేపల్లిలోని 'ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ' నూతన కార్యాలయాన్ని గురువారం డీజీపీ ప్రారంభించారు. బ్రోచర్‌లు ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఐజీ బి.రాజకుమారి నేతృత్వంలో 164 శక్తి టీమ్‌లు ఏర్పాటైనట్లు తెలిపారు. మహిళలు, పిల్లలపై నేరాలు అరికట్టడానికి జీరో టాలరెన్స్ విధానంతో పని చేస్తున్నట్లు డీజీపీ అన్నారు. శక్తి టీమ్‌లు ర్యాపిడ్ రెస్పాన్స్ యూనిట్లుగా...112, ఎస్ఓఎస్ కాల్స్‌కు తక్షణమే స్పందిస్తున్నాయని తెలిపారు. శక్తి వాట్సప్ నంబర్ 79934 85111 ద్వారా అందిన ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. హైరిస్క్ ప్రాంతాల్లో పెట్రోలింగ్, గృహ హింస, సైబర్ స్టాకింగ్, వేధింపుల కేసుల్లో వేగంగా చర్యలు చేపడుతున్నామన్నారు. శక్తి యాప్ మహిళల డిజిటల్ భద్రతలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఎస్ఓఎస్, 112 డైరెక్ట్ కాల్, ఫిర్యాదులు ఆన్‌లైన్ నమోదు, తప్పిపోయిన పిల్లల రిపోర్టింగ్, సేఫ్ ట్రావెల్, లైవ్ ట్రాకింగ్ వంటి ఇతర సదుపాయాలు శక్తి యాప్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 24/7 పనిచేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) 100/112/181/1098 నంబర్లకు బాధితుల నుంచి వచ్చే కాల్స్‌ను స్వీకరించి, శక్తి టీమ్లకు సమాచారం పంపిస్తూ వాట్సాప్ మ్యాపింగ్ -సర్వైలెన్స్ మద్దతు అందిస్తూ బాధితులకు భరోసాగా నిలుస్తోందన్నారు. రాష్ట్రంలో 12,873 పాఠశాలలు, 1,315 కళాశాలల్లో ఇప్పటి వరకు 4,06,500 మంది మహిళలు, బాలికలకు స్వీయరక్షణపై శిక్షణ అందించినట్లు తెలిపారు. మహిళా హెల్ప్ డెస్కులు, విక్టిమ్ సపోర్ట్ సెంటర్లు ఫిర్యాదుల స్వీకరణ నుంచి బాధితులకు చట్టపరమైన, వైద్య, మానసిక సహాయం వరకు అన్నిరకాల సేవలు అందిస్తున్నాయన్నారు. జూన్ 2024 నుంచి నవంబర్ 2025 వరకు (పోక్సో, హత్యలు, వరకట్న హత్యలు, రేప్, గ్యాంగ్ రేప్, అపహరణలు వంటి) మొత్తం 410 కేసుల్లో దోషులకు శిక్షలు పడ్డాయన్నారు. మహిళలు స్వేచ్ఛగా, గౌరవంగా జీవించే సురక్షిత సమాజం నిర్మించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ పని చేస్తుందని డీజీపీ గుప్తా తెలిపారు. సమావేశంలో ఐపీఎస్ అధికారులు డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్, ఎస్.మధుసూదన రెడ్డి, ఎం.రవిప్రకాష్, బి.రాజకుమారి, వి.రత్న ఎస్.శ్రీదేవి రావు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ వర్సిటీలో ఎఫ్‌సీ, ఈసీ సమావేశాలు

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో 59వ ఫైనాన్స్ కమిటీ, 243వ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశాలు గురువారం విజయవాడలోని ఈసీ హాల్‌లో నిర్వహించారు. ఫైనాన్స్ కమిటీ 11 అంశాలను చర్చించి ఆమోదించింది. గత కమిటీ సమావేశాల్లో తీసుకున్న చర్యలను సమీక్షించింది. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ 14 అంశాలను చర్చించి ఆమోదించింది. గత నిర్ణయాల అమలుపై విశ్వవిద్యాలయం తీసుకున్న చర్యలను కూడా పరిశీలించి ఆమోదించింది. రిజిస్ట్రార్ పదవీకాలం 26.01.2026తో ముగియనుండటంతో కొత్త రిజిస్ట్రార్ ఎంపికపై, ప్రస్తుత కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ (సీఓఇ) డిప్యూటేషన్ 31.12.2025తో ముగియనుండటంతో కొత్త సీఓఇ నియామకంపై చర్చ జరిగింది. ఈ సమావేశాల నిర్ణయాలు త్వరితగతిన అమలు చేయాలని ఈసీ స్పష్టంచేసింది. ప్రభుత్వ ప్రతినిధులుగా ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి సౌరభ్ గౌర్, ఆయుష్ కమిషనర్ అండ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్ హాజరయ్యారు. వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌తో పాటు సంబంధిత విభాగాధికారులు పాల్గొన్నారు.

వైసీపీలోకి టీడీపీ కార్పొరేటర్లు

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: టీడీపీకి షాక్ తగిలింది. మాజీ సీఎం, నెల్లూరు సిటీ, రూరల్ టీడీపీ కార్పొరేటర్లు వైసీపీలో చేరారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో గురువారం వారికి వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. మద్దినేని మస్తానమ్మ (నెల్లూరు సిటీ 6వ డివిజన్ కార్పొరేటర్), ఓబుల రవిచంద్ర (నెల్లూరు సిటీ 5వ డివిజన్ కార్పొరేటర్), కాయల సాహితి (నెల్లూరు సిటీ 51వ డివిజన్ కార్పొరేటర్), వేనాటి శ్రీకాంత్ రెడ్డి (నెల్లూరు సిటీ 16వ డివిజన్ కార్పొరేటర్), షేక్ ఫమిదా (నెల్లూరు రూరల్ 34వ డివిజన్ కార్పొరేటర్) వైసీపీ గూటికి చేరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆధునిక పరిశోధనల కేంద్రంగా

అమరావతి క్వాంటం వ్యాలీ

ఔషధాలపై పరిశోధనకు గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీ ఆసక్తి

ఔత్సాహిక పారిశ్రామికవేత్తల బృందంతో చంద్రబాబు భేటీ

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి: అమరావతిలో ఏర్పాటవుతున్న క్వాంటం వ్యాలీ ఆధునిక పరిశోధనలకు కేంద్రంగా మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. విద్య, వైద్యం, ఔషధాల రూపకల్పన సహా వివిధ రంగాల్లో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం పనిచేయాలని సీఎం సూచించారు. సచివాలయంలో గురువారం వివిధ దేశాల నుంచి వచ్చిన పరిశోధకులు, విద్యావేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల బృందంతో సీఎం సమావేశమయ్యారు. వైద్యరంగంలో నూతన ఔషధాల రూపకల్పనతో పాటు మెటీరియల్ సైన్స్‌పై పరిశోధనలకు గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీ ఏర్పాటు చేసేందుకు సిద్ధమని పరిశోధకులు, విద్యావేత్తల బృందం ముఖ్యమంత్రికి తెలిపింది. దేశంలోనే తొలి క్వాంటం బయోమెడికల్ రీసెర్చ్ ఎకో సిస్టంగా ఏర్పాటు అవుతున్నట్టు వివరించింది. గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీ బృందం సభ్యులకు అభినందనలు తెలిపిన ముఖ్యమంత్రి... వైద్యారోగ్యం, ఔషధాల రూపకల్పన సహా వివిధ అంశాల్లో విస్తృతంగా పరిశోధనలు జరగాల్సి ఉందని అన్నారు. క్వాంటం పరిశోధనలతో బయోసెన్సార్ల లాంటి అప్లికేషన్లను ప్రజా ప్రయోజనాల కోసం అందుబాటులోకి తేవాల్సి ఉందని అన్నారు. అమరావతిలో త్వరలోనే క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం కార్యకలాపాలు ప్రారంభమవుతాయని సీఎం వెల్లడించారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు ఈ క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాయని వివరించారు. నేషనల్ క్వాంటం మిషన్ కార్యక్రమాన్ని అందిపుచ్చుకుని... క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయడం ద్వారా మొత్తం క్వాంటం ఎకో సిస్టం అమరావతికి వస్తోందని సీఎం అన్నారు. గతంలో అందిపుచ్చుకున్న ఐటీ, జీనోమ్ వ్యాలీ లాంటి వ్యవస్థలు ఇప్పుడు విజయగాథలుగా మారాయని సీఎం వ్యాఖ్యానించారు. ఇప్పుడు క్వాంటం గురించి అంతా ఆలోచిస్తున్న సమయంలో ఆ రంగంలో పనిచేయడానికి ఔత్సాహిక కంపెనీలు ఏపీని సంప్రదిస్తున్నాయని అన్నారు. క్వాంటం బయోఫౌండ్రీ అనేది వినూత్న ఆలోచన అని ముఖ్యమంత్రి అన్నారు. బయోమెడికల్ రీసెర్చ్‌తో పాటు వ్యవసాయం, విద్య, వైద్యం, రక్షణ, రవాణా సహా వేర్వేరు రంగాల్లోని భాగస్వాములు క్వాంటం వ్యాలీ సేవలు వినియోగించుకునేలా ఎకోసిస్టం అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు. ఐఐటీలు, విశ్వవిద్యాలయాలు, రీసెర్చి సంస్థలకు ఏక్యూసీసీ కేంద్రం అవుతుందని తెలిపారు. రూ.200 కోట్ల పెట్టుబడితో గ్లోబల్ క్వాంటం బయోఫౌండ్రీ ద్వారా మాలిక్యులర్ మోడలింగ్, డ్రగ్ డిస్కవరీ సిమ్యులేషన్స్, మెటీరియల్ సైన్స్‌పై పరిశోధనలు చేయనున్నట్టు విద్యావేత్తలు, పరిశోధకుల బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించింది. క్వాంటం వ్యాలీతో పాటు ఏపీలో అమలవుతున్న విధానాలు తమను ఆకర్షించాయని గ్లోబల్ క్వాంటం బయోఫౌండ్రీ ప్రతినిధులు సీఎంకు తెలిపారు.

టెట్ మినహాయింపు కోసం ఇన్‌సర్వీస్ టీచర్ల ధర్నా

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయించేలా చట్టసవరణ చేయాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అఖిల భారత విద్యాసంఘాల సమాఖ్య అధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పక్షాన సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.చిరంజీవి ప్రసంగించారు. జాతీయ విద్యా మండలి మార్గదర్శకాల ప్రకారం విద్యాహక్కు చట్టం అమలైన నాటి నుంచే టెట్‌లో ఉత్తీర్ణత కావాలని రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్తర్వులు ఇచ్చాయని, అంతకుముసుపు నియామితులైన ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ అవసరం లేదని ప్రభుత్వమే ఉత్తర్వులు జారీ జేసిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఇన్‌సర్వీస్ టీచర్లు టెట్ రాయాలని ఉత్తర్వులు ఇవ్వడం సరికాదని, దీనిపై అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి... ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇచ్చేలా చట్ట సవరణ చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రివ్యూ పిటిషన్ దాఖలు చేయలేదని, ఏపీటీఎఫ్, టీఆర్‌టీఎఫ్, ఇతర ఉపాధ్యాయ సంఘాలే సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయని అన్నారు. విద్యాహక్కు చట్టానికి 2017లో చేసిన సవరణ వల్ల ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ సమస్య వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అఖిల భారత విద్యాసంఘాల సమాఖ్య చీఫ్ పాట్రన్ కె.సుబ్బారెడ్డి, అబ్దుల్ వహీద్, తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాక్ ఐఎస్ఐ మాజీ చీఫ్‌కు 14 ఏళ్ల జైలు

ఇస్లామాబాద్: పాకిస్థాన్ గూఢచార సంస్థ (ఐఎస్ఐ) మాజీ అధినేత ఫైజ్ హమీద్‌కు 14 ఏళ్ల జైలు శిక్ష పడింది. అధికారిక రహస్యాల చట్టాన్ని ఉల్లంఘించడం, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడం తదితర అభియోగాల్లో ఆయన దోషిగా తేలారు. పాక్‌లోని మిలటరీ కోర్టు ఆయనకు 14 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. ఐఎస్ఐ అధినేత స్థాయి అధికారి దోషిగా తేలడం, శిక్ష పడటం ఇదే తొలిసారి. పాకిస్థాన్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్‌గా ఫైజ్ హమీద్ 2019 నుంచి 2021 వరకు పనిచేశాడు. సైన్యాధికారి ఆసిం మునీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత కమాండర్ హోదాలో ఉన్న హమీద్ 2022, డిసెంబర్‌లో ముందస్తు పదవీ విరమణ చేశాడు. మునుపటి సైన్యాధికారి జనరల్ కమర్ బజ్వాకు సన్నిహితుడిగా హమీద్‌కు పేరుంది. భూకబ్జాతోపాటు ఓ ప్రైవేట్ హౌసింగ్ సొసైటీలో సోదాలలో విలువైన వస్తువులు తస్కరించినట్లు హమీద్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఈ మేరకు టాప్ సిటీ హౌసింగ్ సొసైటీ సీఈవో అక్కడి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో హమీద్ అరెస్టయ్యారు. దాదాపు 15 నెలల పాటు విచారణ చేపట్టిన సైనిక న్యాయస్థానం ఆయనను దోషిగా తేల్చి, శిక్ష విధించింది. ఈ తీర్పుపై సంబంధిత ఫోరమ్‌లో అప్పీలుకు వెళ్లే హక్కు ఆయనకు ఉందని తెలిపింది.

ప్రభుత్వ పోత్సాహంతోనే హస్తకళ అవార్డులు: మంత్రి సవిత

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతోనే హస్తకళ అవార్డులు వచ్చాయని మంత్రి ఎస్.సవిత తెలిపారు. జాతీయ హస్త కళల వారోత్సవాల్లో భాగంగా రెండ్రోజుల కిందట ఢిల్లీలో భారత ప్రభుత్వ జౌళి శాఖ 2023, 2024 సంవత్సరాలకు సంబంధించి ప్రకటించిన అవార్డుల్లో రాష్ట్రానికి ఐదుగురు అవార్డులు వచ్చాయి. దీంతో మంత్రి హర్షం వ్యక్తంచేశారు. 2023 సంవత్సరానికి రెండు అవార్డులు, 2024 సంవత్సరానికి ఒక అవార్డుతో పాటు రెండు ప్రత్యేక ప్రస్తావన అవార్డులు రాష్ట్రానికి లభించాయన్నారు. 2023కు సంబంధించి, మహిళల విభాగంలో శ్రీకృష్ణ చరిత తోలు బొమ్మల తయారీలో డి.శివమ్మకు శిల్ప గురు అవార్డు పొందారని తెలిపారు. కలంకారి హ్యాండ్ పెయింటింగ్‌లో విజయలక్ష్మికి జాతీయ హస్తకళ అవార్డు, 2024కు సంబంధించి ఏటికొప్పాక బొమ్మల తయారీలో గోర్సా సంతోశ్‌కు జాతీయ అవార్డు, తోలు బొమ్మల తయారీలో కందాయ్ అంజన్నప్పకు, క్రాఫ్ట్ లో తోలుబొమ్మల తయారీ విభాగంలో ఖండే హరనాథ్‌కు ప్రత్యేక ప్రస్తావన అవార్డులు వచ్చాయన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అవార్డులు ప్రదానం చేసినట్లు మంత్రి తెలిపారు. అవార్డు గ్రహీతలను శనివారం శ్రీకాళహస్తిలో సన్మానించనున్నట్లు వెల్లడించారు.

దళితుడి ఇంట్లో భోజనం తిన్న కుటుంబం వెలి

భోపాల్: దళితుడి ఇంట్లో భోజనం చేసినందుకు ఓ కుటుంబాన్ని వెలివేశారు. ఈ ఘటన బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో చోటుచేసుకుంది. దళితుల ఇంట్లో జరిగిన వేడుకలో పాల్గొని... భోజనం చేసినందుకు ఒకరిని నేరస్తుడిగా గ్రామపెద్దలు తీర్మానించారు. ఈ నేరానికి ప్రాయశ్చిత్తం చేయాలని తీర్పు ఇచ్చారు. అతడు పాటించకపోవడంతో 'అంటరానివాడి'గా ముద్ర వేశారు. అతని కుటుంబాన్ని వెలివేశారు. మధ్యప్రదేశ్‌లోని రైసేన్ జిల్లా పిపారియా పురారియా గ్రామానికి చెందిన దళితుడైన సంతోష్ పరోల్ ఇంట్లో ఒక ఆచారం జరిగింది. స్నేహితులైన మనోజ్ పటేల్, ఉపాధ్యాయుడు సత్యేంద్ర రఘువంశీతో కలిసి భరత్ రాజ్ ధకడ్ ఆ వేడుకకు హాజరయ్యాడు. ఈ సందర్భంగా ఆ దళితుడి ఇంట్లో వారు భోజనం చేశారు. టీచర్ సత్యేంద్ర దీనిని రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఇది వైరల్ కావడంతో గ్రామ పెద్దల దృష్టికి వెళ్లింది. సర్పంచ్ భగవాన్ సింగ్ పటేల్ నేతృత్వంలో పంచాయితీ సమావేశమైంది. దళిత వ్యక్తి ఇంట్లో భోజనం చేసిన మనోజ్ పటేల్, సత్యేంద్ర రఘువంశీ, భరత్ రాజ్ ధకడ్ సామాజిక నేరానికి పాల్పడినట్లు డిక్రీ జారీ చేశారు. ప్రాయశ్చిత్తంగా గంగానదిలో స్నానమాచరించి... శుద్ధి చేసుకోవాలని, సమాజానికి విందు ఇవ్వాలని ఆదేశించారు. ఒత్తిడి వల్ల మనోజ్ పటేల్, సత్యేంద్ర రఘువంశీ ఆ కర్మలు ఆచరించారు. మరోవైపు భరత్ రాజ్ ధకడ్ దీనికి నిరాకరించాడు. అతడిని 'అంటరానివాడు'గా ఆ గ్రామం ముద్ర వేసింది. భరత్ కుటుంబాన్ని సామాజికంగా బహిష్కరించారు. ఆయన తండ్రి నిరంజన్ సింగ్‌ను గ్రామంలో జరిగే వేడుకలకు ఆహ్వానించడం లేదు. ఆయన కుటుంబంతో మాట్లాడేందుకు గ్రామస్తులు నిరాకరించారు. కాగా, భరత్ రాజ్ కుటుంబం ప్రతిరోజూ అవమానంతో పాటు వివక్ష ఎదుర్కొంటోంది. దీంతో పోలీసులకు, సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ (ఎస్‌డీఎం)కు అతడు ఫిర్యాదు చేశాడు. అయితే అధికారులు స్పందించలేదని, ఎలాంటి చర్యలు తీసుకోలేదని భరత్ ఆరోపించాడు. జిల్లా కలెక్టర్ అరుణ్ కుమార్ విశ్వకర్మ సమక్షంలో జరిగిన ప్రజా విచారణ సందర్భంగా మరోసారి అతడు ఫిర్యాదు చేశాడు. స్పందించిన కలెక్టర్ ఇలాంటి వివక్షను సహించబోమని అన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అతడికి హామీ ఇచ్చారు.

అండగా ఉంటా...

జోజినగర్ బాధితులకు జగన్ హామీ

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: విజయవాడ జోజినగర్ బాధితులు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌ను తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం కలిశారు. మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాస్‌తో కలిసి జగన్‌కు బాధితులు సమస్యలు విన్నవించారు. రెక్కల కష్టంతో 25 ఏళ్ల క్రితమే ఇక్కడ ఇళ్లు నిర్మించుకున్నామని, తమకు ప్లాట్ రిజిస్ట్రేషన్, ఇంటి పన్ను, కరెంట్ బిల్లు రశీదులున్నాయని బాధితులు చూపించారు. డిసెంబర్ 31 వరకు తమ ఇళ్ల జోలికి వెళ్లొద్దని సుప్రీంకోర్టు ఆదేశించినా... పట్టించుకోకుండా డిసెంబర్ 3వ తేదీ వేకువజామున వందల సంఖ్యలో పోలీసులతో కలిసి వచ్చిన అధికారులు తమ ఇళ్లు నేలమట్టం చేశారని జగన్ ఎదుట వాపోయారు. అధికార టీడీపీ, జనసేన నాయకులను కలిసినా తమ గోడు వినిపించుకోలేదని, ఇళ్లు కూల్చివేస్తే ఎంపీ కానీ, ఎమ్మెల్యే కానీ కనీసం పరామర్శకు రాలేదని కన్నీరుమున్నీరయ్యారు. మీరే న్యాయం చేయాలని జగన్‌ను వేడుకోగా... అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. జోజినగర్‌లో 42 ప్లాట్ల కూల్చివేత బాధితులకు వైసీపీ అండగా ఉంటుందని, వచ్చేవారం తానే స్వయంగా వచ్చి ఆ ప్రాంతాన్ని పరిశీలిస్తానని జగన్ బాధితులకు భరోసా ఇచ్చారు. అనంతరం తమకు జరిగిన అన్యాయాన్ని బాధితులు మీడియాకు వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి పేదల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. కూలి చేసుకుని పైసా పైసా కూడబెట్టి... ఇళ్లు నిర్మించుకున్నామన్న కనీస మానవత్వం లేకుండా ఈ ప్రభుత్వం భవానీపురం జోజినగర్‌లో 42 ఇళ్లు కూల్చివేసిందని తెలిపారు. డిసెంబర్ 31 వరకు ఇళ్ల జోలికి వెళ్లవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలున్నా అధికారులు పట్టించుకోలేదన్నారు. సామాన్లు బయటకు తెచ్చుకునే సమయం కూడా ఇవ్వకుండా ఇళ్లను నేలమట్టం చేశారన్నారు. ఈ ఇళ్ల విషయమై సాయం చేయాలని బాధితులు చాలాకాలం నుంచి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ కేశినేని చిన్నికి, మంత్రి నారా లోకేశ్‌కు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. డిసెంబర్ 3న తామంతా చర్చిలో ఉండగా ఇళ్లు కూల్చివేశారని వివరించారు.

తెలుగు భాష ఔన్నత్యానికి కృషి

అధికార భాషా సంఘం నూతన చైర్మన్

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: తెలుగు భాష ఔన్నత్యాన్ని, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి తెలియజేప్పేందుకు సారధిగా అధికార భాషా సంఘం పనిచేస్తుందని సంఘం చైర్మన్ పి.త్రివిక్రమరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి అధ్వర్యంలో మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం చైర్మన్‌గా నియమితులైన త్రివిక్రమరావు (విక్రమ్ పూల) గురువారం విజయవాడ పున్నమి ఘాట్‌లోని హరిత బెర్మ్ పార్క్ సమావేశ మందిరంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి మంత్రి కందుల దుర్గేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్రివిక్రమరావుతో ప్రమాణం చేయించారు. త్రివిక్రమరావు మాట్లాడుతూ తెలుగు భాషా సంఘానికి చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించడమంటే కత్తిమీద సాము లాంటిదన్నారు. తెలుగు భాషను సంరక్షించడంతో పాటు ముఖ్యంగా ప్రభుత్వ యంత్రాంగంలో తెలుగు భాష ఉపయోగాన్ని పెంచడం వంటి కార్యక్రమాలపై అందరి సలహాలు సూచనలు తీసుకుని ముందుకు వెళతానన్నారు. తెలుగు భాష, సంస్కృతి, తెలుగు పత్రికా రంగంపై అభిమానంతో పత్రికా రంగానికి వచ్చినట్లు తెలిపారు. ఆపై రాజకీయ రంగ ప్రవేశంతో టీడీపీ అధినేత చంద్రబాబుతో ఏర్పడిన పరిచయం క్రమంగా అనుబంధంగా మారిందని త్రివిక్రమరావు అన్నారు. మంత్రి దుర్గేశ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగు భాషాభివృద్ధికి రెండు ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఇందులో మొదటిది ప్రముఖ తెలుగు పండితుడు, ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించి తెలుగు భాషకు ప్రత్యేక స్థానం తెచ్చిన మండలి వెంకట కృష్ణారావు పేరుతో అధికార భాషా సంఘాన్ని ఏర్పాటు చేయడం కాగా రెండవది, అధికార భాషా సంఘాన్ని ప్రజల మధ్యలోకి తీసుకువెళ్లి భాషా ఔన్నత్యాన్ని పెంపొందించగల తివిక్రమరావును నియమించడమని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య, 20 సూత్రాల కార్యక్రమం అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షిబ్లీ, మాజీ శాసనమండలి సభ్యులు టీడీ జనార్ధన్, సీనియర్ నాయకులు నన్నపనేని రాజకుమారి, వాసిరెడ్డి పద్మ తదితరులు పాల్గొన్నారు.

Printed & published by Edupuganti Nageswara Rao on behalf of Visalaandhra Vignana Samithi, Printed at Visalaandhra Press, Chandram Buildings, Machavaram, Vijayawada, Andhra Pradesh. Published at Visalaandhra Vignana Samithi, 33-22-2, Visalaandhra Road, Chuttugunta, Vijayawada - 520004, Andhra Pradesh. EDITOR : R.V. RAMARAO. RNI No.148108 (TEL TEL/2017/75553), Phones : Editorial :2430220, Manager : 2431301, Fax No. 0866 2431780, E-Mail : ap.visalaandhra@gmail.com.

ఎస్సీల హక్కును గుర్తించిన సిపిఐ పార్టీ అభ్యర్థులకు ఓటెయ్యండి : బొమ్మర్ల శ్రీనివాస్

విశాలాంధ్ర - గుండాల : ఎస్సీ హక్కులను గుర్తించి తమకు వెన్నంటి ఉండే సిపిఐ పార్టీ సర్పంచ్, వార్డు అభ్యర్థులను గెలిపించాలని ఎస్సీ హక్కుల పోరాట నాయకుడు బొమ్మర్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గుండాల మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో షెడ్యూల్డ్ కులాలు హక్కుల పోరాట జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్ తొలగించిన నేపథ్యంలో దాన్ని తిరిగి అమలు చేయాలని సిపిఐ పార్టీ మాత్రమే డిమాండ్ చేసిందని గుర్తు చేశారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలో ప్రస్తావించి ఉద్యమానికి అండగా నిలిచినందుకు కృతజ్ఞతగా సిపిఐ పార్టీ అభ్యర్థులకు ఎస్సీ కులాల ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని శ్రీనివాస్ కోరారు. ఈ ప్రాంతంలో ఎస్సీ కులాల హక్కులను గుర్తించిన పార్టీలనే గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ లబ్ది కోసం ఎస్సీల పక్షం నిలవని పార్టీలను దూరంగా ఉంచాల్సిన అవసరం కూడా ఉందన్నారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి మద్దతు తెలిపిన వారిని విధిగా గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎనగంటి క ృపాకర్, జేఏసీ జిల్లానాయకులు మెంతనప్రభాకర్, కొండలరావు, బొమ్మెర నాగేశ్వర రావు, కోంద్రు లక్ష్మీనారాయణ, బొమ్మెర యాకోబు, నలందాసు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెంలో సర్పంచ్‌గా సుజాత విజయం

విశాలాంధ్ర - కరకగూడెం : మండల కేంద్రం కరకగూడెం సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బల పరిచిన పోలెబోయిన సుజాత విజయం సాధించారు. రాత్రి 7:30 కు అందిన ఫలితాల ప్రకారం మండలంలో అధిక స్థానాలు కాంగ్రెస్స మండలంలో అధిక స్థానాలు కాంగ్రెస్ కైవసం చూసుకుంది. ఇంకా తుది ఫలితాలు పొంద లేదు. కాగా తనను గెలిపించిన గ్రామ ప్రజలకు సుజాత కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివ ృద్ధి కోసం ప్రజల సూచనలు మేరకు నిజాయితీగా పనిచేస్తానని భరోసా ఇచ్చారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ కొంత మెరుగైన ఫలితాలు కనబరుస్తుంది. ఇదే కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నుంచి 5 స్థానాల్లో సర్పంచులు గెలిచే అవకాశాలు కల్పిస్తున్నాయి. కరకగూడెం మండలంలోని 16 పంచాయతీలలో గురువారం పోలింగ్ జరిగింది. మేజర్ పంచాయతీ అయిన కరకగుండెలో సుజాత 150 ఓట్ల తేడాతో బిఆర్ ఎస్ అభ్యర్థి పై విజయం సాధించారు. వార్డ్ సభ్యులు మాత్రం మెజారిటీగా బి ఆర్ ఎస్ పార్టీ గెలుచుకుంది. సర్పంచ్ పదవిని మాత్రం కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు మండలం లోని వివిధ గ్రామలలో కొత్తగూడెం, గొల్లగూడెం, చిరుమల్ల, చొప్పాలా గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ గెలుచుకోగా, సమత్ భట్టుపల్లి, పద్మాపురం, పట్టంవారి గుంపు లొ బిఆర్ ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. కన్నాయిగూడెం పంచాయతీ నుండి స్వాతంత్ర అభ్యర్థి కల్తీ విజయ్ కుమార్ విజయం సాధించడం విశేషం.

ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ఓ తుకారం రాథోడ్

విశాలాంధ్ర-కొత్త గూడెం అర్బన్ : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధి కారి డాక్టర్ తుకా రం రాథోడ్ పాల్వం చలోని శ్రీ విజ య నర్సింగ్ హెూమ్ ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఆయన నిబం ధనలకు వ్యతిరేకంగా ఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వహణపై ఆయన పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలో రోగు లకు అందించే సేవల ప్రైస్ లిస్టను రిసెప్షన్ వద్ద స్పష్టంగా ప్రదర్శించాలనీ ఆదేశించారు. అదేవిధంగా ల్యాబ్‌లో నిర్వహించే రక్తపరీక్షల ధరల జాబితా కూడా రిసెప్షన్ వద్ద ఉంచాలన్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ల పేర్లను కూడా స్పష్టంగా ప్రదర్శించాలనీ ఆసుపత్రి యాజమాన్యాన్ని ఆదేశించారు. వాడే వైల్స్ మూత తొలగించిన వెంటనే వాటిపై తేదీ, సమయం తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. కాన్పులు నిర్వహించే గదులను శుభ్రంగా ఉంచి, అవసరమైన మందులను నిబంధనలకు అనుగుణంగా నిల్వ ఉంచాలన్నారు. తనిఖీ చేసిన ఆసుపత్రిలో అనేక అసమానతలు కనిపించాయి. ఆసుపత్రి నిర్వ హణలో కనుగొన్న ఈ లోపాలను పునరావ ృతం కాకూడదని డాక్టర్ తుకారం రాథోడ్ హెచ్చరించారు. ఈతనిఖీకార్యక్రమంలోడివైపిఎంఓమోహన్ పాల్గొన్నారు.

కరక గూడెం మండలంలో అధిక స్థానల్లో సర్పంచ్ లు గెలుచుకున్న కాంగ్రెస్

విశాలాంధ్ర- కరకగూడెం : కరకగూడెం మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు జరిగిన స్థానిక ఎన్నికల్లో అత్యధికముగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ స్థానాలను గెలుచుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ అభివ ృద్ధి పథకాలు ఎన్నికల్లో కలిసొచ్చాయి. బిఆర్ ఎస్ పార్టీకి గత వైభవం తగ్గి కొంత ఉనికిని చాటుకుంది. ఆ పార్టీ నాలుగు పంచాయతీ సర్పంచులను గెలుచుకుంది. మండలం లో ఎన్నడూ లేని విధంగా ఆదివాసీ యువకులు కల్తీ విజయ్ కుమార్ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ప్రత్యర్థుల పై విజయం సాదించడం విశేషం. మండలం లో తొలి స్వతంత్ర అభ్యర్థి గా ఆయన రికార్డు సృష్టించారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సర్పంచులు గొల్లగూడలొ పొట్టయ్య, గొల్లగూడెంలో ఎల్లబోయిన మునెమ్మ, చొప్పాలాలొ తోలేం సావిత్రి, చిరుమల్లలొ కొమరం సుగుణ, భట్టుపల్లి లొ తోలేం రమాదేవి, వెంకటాపురంలో సోలం కేశవ రావులు గెలిచారు.

పశాంతంగా మొదటి విడత ఎన్నికలు

వైరా ఇన్చార్జి ఏసిపి వసుంధర యాదవ్

విశాలాంధ్ర- వైరా: మధిర, ఎర్రు పాలెం మండలాల గ్రామ పంచా యతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని వైరా ఇంచార్జి ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం వరకు ప్రశాంతంగాకొనసాగిందన్నారు. గడువులోగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చిన ఓటర్లను క్యూలైన్లో ఉంచి ఓటు వేసే అవ కాశాన్ని ఎన్నికల అధికారులు కల్పించారన్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అవసరమైన బందోబస్త్ తో పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.



మాపై తప్పుడు ప్రచారం చేసి గెలవలేరు

దమ్మపేట ప్రజలు బిఆర్ ఎస్ అభ్యర్థి రోహిణి వైపే ఉన్నారు : దారా యుగంధర్

విశాలాంధ్ర - దమ్మపేట : తనపై ఆధారాలు లేని తప్పుడు ఆరోపణలు చేస్తు ప్రత్యర్థి వ్యక్తులు ఈ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని వారికి దమ్మపేట ప్రజలు బుద్ధి చెప్పబోతున్నట్లు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వైస్ సర్పంచ్ దార యుగంధర్ స్పష్టం చేశారు. గతంలో తాను ఐదు లక్షలు పంచాయతీ నిధులు తిన్నట్లు గ్రామాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై న్యాయస్థానం స్పష్టమైన తీర్పు చెబుతూ తన తప్పేమీ లేదని తేల్చిన విషయం ప్రజలకు తెలిసిందే అన్నారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ఏమిటో తెలియని మూర?త్వంలో ఉండటం దురద ృష్టం అన్నారు. తన హాయంలో గ్రామాభివ ృద్ధి కోసం సుమారు ఐదు కోట్ల నిధులతో పనులు చేసినట్లు చెప్పారు. మండల కేంద్రం దమ్మపేట లో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా యుగంధర్ భార్య దార రోహిణి పోటీలో ఉన్నారు. ఈమె అభ్యర్థిత్వానికి తెలుగుదేశం పార్టీతో పాటు సిపిఎం పార్టీ కూడా మద్దతు పలుకుతూ గెలుపు విజయం కోసం విస్తృతంగా శ్రమిస్తున్నారు. ఈ క్రమంలో యుగం ధర్ పై కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయ కులు కొన్ని ఆరోపణలు చేయడంతో స్పందించిన ఆయన గురువారం ఘాటుగా జవాబు ఇచ్చారు. తనపై రాజకీయ కక్షతో నిధుల దుర్వోగం అభియోగం పేర తప్పుడు ప్రచారం చేతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పులో స్పష్టంగా ఉన్నప్పటికీ తన అక్రమాలు కప్పిపుచ్చుకుచ్చుకునేందుకే సదరు ఒక నాయకుడు ఆరోపణలు చేస్తున్నాడని విమర్శించారు. ఈ విషయం స్థానిక ప్రజలందరికీ తెలిసిందే అన్నారు. తనపై ఆరోపణలు చేస్తున్న వ్యక్తి నైజం కూడా మండల ప్రజలందరికీ తెలిసిందే అన్నారు. ఎంతో నమ్మకంతో తమ భూములు కౌలుకు ఇస్తే కొన్నాళ్ళ తరువాత రికార్డులు తారుమారు చేసి కబ్జా చేసిన వ్యక్తులు కూడా తనపై ఆరోపణలు చేస్తారా అని ప్రశ్నించారు. ఒక మంత్రి పేరు అక్రమంగా వాడుకుంటూ ఇతరుల ఆస్తులను కాజేస్తూ, కొందరిని నమ్మించి మోసం చేస్తూ అక్రమ రిజిస్ట్రేషన్ లతో భూమాఫియాగా మారుతున్న సదరు వ్యక్తి తాను ప్రజా నాయకుడని తిరగటం సిగ్గుచేటు అన్నారు. ఈ ఎన్నికల్లో ఓడినా, గెలిచినా అతని బండారం త్వరలో బయటపెట్టి బజారుకీడ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. తానేప్పుడు ఇలాంటి దొంగ వ్యవహారం చేయ లేదని...తానెక్కడా అతని లాగా ఎవరి ఇల్లు కబ్జా చేయలేదనీ దారా యుగంధర్ స్పష్టం చేశారు. అమాయకులను నమ్మకద్రోహం చేసి ఇళ్ళు కబ్జా చేసి ఏ సర్టిఫికెట్లు పెట్టి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించారో అతని చిట్టా తన దగ్గర పూర్తి ఆధారాలు ఉన్నట్లు చెప్పారు. సదరు అక్రమార్కుడికి చెందిన అభ్యర్థి గెలిస్తే భవిష్యత్తులో ఎవరి ఆస్తి ఎవరి పేరు మీద తారుమారు అవుతుందో చెప్పలేని గందరగోళం ఏర్పడుతుందన్నారు. దమ్మపేట గ్రామ ప్రజలు చాలా ఆలోచించి ఓటింగ్ చేయాలని అభ్యర్థించారు. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో, వ్యాపార జీవితంలోనూ ఎలాంటి మచ్చ లేదని ఈ విషయం స్థానిక ప్రజలకు తెలిసిందే అన్నారు. అందుకే దమ్మపేట ప్రజలు ఆలోచించి దారా రోహిణి నీ భారీ మెజారిటీతో సర్పంచ్ గా ఎన్నుకోవాలని కోరారు. గతంలో పంచాయతీ సెక్రటరీని అడ్డం పెట్టుకొని దమ్మపేట బస్ స్టాండ్ విషయంలో తీర్మానం ఇచ్చింది వాళ్లే... ఉద్యమాలు చేసింది వాళ్లే నని యుగంధర్ ఎద్దేవా చేశారు. ఇలాంటి అనేక అక్రమాలు విషయాలు వాళ్ళ "డబుల్ స్టాండర్డ్' విధానాలకు నిదర్శనమని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక చర్యలు చేపడితే ఉపేక్షించేది లేదు : సీనియర్ నాయకులు ముత్తయ్య



విశాలాంధ్ర - గుండాల : స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆదేశాలకు వ్యతిరేకంగా నాయ కులు లేదా కార్యకర్తలు వ్యవ హరిస్తే పార్టీ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు పొంబోయిన ముత్త య్య హెచ్చరించారు. కొందరు పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం వచ్చింద న్నారు. గురువారం ముత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా 3వ విడుతలో భాగంగా మండల కేంద్రం గుండాల గ్రామ పంచాయతీ లో మిత్రపక్షం సిపిఐ సహకారంతో కాంగ్రెస్ పార్టీ తరుపున నిలపడిన అభ్యర్థినీ సమిష్టిగా కృషిచేసి గెలిపించుకోవాలని కోరారు. దీనికి భిన్నంగా ఇతర పార్టీలతో జతకలిసి కాంగ్రెస్ పార్ట అభ్యర్థిని ఓడించాలనీ తమ పార్టీ నాయకుడు ఈసం పాపారావు దగా చేస్తుండటం దురద ృష్టమన్నారు. అతనిపై కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రతిష్టానానికి ఫిర్యాదు చేశామన్నారు. దింతో పాపారావును పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఇకనుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఎవరు అతని అనుసరించకూడదని స్పష్టం చేశారు. పాపారావును తాను ఎంతో సర్ది చెప్పినా వినకుండా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. పార్టీ అభ్యర్థుల ఓటమి కోసం పనిచేసేవారిని ఉపేక్షించేది లేదని తెలిపారు. పార్టీ ఆదేశాలకు వ్యతిరేకంగా ఎవరు పనిచేసిన ఎంతటి వారినైనా క్షమించేది లేదన్నారు.

పంచాయతీ ఎన్నికల మొదటి దఫా పోలింగ్ ప్రశాంతం : ఎస్పీ రోహిత్ రాజు

విశాలాంధ్ర - కొత్తగూడెం క్రైమ్ : జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల మొదటి విడత పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. పక్క ఏజెన్సీ మండలాలతోపాటు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఈరోజు పోలింగ్ ఎలాంటి ఘర్షణలు లేకుండా ప్రశాంతంగా జరగడం విశేషం. సమస్యాత్మక నక్సల్స్ ప్రాంతాలను ముందస్తుగానే జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గుర్తించి పోలీసులతొ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. దింతో ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ లొ గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ఓట్లు వేశారు. జిల్లా ఎస్పీ ఉదయం నుంచే సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను తెలుసుకుంటూ విస్త ృతంగా పర్యటించారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని ఎస్పీ పరిశీలించారు. అశ్వాపురం మండలం ఆనందపురం, మణుగూరు మండలంలోని సమితి సింగారం, బూర్గంపాడు మండలంలోని సారపాక ఐటిసి, బిపిఎల్ పాఠశాల, సారపాక మజీద్ రోడ్డు పాఠశాల పోలింగ్ కేంద్రాలలొ పరిశీలించారు. అనంతరం భద్రాచలం పంచాయతీలోని ప్రభుత్వ బీఈడీ కళాశాల, నన్నపునేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మొదలగు పోలింగ్ కేంద్రాలను కూడా చూసారు. ఆయా ప్రాంతాల్లో విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. మొదటి దఫా పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా తమ విధులను నిర్వర్తించారని ఎస్పీ తెలిపారు.

దమ్మపేట సర్పంచ్ పోరులో ప్రత్యర్థుల మధ్య తీవ్ర ఉత్కంఠం

నిశ్శబ్ద ఓట్ బ్యాంక్ పైనే దారా రోహిణి ఆశలు

బిఆర్ ఎస్ తోపాటు టిడిపి, సిపిఎం పార్టీల అండతో గెలుపు పై ఆశలు

విశాలాంధ్ర, దమ్మపేట : మండల కేంద్రం దమ్మపేట మేజర్ గ్రామపంచాయతీలో అధికార ప్రతిపక్ష, ప్రతిపక్ష అభ్యర్థుల మధ్య పోటీ తీవ్ర ఉత్కంఠంగా ఉంది. 7వేల పైచిలుకు ఓటు బ్యాంకు ఉన్న దమ్మపేటలో పోటీ తీవ్రంగా వుంది. మండల రాజకీయ దిగ్గజాలుగా పేరున్న ఇద్దరు నాయకులు దారా యుగంధర్, పగడాల రాంబాబుల సతీమణులు సర్పంచ్ పదవి దక్కించుకోవడం కోసం చాలా ప్రతిష్టగా పోటీ పడుతున్నారు. దింతో మండల ప్రజల చూపంత రసవత్తరంగా మారిన దమ్మపేట వైపే ఉంది. పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్ది అభ్యర్థుల భర్తలు ఒకరిపై ఒకరు పరస్పర వ్యక్తిగత విమర్శలు చేసుకోవడం గమనార్హం. అధికార పక్షం కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థి పగడాల రమాదేవి ప్రత్యర్థి తో గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. స్థానిక మాజీ వైస్ సర్పంచ్, మాస్ లీడర్‌గా పేరున్న ధారా యుగేందర్ సతీమణి ధారా రోహిణి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఈమెకు బిఆర్ఎస్, తెలుగుదేశం సిపిఐ (ఎం) పార్టీల మద్దతు ఉండటంతో గెలుపు ఆశలు చిగురుస్తున్నాయి. దీనికి తోడు ప్రత్యర్థి అభ్యర్థికి సంబంధించి సొంత వ్యక్తులే శాప కింద నీరుల ఈ మేకు సహకారం అందిస్తామని చెప్తున్నట్లు సమాచారం. యుగేందర్ కు జనంలో 30 ఏళ్ల నుంచి మాస్ నాయకుడిగా మంచి పేరుంది. మండలాన్ని శాసించే రాజకీయ చాణిక్యుడిగా కూడా పేరున్న యుగేందర్ తన సతీమణిని గెలిపించుకునేందుకు ఏ అవకాశాన్ని కూడా వదులుకోవడం లేదు. మంచి వ్యక్తిత్వం, ప్రజాసేవలో ముందుండి సహాయ సహకారాలు అందించే వాడిగా పేరు ఉంది. ఈ పరిణామాలే గెలుపుకు నాంది పలుకుతాయని భావిస్తున్నారు. ఆయన తన సామాజిక వర్గంలో చేసిన సామాజిక సేవలు, మధ్యతరగతి కుటుంబాలకు అందిస్తున్న ఆర్థిక సాయం ఆయనకు ఎన్నికల్లో శ్రీరామరక్షగా మారానున్నాయని విశ్లేషకులు అంటున్నారు. గతంలో వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు ఆయన రూ. 5 కోట్ల నిధులతో చేపట్టిన అభివ ృద్ధి పనులు ప్రజల మెప్పు పొందాయి. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, మంచినీటి సౌకర్యం కల్పించడం, శతాబ్దాలుగా తీరని సమస్యగా ఉన్న వీధి లైట్ల స్తంభాల ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు

ఆయన పనితీరుకు అద్దం పట్టాయని స్థానికులు అంటున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుని ఎలాంటి అహం తారతమ్యత లేకుండా స్వయంగా వారి వీధులకు, ఇండ్లకు వెళ్లి సమస్య తీర్చే నాయకుడిగా యుగంధర్ కు మంచి పేరుంది. ఈ అంశాలన్నీ తన భార్య గెలుపుకు కారణం అవుతాయని ఆశాభావంతో ఉన్నారు. మండలంలో ఏ వీధిలో ఏ సమస్య ఉందో చెప్పగలిగే సామర్థ్యం కూడా ఆయన సొంతం. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి అగ్ర నాయకులతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఇవన్నీ తన భార్య రోహిణి గెలుపుకు కలిసి అంశాలుగా భావిస్తున్నారు. ఈ నెల 14న ఎన్నికలు జరగనున్నాయి. అదే రోజు ఫలితాలు కూడా వేలు పడతాయి. ప్రజలు అధికార పార్టీకి పట్టం కడతారా లేక ప్రతిపక్ష పార్టీ అభ్యర్థికి పట్టం కడతారు అనేది మూడు రోజుల్లోనే తేలిపోనుంది. ధారా రోహిణి గెలుపు మండల రాజకీయాల్లో నూతన వరవడికి నాంది పలుకుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

సర్పంచ్ అభ్యర్థి రమేష్ ను గెలిపించండి

టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ వంశీ..

విశాలాంధ్ర, ఇల్లందు : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మండల పరిధిలోని విజయలక్ష్మి నగర్ పంచాయతీలో బిఆర్ఎస్, బిజెపి, జనసేన బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చందావత్ రమేష్ బాబును గెలిపించాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముద్రగడ వంశీ ఓటర్లను కోరారు. గురువారం సర్పంచ్ అభ్యర్థి రమేష్ గెలుపును ఆకాంక్షిస్తూ స్థానిక ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కూటమి నాయకులతో విజయలక్ష్మి నగర్‌లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ మేరకు ఓటర్ల వద్దకు నేరుగా వెళ్లి కూటమి అభ్యర్థిని గెలిపించాలని..గెలిపిస్తేనే అన్ని సమస్యలకు పరిష్కారం, గ్రామ అభివ ృద్ధి జరుగుతుందన్నారు. అభ్యర్థి కత్తెర గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, బట్టు రమేష్, ఇషాక్, చిన్నారి, నాని,

కుమార్, వెంకటేష్, విజయ్, రత్నాకర్, శ్రీనివాస్, వసంత, క ృష?వేణి, శ్రీను, పవన్, తదితరులు పాల్గొన్నారు.

పని ప్రదేశాల్లో రక్షణ జాగ్రత్తలు పాటించాలి

జియం కృష్ణయ్య

విశాలాంధ్ర - ఇల్లందు : జీవితాలు సురక్షితంగా ఉండాలంటే పని ప్రదేశాల్లో నిబంధనలు కనుగొనంగా రక్షణ సూత్రాలు పాటించాలని సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జిఎం వి. కృష్ణయ్య అన్నారు. సింగరేణి సంస్థలో 56 వ వార్షిక రక్షణ పక్షోత్సవములు- 2025 ఇల్లందు ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్ లో గురువారం జరిగాయి. ఈ కార్యక్రమంలొ ముఖ్య అతిథులుగా కృష్ణయ్య తో పాటు వర్క్ షాప్ జిఎం ఎన్.దామోదర్ రావు పాల్గొన్నారు. ముందుగా రక్షణ జెండా ఆవిష్కరించి, ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రక్షణ పక్షోత్సవాలు అంటే ఒక వారం రోజులు మాత్రమే చేసేవి కాదని, నిత్యం జీవితలో రక్షణతో సూత్రాలు పాటించాలని కోరారు. వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి పనిచేసేటప్పుడు రక్షణతో కూడిన విధులు నిర్వర్తించాలన్నారు. అనంతరం ఎన్.దామోదర్ రావు మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఇంటి నుండి బయలుదేరేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. వర్క్ ప్రారంభించే ముందు పి.వి.ఈ. కిట్టు ధరించి డిస్ట్రిబ్యూషన్ పాయింట్ లో ప్రమాద నివారణ ప్రతిజ్ఞ ప్రతిరోజు చేయాలన్నారు. ఎస్.ఓపి. ఎస్.ఎం.పీ. ప్రతిరోజు ఆచరణలో ఉంచు కోవాలని తెలియజేశారు. అనంతరం అక్కడి పరి కరాలను క్షుణంగా పరిశీలించారు. అనంతరం రక్షణకు సంబంధించిన అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పిన వారికి స్పాట్ గిఫ్ట్ ఇవ్వటం జరిగింది. టెక్నీషియన్లకు, సూపర్వైజర్స్ ఇన్చార్జిల కు అధికారులు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో అధికారులు ఈ. కృష్ణారెడ్డి, జి. దామోదర్, డాక్టర్ బి.కళ్యాణ్, కే.సుధాకర్, జి. నాగసాయి సందీప్, ఇంజనీర్ నరసింహ రాజు, భాను ప్రసాద్, నాగరాజు నాయక్, ఏఐటీ యూసీ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, ఐఎన్టియుసి పిట్ కార్యదర్శి మధు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, సేఫ్టీ కమిటీ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి మేజర్ పంచాయతీలో కాంగ్రెస్ ఒంటరి పోరు...

ఏకమైన విపక్ష పార్టీలు..

అధికార పార్టీ కాంగ్రెస్‌లో విభేదాలు...!?

కాంగ్రెస్ అభ్యర్థి కి గట్టి పోటీగా మారిన అఖిలపక్ష అభ్యర్థి

విశాలాంధ్ర - అన్నపురెడ్డిపల్లి : మండల కేంద్రం అన్నపురెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలు తీవ్ర ఉత్కం రేపుతున్నాయి. కాంగ్రెస్ బలపరిచే అభ్యర్థి గెలిచే అవకాశాలున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో ఐక్యత కోల్పోవడం వల్ల ఊహించని నష్టం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ బలపరిచిన మాజీ సర్పంచ్ బోడ పద్మ మళ్లీ బరిలో బరిలో ఉన్నారు. ఈమెకు ప్రత్యర్థిగా అఖిలపక్ష పార్టీలు టిడిపి,సిపిఐ,సిపిఎం, డిఆర్ఎస్ పార్టీలు బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి లాకావత్ లక్ష్మి బరిలో ఉన్నారు. జిల్లాలో రెండవ దఫా ఎన్నికల్లో భాగంగా ఈనెల 14న ఎక్కడ పోలింగ్ జరగనుంది. అయితే మండల ప్రజల అద ృష్టంతా అన్నపురెడ్డిపల్లి ఎన్నికలపైనే కేంద్రీకరించబడింది. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకునేందుకు మంత్రి

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరులు, సీనియర్ నాయకులు పర్స వెంకట్ సర్వం తానై ఒంటరిగా క ృషి చేస్తున్నారు. ఇదే క్రమంలో అఖిలపక్ష అభ్యర్థికి ముఖ్యంగా విద్యావంతుడైన, ధార్మికవేత్తగా పేరున్న మార్గాన్ని శ్రీనివాసరావు అండదండలతో పోటీచేస్తున్న అఖిలపక్ష అభ్యర్థిగా లక్ష్మి కి రోజురోజుకీ బలం పెరుగుతుంది. దీనికి తోడు కాంగ్రెస్ నాయకుల్లో ఏర్పడ్డ మనస్పర్ధలు వల్ల ఒక వర్గం పరోక్షంగా ఈమెనే గెలిపించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తుంది. గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులైన వనమా గాంధీ తోపాటు అనుచరులు ఈ ఎన్నికల్లో అంతగా చురుకైన పాత్ర పోషించడం లేదని తెలుస్తుంది. వ్యక్తిగతంగానుు కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత గల నాయకుడిగా మంచి పేరున గాంధీ ఎన్నికల్లో కొంత అసంత ృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్లోని ఇరువర్గాల మధ్య సంధి కుదిర్చాల్సిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఏమి పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మేజర్ పంచాయతీ అన్నపురెడ్డిపల్లి సర్పంచ్ చేజారి పోతుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. గ్రామంలోని అన్ని ప్రధాన పార్టీల నాయకులు, కార్యకర్తలు ఏకమై కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి లక్ష్యంగా పనిచేయడం గమనార్హం. అయినప్పటికీ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈ గ్రామం తో పాటు మండలంలో చేసిన అభివ ృద్ధి సంక్షేమ పథకాలు కలిసొస్తాయని దీంతో తమ అభ్యర్థి బోడా పద్మ తప్పకుండా గెలుస్తుందని పర్స వెంకట్ భావిస్తున్నారు. గ్రామంలో మంచి పట్టు ఉన్న వెంకట్ అంతా తానై తమ అభ్యర్థి గెలుపు కోసం రాత్రి పగలు శ్రమిస్తున్నారు. అయినప్పటికీ ఫలితాల్లో ఏమైనా తేడా వస్తే తనదే బాధ్యత అని కూడా ఆయన చెప్పటం గమనార్హం. ఈ పరిణామాలు మండల కేంద్రంలో నివురు గప్పిన నిప్పులా మారాయి. ఇరుపక్షాల నాయకులు తమ అభ్యర్థి తప్పకుండా గెలుస్తుందని ధీమాతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న అనైక్యత మాత్రం దెబ్బతీస్తుందని ఎక్కడో అనుమానం కార్యకర్తల్లో వెంటాడుతుంది. గెలిచే అవకాశం ఉన్న స్థానాన్ని కోల్పోతామా అనే భావన కూడా కాంగ్రెస్ కార్యకర్తలు కనిపిస్తుంది.

మండలాల్లో పోలింగ్ కేంద్రాలతనిఖీ

విశాలాంధ్ర -కొణిజర్ల : పంచా యతీ ఎన్నికలు మొదటి విడత పోలింగ్ సందర్భంగా గురువారం సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీ చరణ్ సుధామా రావు చింతకాని మండలంలోని పందిళ్ల పల్లి, జగన్నాధపురం చింతకాని, కొణిజర్ల మండలంలోని పెద్దగోపతి, వైరా మండలంలోని తాటిపూడి, రఘునాధపాలెం మండలంలోని వి. వెంకటాయపాలెం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందరరేగా లిసాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీ చరణ్ సుధామా రావు మాట్లాడుతూలి ఎన్నికల నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలు ప్రశాంతంగా ఖమ్మం జిల్లాలో జరుగుతున్నాయని, ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి తమ ఓటు హక్కు వినియోగించు కున్నారని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత కౌంటింగ్ ప్రక్రియ కూడా కట్టుదిట్టంగా నిర్వహణకు అని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గ్రామాలలో వార్డు సభ్యులు, సర్పంచ్ కౌంటింగ్ ముగిసిన తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ చేపట్టేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ పర్యటనలో మండల తహశీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

ఎన్నికల సరళిని పరిశీలించిన సిపి సునీల్ దత్

విశాలాంధ్ర - బోనకల్లు: చింతకాని మండలం కోదుమూరు, నేరేడ గ్రామ పంచాయతీ ఎన్నికల భద్రత ఏర్పాట్లు పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్.. కొణిజర్ల మండల పరిధి లోని సమస్యాత్మక గ్రామలైన సింగరా యపాలెం, తీగల బంజర, చింతకాని మండలం పాతర్లపాడు, బోనకల్ మండలం ఎల్ గోవింద పురం, రఘునాద పాలెం మండలం శివాయగూడెం గ్రామ పోలింగ్ స్టేషన్‌లలో పటిష్టమైన పోలీస్ బందోబస్త్ మధ్య ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

ప్రశాంతంగా మొదటి విడత ఎన్నికలు

వైరా ఇన్చార్జి ఏసిపి వసుంధర యాదవ్

విశాలాంధ్ర- వైరా: మధిర, ఎర్రుపాలెం మండలాల గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని వైరా ఇంచార్జి ఏసీపీ వసుంధర యాదవ్ తెలి పారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం వరకు ప్రశాంతంగా కొనసాగిందన్నారు. గడువులోగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చిన ఓటర్లను క్యూలైన్లో ఉంచి ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల అధికారులు కల్పించా రన్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అవసరమైన బందోబస్త్ తో పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైనది

అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బెల్ కంపెనీ మేనేజర్ రవికుమార్

విశాలాంధ్ర- కారేపల్లి : డిసెంబర్ 11. 41 రోజులపాటు ఏక దీక్షతో చేసే అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమని అయ్యప్ప మకర జ్యోతి పీఠం మాలదారుల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరమని బెల్ కంపెనీ మేనేజర్ గుగులోత్ రవి కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన కారేపల్ల లోనీ సాయిబాబా ఆలయం సమీపంలో గల అయ్యప్ప మకరజ్యోతి పీఠం మాలదారుల ఇరుముడి కార్య క్రమం సందరేగా బెల్ కంపెనీ మేనేజర్ రవికుమార్ స్థానిక నాయకులు ఇమ్మడి తిరుపతరావుతోకలిసి మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ అన్నదానాన్ని గురుస్వాములతొ కలసి ఆయన ప్రారంభించారు.ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష మాలధారుల,భక్తుల కోరికలు నెరవేరాలని ఆకాంక్షించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఇరుముడి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమని అన్నారు.అనంతరం గురు స్వాములు రవికుమార్ కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఇమ్మడి తిరుపతిరావు, పోలగాని శ్రీను,మేదరి ప్రతాప్, నారాయణ, గురుస్వాములు పాల్గొన్నారు.

తనికెళ్ల పంచాయతీలో గెలుపొందిన సిపిఐ

విశాలాంధ్ర -కొణిజర్ల :

కొనిజర్ల మండలం తనికెళ్ళ గ్రామపంచాయతీని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అభ్యర్థి గెలుసుకున్నారు. ప్రధాన పార్టీల మధ్య ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనికెళ్ళ ప్రజలు ఎర్ర జెండాకు జై కొట్టారు. తనికెళ్ళ గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థి 354 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం జరిగినది

భాగ్యనగర్ తండా పంచాయితీని అన్ని రంగాలలో అభివృద్ధిచేస్తా

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆలోతు ఈశ్వరి నంద రాజ్

ఎమ్మెల్యే రాందాస్ నాయక్, మంత్రి పొంగులేటి నిధులతో మరింత అభివృద్ధి చేస్తా

విశాలాంధ్ర - కారేపల్లి : సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆలోతు ఈశ్వరి నంద రాజ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని భాగ్యనగర్ తండాలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆలోతు ఈశ్వరి నందరాజ్ తన అనుచరులతో కలిసి విస్త ృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందరేగా సర్పంచ్ అభ్యర్థి ఈశ్వరినందరాజ్ మాట్లాడుతూ గతంలో భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ అభివృద్ధిలో వెనకబాటుకు గురైందని ఈ పంచాయతీ ఎన్నికలలో తాను విజయం సాధించగానే గ్రామపంచాయతీకి వచ్చే అభివృద్ధి నిధులతో గ్రామంలో సిసి రోడ్లు మురుగు కాలువల నిర్మాణంతోపాటు ఎన్నో పనులు చేపట్టి పూర్తి చేస్తానన్నారు.తాను గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవలు అందించి పని చేస్తానన్నారు.గ్రామ ప్రజలందరి సహకారంతో తాను పోటీలో ఉన్నానని పార్టీలకతీతంగా తనకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.తాను తన కుటుంబమంతా మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉండి గత 30 సంవత్సరాలకు పైగా రాజకీయాలలో ఉండి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నామన్నారు. అందుకే భాగ్యనగర్ తండా ప్రజలు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పాలేరులో కాంగ్రెస్ జోష్

తిరుమలాయపాలెలో తమ్ముడు నేలకొండపల్లిలో మేనల్లుడు

విశాలాంధ్ర - తిరుమలాయపాలెం : రెండో విడత గ్రామపంచాయతీ ప్రచారం ముగియడానికి కేవలం ఒకరోజు మాత్రమే మిగులుండటంతో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యకలాపాలను మరింత వేగవంతం చేసింది. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నేతలు ఇంటింటికీ తిరిగి హడావిడి చేస్తూ ప్రజలతో నేరుగా మమేకమవుతున్నారు. తిరుమలాయపాలెం మండలం లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తమ్ముడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ముజాహిద్‌పురం, కాకం వాయి, బీరోలు, ఏలువారిగూడెం గ్రామాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. నేలకొండపల్లి మండలంలో మంత్రి మేనల్లుడు, క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మంగాపురం తండా, అప్పలనరసింహాపురం, రాయగూడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించి ప్రజల మద్దతు కోరారు.ఈ సందరేగా ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచార సభల్లో వారు మాట్లాడుతూ "పొంగులేటి శ్రీనివాస రెడ్డి నాయకత్వంలో పాలేరు అభివ ృద్ధి బాటలో వేగంగా దూసుకుపోతోంది. గ్రామ స్థాయిలో ఈ అభివ ృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ , మిత్రపక్షాలు బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులు గెలవాలి" అని పిలుపునిచ్చారు.మంత్రి పొంగులేటి తమ్ముడు ప్రసాద్ రెడ్డి... మేనల్లుడు దయాకర్ రెడ్డి ఇద్దరూ ప్రచార రంగంలో దూకుడుగా దిగడంతో పాలేరు మొత్తం కాంగ్రెస్ శక్తి ప్రదర్శనతో కోలాహలంగా మారింది. గ్రామాల్లో కాంగ్రెస్ నేతల జోరు, ప్రజల్లో కనిపిస్తున్న ఉత్సాహం ఇవి రెండూ అధికార పార్టీకి అనుకూలంగా వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి.

అన్నపురెడ్డిపల్లి మేజర్ పంచాయతీలో కాంగ్రెస్ ఒంటరి పోరు...

ఏకమైన విపక్ష పార్టీలు.. అధికార పార్టీ కాంగ్రెస్ లో విభేదాలు...!? కాంగ్రెస్ అభ్యర్థికి గట్టి పోటీగా మారిన అఖిలపక్ష అభ్యర్థి

విశాలాంధ్ర - అన్నపురెడ్డిపల్లి : మండల కేంద్రం అన్నపురెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలు తీవ్ర ఉత్కం రేపుతున్నాయి. కాంగ్రెస్ బలపరిచే అభ్యర్థి గెలిచే అవకాశాలున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో ఐక్యత కోల్పోవడం వల్ల ఊహించని నష్టం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ బలపరిచిన మాజీ సర్పంచ్ బోడ పద్మ మళ్లీ బరిలో బరిలో ఉన్నారు. ఈమెకు ప్రత్యర్థిగా అఖిలపక్ష పార్టీలు టిడిపి,సిపిఐ,సిపిఎం, డిఆర్ఎస్ పార్టీలు బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి లాకావత్ లక్ష్మి బరిలో ఉన్నారు. జిల్లాలో రెండవ దఫా ఎన్నికల్లో భాగంగా ఈనెల 14న ఎక్కడ పోలింగ్ జరగ నుంది. అయితే మండల ప్రజల అద ృష్టంతా అన్నపురెడ్డిపల్లి ఎన్నికలపైనే కేంద్రీకరించబడింది. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకునేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరులు, సీనియర్ నాయకులు పర్స వెంకట్ సర్వం తానై ఒంటరిగా క ృషి చేస్తున్నారు. ఇదే క్రమంలో అఖిలపక్ష అభ్యర్థికి ముఖ్యంగా విద్యావంతుడైన, ధార్మికవేత్తగా పేరున మార్గాన్ని శ్రీనివాసరావు అండదండలతో పోటీచేస్తున్న అఖిలపక్ష అభ్యర్థిగా లక్ష్మి కి రోజురోజుకీ బలం పెరుగుతుంది. దీనికి తోడు కాంగ్రెస్ నాయకుల్లో ఏర్పడ్డ మనస్పర్థలు వల్ల ఒక వర్గం పరోక్షంగా ఈమెనే గెలిపించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తుంది. గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులైన వనమా గాంధీ తోపాటు అనుచరులు ఈ ఎన్నికల్లో అంతగా చురుకైన పాత్ర పోషించడం లేదని తెలుస్తుంది. వ్యక్తిగతంగాను కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత గల నాయకుడిగా మంచి పేరున గాంధీ ఎన్నికల్లో కొంత అసంత ృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్లోని ఇరువర్గాల మధ్య సంధి కుదిర్చాల్సిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఏమి పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మేజర్ పంచాయతీ అన్నపురెడ్డిపల్లి సర్పంచ్ చేజారి పోతుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. గ్రామంలోని అన్ని ప్రధాన పార్టీల నాయకులు, కార్యకర్తలు ఏకమై కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి లక్ష్యంగా పనిచేయడం గమనార్హం. అయినప్పటికీ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈ గ్రామం తో పాటు మండలంలో చేసిన అభివ ృద్ధి సంక్షేమ పథకాలు కలిసొస్తాయని దీంతో తమ అభ్యర్థి బోడా పద్మ తప్పకుండా గెలుస్తుందని పర్స వెంకట్ భావిస్తున్నారు.

గ్రామంలో మంచి పట్టు ఉన్న వెంకట్ అంతా తానై తమ అభ్యర్థి గెలుపు కోసం రాత్రి పగలు శ్రమిస్తున్నారు. అయినప్పటికీ ఫలితాల్లో ఏమైనా తేడా వస్తే తనదే బాధ్యత అని కూడా ఆయన చెప్పటం గమనార్హం. ఈ పరిణామాలు మండల కేంద్రంలో నివురు గప్పిన నిప్పులా మారాయి. ఇరుపక్షాల నాయకులు తమ అభ్యర్థి తప్పకుండా గెలుస్తుందని ధీమాతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న అనైక్యత మాత్రం దెబ్బతీస్తుందని ఎక్కడో అనుమానం కార్యకర్తల్లో వెంటాడుతుంది. గెలిచే అవకాశం ఉన్న స్థానాన్ని కోల్పోతామా అనే భావన కూడా కాంగ్రెస్ కార్యకర్తలు కనిపిస్తుంది.

డైసన్ హష్‌జెట్ ప్యూరిఫైయర్ కాంపాక్ట్ పరిచయం

ముంబయి: డైసన్ గురువారంనాడు డైసన్ హష్‌జెట్ ప్యూరిఫైయర్ కాంపాక్ట్‌ను ప్రారంభించింది. ఇది అధిక-వేగ వాయుప్రసరణ, విస్పర్-క్వైట్ ఆపరేషన్, ఐదు సంవత్సరాల వరకు 360 ఎలక్ట్రోస్టాటిక్ పార్టిక్యు ేట్ ఫిల్టర్ లైఫ్‌తో మొత్తం గది శుద్ధీకరణను అందించడానికి రూపొందిన తదుపరి తరం ఎయిర్ ప్యూరిఫైయర్. డైసన్ కొత్త హష్‌జెట్ నాజిల్‌ను కలిగి ఉన్న ఈ ప్రయోగం డైసన్ ఐకానిక్ ఎయిర్ మల్టిప్లైయర్ టెక్నాలజీ నుండి సాహసోపేతమైన చర్యను సూచిస్తుంది. ఇది గాలి శుద్ధీకరణ పని తీరు, డిజైన్ కొత్త యుగాన్ని పరిచయం చేస్తుంది. భారతదేశం తీవ్ర మవుతున్న గాలి నాణ్యత సమస్యలను ఎదుర్కొంటూనే ఉంది. ముఖ్యంగా గరిష్ట కాలుష్యం, శీతాకాలపు పొగమంచు సమయంలో, బెడ్‌రూమ్‌లు, కాంపాక్ట్ లివింగ్ ఏరియాలు వంటి ఇండోర్ స్థలాలు చిక్కుకున్న కణ పదార్థం, అలెర్జీ కారకాలకు ముఖ్యంగా హాని కలిగిస్తాయి. ఆధునిక భారతీయ గ ృహానికి శక్తివంతమైన శుద్ధీకరణ, తెలివైన సెన్సింగ్, విస్పర్ నిశ్శబ్ద పనితీరు ద్వారా ఈ సవాళ్లను పరిష్కరించడానికి డైసన్ హష్‌జెట్ ప్యూరిఫైయర్ కాంపాక్ట్ రూపొందించబడింది. డైసన్ హష్‌జెట్ ప్యూరిఫైయర్ కాంపాక్ట్ ఒక కీలకమైన డిజైన్ పరిణామాన్ని సూచిస్తుంది.

వివో స్విచ్ ఆఫ్ స్టడీ 2025 సంచలన నివేదిక విడుదల

ముంబయి : 'తల్లిదండ్రు లు-పిల్లల సంబంధాలపై అధిక స్మార్ట్‌ఫోన్ విని యోగ ప్రభావం' అనే దాని వార్షిక స్విచ్ ఆఫ్ రిపోర్ట్ అవగాహన ఏడవ ఎడిషన్‌ను వివో ఇండియా గురువారం విడుదల చేసింది. ఈ నివేదిక మీ ప్రియమైనవారితో ఎక్కువ సమయం గడపడానికి ప్రాధాన్యతనిచ్చే పెద్ద స్విచ్ ఆఫ్ చొరవలో భాగం. డిజిటల్ కనెక్టివిటీ రోజువారీ జీవితంలోకి లోతుగా అల్లుకున్నందున, కుటుంబాలు మారుతున్న డిజిటల్ ప్రవర్తనకు ఎలా అనుగుణంగా ఉన్నాయో అధ్యయనం అన్వేషిస్తుంది. 72% మంది పిల్లలు విందు సమయంలో తమ తల్లిదండ్రులతో ఎక్కువ సమయం గడుపుతున్నారని అధ్యయనం హైలైట్ చేస్తుంది. ఫోన్‌లను పక్కన పెట్టిన ప్పుడు సంభాషణలు సులభంగా, మరింత అర్థవంతంగా అనిపిస్తాయని 91% మంది పిల్లలు చెబుతున్నారు. సాంకేతికతను బుద్ధిపూర్వకంగా ఉపయోగించుకోవాలని, ప్రియమైనవారితో లోతైన సంబంధాలను ఏర్పరచుకోవాలని సర్వే ప్రజలను ప్రోత్సహిస్తుంది. 72% తల్లిదండ్రులు, 30% మంది పిల్లలు తల్లిదండ్రులు విందులో ఫోన్‌లను తనిఖీ చేయడం సంభాషణకు ప్రధాన నిరోధకంగా పేర్కొన్నారు. ఫోన్‌లను పక్కన పెట్టిన ప్పుడు విందు సమయం వారి బలమైన బంధన క్షణంగా మారుతుందని తల్లిదండ్రులు, పిల్లలు భావిస్తున్నారు. 67% మంది పిల్లలు తల్లిదండ్రులు బిజీగా ఉన్నందున వారు ఏఐ వైపు మొగ్గు చూపుతున్నారని చెబుతున్నారు, దీని ఫలితంగా వారు తమ తల్లిదండ్రులతో తక్కువ మాట్లాడతారు.

ఎయిర్‌బస్‌తో రాంగ్సన్స్ ఏరోస్పేస్ దీర్ఘకాలిక అవార్డు

ముంబయి : ఫ్లూయిడ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్, కమ్యూనికేషన్స్ సిస్టమ్స్, థర్మల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్‌లో వ్యూహాత్మక సామర్థ్యాలతో ప్రముఖ భారతీయ ఏరోస్పేస్, డిఫెన్స్ సొల్యూషన్స్ ప్రొవైడర్ అయిన రాంగ్సన్స్ ఏరోస్పేస్, ఎయిర్‌బస్‌తో దీర్ఘకాలిక అవార్డును గెలుచుకుంది. ఈ మైలురాయి హై-ప్రెసిషన్ ఏరోస్ట్రక్చర్స్, అడ్వాన్స్‌డ్ ఏరోస్పేస్ సిస్టమ్స్‌లో విశ్వసనీయ ప్రపంచ భాగస్వామిగా కంపెనీ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఎయిర్‌బస్‌లో ఏరోస్ట్రక్చర్స్ ప్రొక్యూర్‌మెంట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆలివర్ కౌక్విల్, రాంగ్సన్స్ ఏరోస్పేస్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో పవన్ రంగా ఈ అవార్డు లేఖపై అధికారికంగా సంతకం చేశారు, ఇది రెండు సంస్థల మధ్య కొనసాగుతున్న వ్యూహాత్మక సహకారంలో కీలకమైన క్షణాన్ని సూచిస్తుంది. ఈ దీర్ఘకాలిక పరిధిలో, రాంగ్సన్స్ ఏరోస్పేస్ ఎయిర్‌బస్ ఏ320 ఫ్యామిలీ కోసం కీలకమైన ఏవియేషన్ ట్యూబ్‌లు, డక్ట్ అసెంబ్లీలను తయారు చేసిన మొదటి భారతీయ టైర్-1 కంపెనీ అవుతుంది. ఈ భాగస్వామ్యం ప్రపంచ ఏరోస్పేస్ విలువ గొలుసులో భారతదేశం పెరుగుతున్న పాత్రను నొక్కి చెబుతుంది. ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్, తయారీ పరిష్కారాలను స్థాయిలో అందించగల రాంగ్సన్స్ ఏరోస్పేస్ సామర్థ్యాన్ని హైలైట్ చేస్తుంది.

బెంగళూరులో కాగ్నిజెంట్ ఏఐ ల్యాబ్, కాగ్నిజెంట్ మూమెంట్ స్టూడియో ఆవిష్కరణ

బెంగళూరు : కాగ్నిజెంట్ గురువారం బెంగళూరులో కొత్త కాగ్నిజెంట్ మూమెంట్ స్టూడియోతో పాటు తన ఇండియా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ల్యాబ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది కంపెనీ ఏఐ బిల్డర్ వ్యూహాన్ని అభివ ృద్ధి చేసే ఒక ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పరుస్తుంది. ల్యాబ్, స్టూడియో రెండూ కాగ్నిజెంట్ 2023లో రాబోయే మూడు సంవత్సరాల లో జనరేటివ్ ఏఐలో 1 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని ప్రకటించిన నిబద్ధతలో భాగం. ఇండియా ఏఐ ల్యాబ్ శాన్ ఫ్రాన్సిస్కోలోని కాగ్నిజెంట్ ఏఐ ల్యాబ్‌ను విస్తరించింది. దీనికి ఇటీవల 61వ యూఎస్ పేటెంట్ మంజూరు చేయబడింది. కాగ్నిజెంట్ మూమెంట్ స్టూడియో అనేది కంపెనీ డిజిటల్ అనుభవ సాధనలో భాగం, ఇది క్లయింట్‌లు కస్టమర్ అనుభవాన్ని తిరిగి ఊహించుకోవడానికి, వ ృద్ధిని పెంచడానికి ఏఐని ఉపయోగించుకోవడంలో సహాయపడుతుంది. ల్యాబ్, స్టూడియో కలిసి వ్యాపారానికి సిద్ధంగా ఉన్న బహుళ-ఏజెంట్ వ్యవస్థలు, ఏఐ నిర?య సామర్థ్యాలు, బాధ్యతాయుతమైన ఏఐ, ఏఐ-కోసం, మంచి చొరవలను అభివ ృద్ధి చేయడంపై ద ృష్టి పెడతాయి. "కాగ్నిజెంట్ "ఏఐ బిల్డర్"గా వ్యవహరించడం ద్వారా ఎంటర్‌ప్రైజ్ ఏఐలో కీలక పాత్ర పోషిస్తుందని కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్ ఎస్ అన్నారు.

నవీ ముంబైలో లె మెరిడియన్ హెూటల్స్ అండ్ రిసార్ట్స్ అరంగేట్రం

నవీ ముంబై: మారియట్ బోన్‌వోయ్ 30కి పైగా అసాధారణ హెూటల్ బ్రాండ్‌ల గ్లోబల్ పోర్ట్‌ఫోలియోలో భాగమైన లె మెరిడియన్ హెూటల్స్ అండ్ రిసార్ట్స్, ముంబైలో లె మెరిడియన్ హెూటల్స్ అండ్ రిసార్ట్స్‌ను గర్వంగా ప్రారంభించింది. లె మెరిడియన్ నవీ ముంబై అనేది లె మెరిడియన్ బ్రాండ్ సమకాలీన వ్యక్తీకరణ - కళ, డిజైన్, గమ్యస్థానాన్ని రూపొందించే రోజువారీ క్షణాలలో ప్రేరణ పొందే సాంస్క ృతికంగా ఆసక్తిగల, అభివ ృద్ధి చెందిన ప్రయాణీకుల కోసం రూపొందింది. నవీ ముంబై అభివృద్ధి చెందుతున్న పట్టణ ప్రకృతి దృశ్యంలో, లే మెరిడియన్ నవీ ముంబై దాని ప్రశాంతమైన డిజైన్ సెన్సిబిలిటీ, విశాలమైన వీక్షణలు, క్షణాన్ని ఆస్వాదించడంపై బ్రాండ్ యొక్క ప్రత్యేక ప్రాధాన్యత ద్వారా నగరాన్ని సులభంగా ఆస్వాదించడానికి అతిథులను ఆహ్వానిస్తుంది. నగరంలోని ఎత్తైన హెూటళ్లలో ఒకటిగా, ఇది ప్రపంచ నైపుణ్యాన్ని మరియు దాని శక్తివంతమైన పొరుగు ప్రాంతాలు మరియు సాంస్కృతిక టచ్‌పాయింట్‌ల ద్వారా రూపొందించబడిన ప్రాంతం యొక్క విలక్షణమైన తీరప్రాంత లక్షణాన్ని ఒకచోట చేర్చుతుంది. కీలకమైన వ్యాపార కేంద్రాలకు మరియు దాదాపు 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాబోయే నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయానికి సజావుగా ప్రాప్యతతో, ఈ హెూటల్ విశ్రాంతి ప్రయాణికులకు ఆకర్షణీయమైన చిరునామాగా మారడానికి సిద్ధంగా ఉంది.